# బలవంతపు

## మతమార్పిడులు సాధ్యమేనా?!

(అయితే మతాలన్నీ నశించాలి!!)



డా॥ బి. జాన్

# బలవంతపు
# మతమార్పిడులు సాధ్యమేనా?

డా॥ బి. జాన్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా
www.bibletechnology.net

***BALAVANTHAPU MATAMARPIDULU SADHYAMENA?***

*No part of our publications may be re printed*
*without our written permission*

*మొదటి ముద్రణ : అక్టోబర్ 2012*

*ప్రతులు : 1000*

**వెల : 40.00**

*రచయిత :* ***డా॥ బొంకూరి జాన్,*** Director & Evangelist
**INSTITUTE OF BIBLE TECHNOLOGY HYD**
**TEMPLES OF GOD MEET HERE CHURCH**
#06-264/13/1/5H, Road No. 3
HAL / Raghavendra Colony, Suchitra Bus Stop to Quthbullapur Road,
Quthbullapur GHMC, Hyd - 500 067, India,
Ph : 040-20000700 Cell : 9440142887
e-mail : bibletechnology@gmail.com visit us : www.bibletechnology.net

© సర్వహక్కులు రచయితవి

*డిజైన్డ్ & ప్రింటెడ్*

*'థీమ్స్' విజయవాడ, 9666000772*

***For Copies :***
***Institute of Bible Technology - Hyderabad***
**Bro. J. RAVI,** Admn. Officer - IBT,
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16
Cell : 9440792192, 9676744233

డా॥ బి. జాన్ గారి కలం నుండి వెలువడి అనేకులను వాక్యపు వెలుగులో నడిపిస్తూ దేవుని యొద్దకు చేర్చిన ఆత్మజ్ఞాన గ్రంథములు.

1. ఏది నిజమైన దైవారాధన?
2. మనిషి జన్మ ఎందుకు?
3. పరిశుద్ధుని ముసుగులో భ్రష్ఠుడు!
4. దేవుడెవరు?
5. జన్మపాపమా? కర్మపాపమా?
6. వివాహము బంధమా? బంధకమా?!
7. వెయ్యేండ్ల పరిపాలన!
8. సాతాను ముద్ర, దేవుని ముద్ర
9. యెహోవా ఏర్పాటు చేసిన దినము?!
10. సమాజంలో స్త్రీ పాత్ర?!
11. సిలువ వేయబడిన క్రీస్తు!?
12. క్రిస్మస్ - వాచ్‌నైట్ - న్యూ ఇయర్
13. యెహోవా కట్టిన ఇల్లు - ఆలయ ప్రతిష్ఠ
14. క్రైస్తవ్యం కులమా? మతమా?
15. పంచభూతాల ప్రళయగర్జన (డా॥ పులవర్తి రామకృష్ణ)

# అంకితం

సర్వశక్తిమంతుడైన దేవుని ఇష్టానుసారంగా ఈ లోకంలోకి నరునిగా కొద్దికాలం జీవించడాని కొచ్చిన యాత్రికులు, బాటసారులైన భారతదేశ సోదర సోదరీ మణులందరికి, ముఖ్యంగా భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సోదరులే అని చదువుకున్నపుడు చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి, జీవితాంతము వరకు మనసా - వాచా - కర్మణ అనగా త్రికరణ శుద్ధిగా దానిని నెరవేర్చి పరమాత్ముడున్న పరలోకానికి నిత్యము జీవించడానికి వెళ్ళాలనుకున్న ప్రతి "జీవాత్మ"కు ఈ నా చిన్న పుస్తకాన్ని హృదయపూర్వక నమస్సుమాంజలులతో అంకిత మిస్తున్నాను.

రారాజు క్రీస్తు రాజ్య పరిచర్యలో

**డా॥ బి. జాన్**

# నామాట

క్రీస్తు యేసునందు ఆత్మీయ సోదరులైన క్రైస్తవ సోదర, సోదరీమణులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు, క్రీస్తు యేసును నమ్మకపోయినా దేవుని అనాది సంకల్పాన్ని బట్టి దివి నుండి భువికి కారణ జన్ములుగానే దిగివచ్చిన క్రైస్తవేతర సోదర సోదరీ మణులందరికి దేవుని పరిశుద్ధ నామములో నమస్సుమాంజలులు.

ఆస్తికులందరిని ఏకంచేసి, నాస్తికులందరిని దేవుని యొద్దకు నడిపించడానికే ఎంతో కష్టపడి ఈ చిన్న పుస్తకాన్ని ప్రయోగాత్మకంగా వ్రాశాను. దేవుని పేరు మీదనే మతాలను సృష్టించి వాటిని రక్షించాలనే ఆశతో దేవుని స్వరూపాలైన మానవుల మధ్య మారణ హోమం చేస్తున్న ఈ మతాన్ని పూర్తిగా నిషేదించాలనే దేవుని ఆజ్ఞ, ఆలోచన, ఆశ, ఆశయంతోనే నేనీ పుస్తక రచనకు పూనుకొన్నానే తప్ప ఏ ఒక్కరిని విమర్శించడానికో మరొకర్ని మెచ్చుకోవడానికో వ్రాయడంలేదు. మనుషుల మట్టి మెదడు నుండి పుట్టిన ఏ రెండు మతాల మధ్యన అభిప్రాయ బేధాలొచ్చినపుడు కల్సి మాట్లాడుకొని సర్దుకుపోవాలే తప్ప ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని లోకానికి, పరలోకంలోని దేవునికి విరుద్ధంగా పాపం చేయకూడదు, (రెండు చేతులు కల్సినపుడు మాత్రమే చప్పట్లు అవుతాయి కదా). మతం మార్చుకోవడానికి, తనకిష్టమైన దేవున్ని పూజించడానికి స్వాతంత్ర్యమిచ్చిన ప్రజాస్వామ్య దేశంలో ఒకరి ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా వారి మతాన్ని మార్చడం వీలవుతుందా? అని



ఆలోచించాలి. అలా అయితే ఈ మతాలన్నిటినీ నిషేదించి తీరాలి. మనుషులలో కాన్సర్ వ్యాధిలా ముదిరిన ఈ మతతత్వాన్ని కూకటి వేళ్ళతో సహా రూపుమాపి, అందరిలో మానవత్వాన్ని మేలుకొల్పి వారిలోని దైవత్వాన్ని పైకి తీయాలనే నా మాటకు మీ నుండి వచ్చే ప్రతిస్పందనే సమాధానము కాగలదు. ఈ చిన్న పుస్తకంలోని పేజీలన్నిటిని నేను వ్రాసిన క్రైస్తవ్యం కులమా? మతమా? అనే పుస్తకం మలి ముద్రణ కలిపి ప్రచురించాలని అనుకొన్నప్పుడు నా ప్రియ సోదరుడు, శ్రేయోభిలాషియైన జీడిపల్లి ఓబులేశు (తాడిపత్రి, అనంతపురంజిల్లా) గారు దీనిని ఓ ప్రత్యేకమైన పుస్తకంగా కూడా ముద్రించమని చెప్పి తన సహాయ సహకారాన్ని అందించాడు. అతనికి, అతని కుటుంబమంతటికి నా హృదయపూర్వక వందనాలు. ఇక ఈ పుస్తకాన్ని అందంగా ముద్రించడానికి సహకరించిన సోదరులందరికీ, నా సువార్త దండయాత్రలో నేటి తరాన్ని దేవునివైపు తిప్పడానికి సహకరిస్తున్న సోదర, సోదరీమణులకు, అడ్మినిస్ట్రేటర్ గారికి, ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, సువార్తికులందరికి పేరుపేరున నా వందనాలు, శుభములు తెలియజేస్తున్నాను.

ఈ పుస్తకంలో అచ్చు తప్పులుంటే క్షమించి, సరిచేసుకొని చదివి వాటిని మాకు తెలియజేస్తే మరో ముద్రణలో తప్పులు దిద్దుకోగలము. మరియు ఇందులో ఏమైనా బైబిల్‌కు విరుద్ధమైన సంగతులుంటే నన్ను ముఖాముఖిగాని, ఫోన్ ద్వారా గాని, ఉత్తరాల ద్వారా గాని హెచ్చరించి, సరిచేయగలరని సాత్వీకంతో మిమ్ములను హృదయాంతరాళంలోనుండి వేడుకొనుచున్నాను. మనందరికి తండ్రియైన దేవుడు తన ప్రేమతో, తన ఆత్మతో పరిశుద్ధపరచి, ముద్రించి, తన వాక్యపు వెలుగుతో నింపి మనము ఆయన చూపిన మార్గములో నడుచుటకు సదాకాలము సహాయము చేయునుగాక! ఆమేన్.

దేవుని కుమారుడైన

క్రీస్తు రాజ్య పరిచర్యలో

**డా॥ బి. జాన్**



# ముందుమాట

నా సోదర సోదరీ మణులైన భారతీయులందరికి ప్రభువైయున్న క్రీస్తు పేరిట శుభాభివందనములు. మరిముఖ్యంగా నవతరానికి, యువజనానికి నా హృదయపూర్వక నమస్సుమాంజలులతో వ్రాయునది.

దేవుడొక్కడేనని చెబుతున్న మనం ఆ దేవుని పేరు మీద భిన్నమైన మతాలను సృష్టించి వాటి పేరు మీదనే కులాలుగా, ప్రాంతాలు, దేశాలుగా విడిపోవటం న్యాయమా? చెప్పండి. ప్రకతి వైపరీత్యాలలో మరణించిన వారికన్నా, ఆకలి చావులు, రోగాలు, ప్రమాదాలలో చనిపోయిన వారికన్నా మత మారణహోమంలో మరణిస్తున్నవారే ఎక్కువమంది. ఈరోజు ప్రపంచంలోని ప్రతి దేశంలో ఈ మత మౌఢ్యంవల్ల నరుని రక్తం ఏరులై పారుతుందనే పచ్చి నిజాన్ని కాదనేవారున్నారా?

ఈ మారణ హోమాలను ఆపడానికి పరమాత్ముని సుతుడైన యేసు పరలోకం నుండి దిగివచ్చి, తాను ఆచరించి చూపిన మార్గాన్ని (యోహాను 14:1-6) మళ్ళీ మతంగా మార్చి అన్యాయమైపోతుంది ఈ మానవజాతి. అలాంటి వారిని మళ్ళీ దేవుని మార్గం వైపు తిప్పడానికి ప్రయత్నించిన ఆనాటి పౌలు గారి సిలువ వేయబడిన క్రీస్తు బోధను అనుసరించి, నేటి తరానికి అందిస్తున్న సోదరుడు డా॥బి. జాన్ గారు ప్రశంసనీయాలు. నాకు తెలిసినంత వరకు అతని పుస్తకాలు, ప్రసంగాలన్నీ మతాన్ని రూపుమాపి మానవత్వాన్ని దైవత్వం వైపు తిప్పడానికే పనికొస్తాయి. అలాంటి కోవలో అతి ప్రాముఖ్యమైన ఈ పుస్తకానికి ముందుమాట వ్రాసే అవకాశమిచ్చిన జానన్న గారికి నావందనములు.

ఈ పుస్తకం చాలా జాగ్రత్తగా చదివి అనేకులచేత చదివించి నేటి నవతరానికి, యువజనానికి మీవంతు పని నెరవేర్చగలరు.

దేవుని సేవలో మీ సోదరుడు

**జీడిపల్లి ఓబులేసు (థామస్)**

+919490895144, +919848124159

# బలవంతపు మతమార్పిడి సాధ్యమేనా?

ఈ మధ్య కాలములో ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికలు తమ చేతుల్లో, తమ భక్తులచే నడుపబడుతున్నాయనే ధైర్యంతో మనువాదులు రెచ్చిపోయి బలవంతపు మతమార్పిడి అనే పదాన్ని విరివిగా వాడుతూ మనుషులు మధ్య మత బేధాలు సృష్టిస్తూ ఈ దేశాన్ని శ్మశానంగా మార్చాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. దాని అర్థం తెలియని మూర్ఖ ప్రభుత్వాలు కొన్ని రాష్ట్రాల్లో బలవంతపు మతమార్పిడి నిషేద చట్టాన్ని కూడా తీసుకొచ్చి అమలు చేస్తున్నాయి కూడా. మతం అనే పదానికి అర్ధం తెలిసికూడా, మనిషి కో మతం (అభిమతం) ఉండి తీరుతుందని బోధించేవాడు కూడా తమ ఆధిపత్యం పోతుందని, దున్నపోతుల్లా, పని-పాటలు లేని సన్నాసుల వ్యర్థ వాదనలు విని వందకోట్లకు పైగా విభిన్న జాతులు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు గల భారతీయులను ఎవడో ఒకని మతి నుండి ఎప్పుడో పుట్టిన మతంలో ఉండాలని ఆదేశించటం లేదా బలవంతం చేయడం ఎంతవరకు న్యాయం. హిందూత్వ అనేది 'మతం' కాదు అది ఒక జీవన విధానం లేదా ధర్మం అనిపైకి చెప్పడమే గాక భారత సుప్రీంకోర్టులో అఫిడవిట్ / డిక్లరేషన్ దాఖలు చేసిన వాళ్ళే మళ్ళీ మా మతాన్ని మంటగలుపుతున్నారు, మా మతంలోని వారిని బలవంతంగా తమ మతంలోనికి మారుస్తున్నారు అని గోల చేయడం దొంగే దొంగ దొంగ అని క్రైస్తవ్యంపై అరచినట్లుగా లేదా? అసలు హిందూ మతం మతమే కానపుడు, క్రైస్తవ్యం అయితే అసలు మతమే గానపుడు మతమార్పిడి అనే పదాన్ని, వారి ప్రభుత్వాలు గ్రుడ్డిగా, మూర్ఖంగా బలవంతంగా చేసిన చట్టాలను తక్షణమే ఉపసంహరించాలి.

రాజ్య కాంక్షకోసము, భోగలాలస కోసం ఎదుటి వాడిమీద ఆధిపత్యం కోసం, మేమే దేవుని ప్రజలమని విర్రవీగే యూదా / ఇశ్రాయేలు జాతికి చెందిన మత మూర్ఖులు క్రీ॥పూ॥ 1500 సం॥ల పూర్వము (సుమారు) ఈ దేశానికి వలస

వచ్చి సింధూనది పరివాహక ప్రాంతంలో నివసించి, హిందువులుగా పిలువబడి ఆ తర్వాత తమ కుటిల నీతితో బుద్ధి బలంతో, భుజబలంతో ఈ దేశముల నివాసులైన ద్రావిడులను తరిమికొట్టి, బానిసలుగా చేసుకొని తాము ఏ పని చేయక కూర్చుండి తినే ఉద్దేశ్యంతో నవ నాగరిక భాషను, క్రొత్త లిపిని, సృష్టించి దేవుని పేరున, ఆ తర్వాత అనేకమంది దేవుళ్ళను సృష్టించి తమ మతినుండి పుట్టిన మతానికి హిందూమతమని వాటికి ఆధారంగా వేదాలను వ్రాసి మానవత్వాన్ని మంటగలిపారు. ఎప్పుడో సుమారు నేటికి 3500 సం॥ల క్రితం ఉన్న అనాగరిక యుగంలో జీవించి, ఆనాటి కాలం, ధర్మాన్ని ఆధారం చేసుకొన్న 'మనువు' అనే వాడి మతి నుండి పుట్టిన ధర్మశాస్త్రాన్ని ఈ ఆధునిక యుగంలో పుట్టిన, పుట్టుచున్న మనుషులమీద బలవంతంగా రుద్దాలనుకోవటం మూర్ఖత్వంగాను బలవంత మతమార్పిడిగాను ప్రజలు గుర్తించలేరుఅని అనుకోవటం వారి అమాయకత్వానికి పరాకాష్ట.

ఈనాడు అఖండ భారత్, ఆసేతు హిమాచలం అని వ్రాసికొని అందరిని బలవంతం చేస్తున్నవారికి భారతదేశ చరిత్ర తెలుసా? క్రీ॥పూ॥ కొన్ని వందల వేలుగా సంస్థానాలు, రాజ్యాలు, దేశాలుగా విడిపోయి ఉన్నవాటిని అనగా భరతఖండంగా ఉన్నదానిని క్రీ॥శ॥ మధ్యలో ముస్లింల దండయాత్రల ఫలితంగా ఉత్తర భారతం కొంతమేరకు ఒకటైంది. ఆ తర్వాత ఆంగ్లేయుల దురాక్రమణ అనే పుణ్యము వలననే కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఒకే దేశంగా అవతరించింది. స్వాతంత్ర్యానికి పూర్వం సుమారు 600 పైగా సంస్థానాలుగా, స్వతంత్ర దేశాలు ఒకరినొకరు నరుక్కొని, యుద్ధాలలో అట్టుడికినది ఈ దేశం కాదా? అంతెందుకు స్వతంత్రం వచ్చాక కూడా సర్దార్ వల్లభాయ్‌పటేల్ చేసిన ధైర్యంతో అనేక స్వతంత్ర రాజ్యాలు భారత్‌లో విలీనమయ్యాయి. ఇందులో సెప్టెంబరు 17, 1948 ముందు ప్రత్యేక దేశంగా ఉన్న మన హైదరాబాదు (తెలంగాణా, కర్ణాటక, మహా రాష్ట్రలోని కొన్ని జిల్లాలు, భారతదేశంలో

విలీనమైనవని మనందరికి తెలిసిన పచ్చినిజం ఇప్పటికి భాషను బట్టి, సంస్కృతిని బట్టి 27 రాష్ట్రాలతో మనస్ఫూర్తిగా కాకపోయినా కలిసి ఉన్నారు. ఎందుకంటే మేరా భారత్ మహాన్, ఈ దేశం మా హిందువులదే అని చెప్పే మూర్ఖులు బీహార్ వారిని మహారాష్ట్ర రావొద్దంటాడు, బెంగుళూరువాడు, తమిళనాడు వాన్ని రావద్దంటాడు. వాడి ఊర్లో వాడి భాషతోనే బోర్డు ఉండాలంటాడు. ఇలా ఒక ప్రాంతం వాడికి, మరో ప్రాంతం వాడికి పడని దశలో కూడా బలవంతంగానో, దేశ భక్తితోనూ, సాటి మానవులపై ప్రేమతో, మానవత్వంతోనే సహజీవనం చేస్తున్నారు మతాన్ని ప్రేమించి కాదు. ఇందుకు దేవునికి స్తోత్రం. ఇంతటి భయానక పరిస్థితులలో దేశమంతా ఒకే భాష (హిందీ), ఒకే మతం అని బలవంతపెడితే అదీ ఈ కాలంలో ఎవరికి నచ్చని అమానుషత్వంతో కూడిన మతంలో ఉండమని బలవంతం చేస్తే మళ్ళీ దేశం ఎక్కడికక్కడ విడిపోయే ప్రమాదముందనే ఇంగితజ్ఞానం లేని మత మూర్ఖులనేమనాలో తెలియడంలేదు. మతాన్ని రక్షిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న ఉత్తరకుమారులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కంచెఐలయ్య గారు వ్రాసిన "నేను హిందువునెట్లైతా' మరియు మిగతా పుస్తకాలకు శాస్త్రీయంగా, సాత్వీకంతో సమాధానం చెప్పి ఆ తర్వాత హిందూ మతం గూర్చి మాట్లాడండి. మరియు డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారు ఒక వేళ పుట్టుకతో హిందువునైనా, హిందువుగా మాత్రం చావకండి అని అన్నదానికి సమాధానం చెప్పండి. చావు పుట్టుకలు మన చేతులలో లేవుగాని, మనం ఎలా బ్రతకాలో దేవుడు మరియు దేశం కూడా స్వాతంత్ర్యమిచ్చింది కదా!

మన భారతీయ హిందువులకు వారి మతం నేర్పుతున్న, నేర్పిన జాతీయం గూర్చిన చిన్న ఉదాహరణ చెబుతున్నాను జాగ్రత్తగా ఆలోచించండి. ఒకే ఊళ్లో ప్రక్క ప్రక్కనే ఉండే వారికి పక్కింటి వాడి చూరు నీళ్ళు వీడింట్లో పడకూడదు. తమ ఇంట్లో సమస్య వచ్చి పక్కవాడు చెప్పాలని చూస్తే ఇది మా కుటుంబ

సమస్య నీవెవరు అంటాడు. ప్రక్కవీధివాడు ఈ వీధిలోకొస్తే నీవీధి వేరు నా వీధి వేరు అంటాడు, నీకులం వేరు, నాకులం వేరురా అంటాడు. ఊరుదాటినపుడు మాత్రమే అనగా తాలూకా ఆఫీసుకెళ్ళితే నా ఊరువాడు తోడైతే చాలు అంటాడు, ప్రక్కఊరివాన్ని తిడుతాడు, పక్కన మండలాన్ని వారిని కూడా తిడుతాడు. జిల్లా దాటినపుడు మాత్రమే తన జిల్లా వాడైతే చాలంటాడు. రాష్ట్ర రాజధానిలో ఉంటే ప్రక్క రాష్ట్రాలవాన్ని తిట్టినతిట్టు తిట్టకుండా తిడుతాడు, కొట్లాడినంత పని చేస్తాడు. దేశరాజధానికెళితే తప్ప నా రాష్ట్రం వాడైతే పర్వాలేదంటాడు. అదే రాష్ట్రంలో ఉంటే తెలంగాణావాడికి ఆంధ్రవాడితో పడదు, రాయలసీమ వాడంటే పడదు, అలాగుననే తెలంగాణా వారంటే వీరికి పడదు. ఇదే నేటి మేరా భారత్ మహాన్ అనేవాడి దేశభక్తి. ఇలా ఒకే భాష వాడైనా పడని దశ. ఇపుడు దేశం దాటినపుడే నా దేశం వాడైతే పర్వాలేదనే జాతీయత గుర్తుకువస్తుంది, ఆ తర్వాత దక్షిణాసియా, ఉత్తరాసియా, ఇలా ఖండాల వ్యత్యాసంతో ఛస్తున్నాడు. అదే క్రీస్తు మార్గములో నడిచి ఆయనను, వెంబడించే వాడి విషయం దేశమంటే మతంకాదు, మట్టికాదు మనుషులనే సంగతి మంచి సమరయుడు అనే వాడి గాథ (లూకా 10:25-37) చదివితే తెలుస్తుంది. ఈ దేశంలో, తన స్వంత ఊర్లో ఉన్నపుడు కూడా జాతీయత, దేశభక్తి అంటే అర్థం తెలియని మూర్ఖుల మధ్య జీవిస్తున్నామని ఆలోచిస్తే అప్పుడర్థమవుతుంది ఒకే భాష, ఒక మతం అనే వాటి అసలు అర్థం. వీటిని అమలు చేయడం బలవంతం కాదో ఇప్పుడు చెప్పాలి ఈ దేశ మేథావులనబడేవారు అంతేకాని స్వాములు, బాబాలు కాదు.

మనుషులను బ్రహ్మ మట్టితో చేశాడనే వేదాన్ని గ్రహించక బ్రహ్మముఖం, నుండి భుజాల నుండి, ఉరువుల నుండి, పాదాల నుండి ఆయా జాతులు, వర్ణాలుగా మనుషుల్యు పుట్టారనే అనాగరిక అసురుడైన 'మనువు' వ్రాసిన ధర్మశాస్త్రమును సంస్కరించి కాలానుగుణంగా మార్చుకోక, అశాస్త్రీయమైన

అమానుష మతాన్ని ఆధునిక మానవులమీద బలవంతంగా రుద్దడం మానకపోతే ఆ మతం మనుగడకే ప్రమాదమనే పెద్దల సలహాలను గ్రహిస్తే మంచిదని ఈ మతోన్మాదులు ఎంత త్వరగా గ్రహిస్తే అంతమంచిది. బ్రాహ్మణుల బ్రతుకు దెరువుకోసం పుట్టించిన ధర్మాన్ని బలవంతంగా రక్షించాలని బలప్రయోగం చేస్తే ఘర్షణ తప్పదని, ఇది చరిత్ర చెప్పిన సత్యమని గ్రహించాలి. ఈ మధ్యనే మతి తప్పిన ఓ సన్నాసి తల్లికడుపులో ఉన్నప్పుడే మనిషి హిందువని అంటరాని దళితుడని నోరుజారాడు. ఇలాంటి వారితోనే హిందూ మతానికి అరిష్టమని హిందువులంతా ఎంత త్వరగా గమనిస్తే అంతమంచిది.

కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు హిందూ దేశమని, ఆర్యులు వ్రాశారనియు, ఈనాటి మనువాదులు ఊహించుకొని భారతీయులను తప్పుత్రోవను పట్టిస్తున్నారే తప్ప ఈ దేశానికి స్వతంత్రమొచ్చాకనే ఆసేతు హిమాచలమనే వాటిని, వందేమాతరం అనే గీతాన్ని మరియు ఇతర శ్లోకాలు వ్రాశారే తప్ప కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి కేరళ ఈశాన్య రాష్ట్రాల వరకున్న ప్రాంతాన్ని ఒకే రాజు పరిపాలించినాడని, ఒకే ప్రజగా, ఒకే దేశంగా ఈ దేశం కనీసం ఒక్క సం॥ అయినా ఉన్నదనే చారిత్రక సత్యాన్ని రుజువు చేసేవారెవరైనా ఉన్నారేమో కాగడా పెట్టి వెతకండి. అమర్చబడినదాని మీద అయ్యగారు చేయివేసినట్లు ఇప్పుడు ఇది మాదేశం, ఇక్కడ మా మతం ఒక్కటే ఉండాలని కోతలు కోసేవారు నోరు మూసుకుంటే మంచిదని నా అభిప్రాయం. మరియు హితోపదేశం.

# క్రైస్తవులు బలవంతంగా మతం మార్చుకొన్నారా?

క్రైస్తవ్యం మతం కాదని, అది కనీసం క్రీస్తు యేసనే నరుడి మతి నుండి కూడా పుట్టినది కాదని, ఇది దేవుని అనాది సంకల్పం ప్రకారం కలిగించిన పరలోక మార్గమని ముందే తెలియజేసాను. క్రైస్తవులైన ప్రతివారు బైబిల్ చదివినపుడే ఈ సంగతి చాలా బాగా అర్థమవుతుంది. మరియు అనేకులకు అర్థం చేయించగలరు. ఆయన దేవుని యొద్దకు చేరే మార్గము చూపారు. ఆయనే మార్గము అయితే ఈ విషయం తెలియని అనేకమంది శరీర సుఖాలకు ఆశపడిన సాతాను అనుకూలురైన క్రైస్తవ నాయకులు, బోధకులు, ఫాదర్లు అనబడిన వారే దీనిని క్రీస్తు మతమని ఒప్పుకుంటున్నారు. వీరికి దేవుడెవరో దేవుని కుమారుడెవరో తెలియక యేసుక్రీస్తునే సర్వేశ్వరుడు, సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడైన పరమతండ్రిగా భావించి లేదా అపార్థము చేసుకొని ఈ దేశంలో, అనేక దేశాలలో దీనిని కూడా దేవుని పేరున ప్రారంభించిన మతంగానే, క్రైస్తవ్యాన్ని నమ్మి క్రీస్తునే దేవదేవుడుగా భావించి క్రైస్తవ మతమనే ప్రచారం చేస్తున్నారు. ఇది తెలియని అమాయకులు మేం మతం మారాము, మీరు కూడా మా మతంలోకి మారండని ప్రచారం చేస్తున్నారు. అయితే ఏ మనిషి అయినా బలవంతంగా తన మతిని అనగా తనకు ఇష్టం లేకుండానే తన అభీష్టాన్ని, లేదా అభిమతాన్ని అనగా మతాన్ని మార్చుకోగలడా? అని ఆలోచించడంలేదు. ఒక ఇంట్లోనే పిల్లల ఇష్టాన్ని తల్లి తండ్రులే మార్చలేరని, భర్త భార్యను గాని, భార్యను భర్తను గాని మార్చలేరని అలా మార్చడానికి ప్రయత్నిస్తే విడాకులే అనే విషయాన్ని మర్చిపోతున్నారు. ఒక ఇంట్లోనే భర్త ఒక పార్టీ, భార్య ఒక పార్టి, కొడుకు ఒక పార్టీ, కోడలు మరో పార్టీతో సహవాసం చేస్తున్న కాలమిది. కనీసం పార్టీలలోనికే బలవంతంగా మార్చలేని దశ రాజ్యమేలుతుంది. (డబ్బుకోసం, అధికారం కోసం పార్టీ మారినవాడు ఎన్నటికైనా అందులో ఇమడలేక

ఎలాగైనా బయటికొస్తాడు అనే విషయం మరువవద్దు సుమా). అయినా ఎవడో బలవంతం చేస్తే మారేంత బలహీనులా ఈ దేశంలోని హిందువులు, అందులోని దళిత బహుజనులు? అగ్రవర్ణాలుగా చెప్పుకుంటున్న వారి ఈ అహంకారమే వారిని నాశనం చేయక తప్పదని ఆలోచించండి.

ఎవరైనా ఏదైనా ఆశకు, ప్రలోభాలకు (అవతలి వారి అమానుష భాషలో బలవంతపెట్టి) లోబడి క్రీస్తు మార్గములోనికి మారినట్లు అయితే వారితో బైబిల్‌లోని దేవుని వాక్యమేమంటుందో తెలుసా? "ఈ జీవితకాలముమట్టుకే (అనగా ఈ జీవితకాలంలో దొరికే శరీర అవసరాలు, లాభాలకోసమే) మనము క్రీస్తునందు నిరీక్షించిన యెడల (అనగా క్రీస్తును నమ్మి ఆయన మార్గములో నడచినయెడల) మనుష్యులందరి కన్నా దౌర్భాగ్యులము (అసలు నమ్మనివారి కన్నా ఇలా నమ్మిన వారు చాలా దౌర్భాగ్యుడు అని అర్థం)" (1కొరింథీ 15:19).

ఇలా శరీర స్వస్థతల కోసం, కోర్టు కేసుల్లో గెలవటం కోసం, ఆస్తులు, అంతస్తులు, రాజకీయ, లోకాధికారాలకోసం, సైకిళ్ళు, స్కూటర్, కార్లకోసం, హాస్టళ్ళు - మిషన్ స్కూల్‌లలో సీట్లకోసం మనసు మార్చుకొన్నవాడు క్రైస్తవుడు కాడని ఆనాడే (2వేల సంవత్సరాల క్రితమే) దేవుని కుమారుడైన సిలువ వేయబడిన క్రీస్తు బోధించాడు. మరియు సామాజిక న్యాయం కోసమో లోక అధికారం కోసం క్రీస్తు రాజ్యంలో ప్రవేశించిన వాడు కూడా నిజమైన దేవుని కుమారుడు కాడు. అలాంటివాడు ఏనాటికైనా ఇంతకంటే లాభాలిచ్చేవాడి ధర్మమో, మతంలోనికి మళ్ళీ (అమ్మఒడి అనే కార్యక్రమం వంటి వాటి ద్వారా) మారిపోతాడు. వారి వలన క్రీస్తుకు, దేవునికి, క్రైస్తవ్యానికి వచ్చిన నష్టమేమి లేదని మతం మత్తులో ఉన్న క్రైస్తవులు - మనువాదులు ఆలోచించాలి, గ్రహించాలి.

ఒకని మనస్సును సారీ మనువాదులు గోల చేస్తున్నట్లుగా ఒకని మతం బలవంతంగా మార్చే ఉద్దేశం దేవునికే లేదని బైబిల్ చెప్పింది. ఏ ఒక్కని మనస్సును కూడా నేను బలవంతంగా మారుస్తాను అని సర్వమానవాళిని రక్షించడానికొచ్చిన క్రీస్తు బోధలో ఎక్కడా లేదు. అంతెదుకు తనతో మూడున్నర సంవత్సరాలు తిరిగిన తన శిష్యుడైన ఇస్కరియోతు యూదా మనస్సునే బలవంతంగా కాదుగదా మామూలుగా కూడా మార్చలేకపోయాడు యేసుక్రీస్తు. ఇదే క్రీస్తుతత్వం, క్రైస్తవ్యం మనిషికి స్వతంత్ర్యాన్నిచ్చాడు దేవుడు (గలతీ. 5:13-15) మళ్ళీ అతని మనస్సును, ఇష్టాన్ని బలవంతంగానైనా మార్చనన్నాడు. ఎందుకంటే ప్రతి మనిషి దైవాంశ సంభూతుడే గనుక, ప్రతి జీవుడు పరమాత్మ నుండి విడిపోయి మట్టి బొమ్మలోనికి జీవాత్మగా వచ్చినవాడు గనుక. పరమాత్ముడెంత స్వతంత్రుడో, జీవాత్ముడు కూడా సర్వస్వతంత్రుడే. అతడు ఇష్టపడి లొంగిపోతేనే తప్ప దేవుడైనా, దయ్యమైనా వాడి దేహంలోనికి ప్రవేశిస్తాడు. ఈ రెండు పరస్పరమైన భిన్న శక్తులు కూడా ఈ జీవాత్మను బలవంతంగా తమవైపు మార్చుకోవడం లేదు. ఇదే సాటి మనిషి మరో మనిషిని మామూలుగానే అతని ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఎలా మార్చగలడు. మనిషి అయినా ఎలామారగలడు. ఈనాడు ఒక హేతువాదిని, నాస్తికున్ని బలవంతంగా ఆస్తికునిగా చేయగలమా? అలాగే ఆస్తికున్ని డబ్బిచ్చో, ఆశ చూపించో నాస్తికునిగా చేయగలమా?

అందుకే సబ్‌కామాలిక్ (సర్వసైన్యములకధిపతియైన దేవుడు), ఊపర్‌వాలా, సర్వేశ్వరుడు, పరమేశ్వరుడు, పరమాత్ముడుగా పిలువబడుచున్న దేవాది దేవుడు బైబిల్‌లో - క్రీస్తు ద్వారా మన మనస్సును, ఇష్టాన్ని, అభీష్టాన్ని మనమే మార్చుకోవాలని బోధించాడే గాని, మీకు మారుమనస్సుకలుగును గాక అని వాగ్ధానము ఇవ్వలేదు మరియు ఆశీర్వచనము లాంటి ఆశచూపించి మనస్సును మార్చడంలేదు. ఎవరైతే లోకంలో, పాపంలో పడిపోయి నరకాగ్నికి

వెళ్ళిపోతున్నారో వారికిష్టమైతే వారి పాపాల క్షమాపణ నిమిత్తము మాత్రమే వారే తమ మనస్సు మార్చుకొని క్రీస్తు మార్గములోనికి రావడానికి బోధకున్ని అడిగి బాప్తిస్మం తీసుకోవాలి అని చెప్పాడు. ఈ ప్రపంచంలో ఏ వ్యక్తి అయిన తన ఇష్టం లేకుండా బోధకుని / గురువు / పాస్టరు / పూజారి / సన్యాసి / ముల్లా ఎవరి బోధనల వల్ల బలవంతగా మారితే వారు మతం మార్చుకున్నవారే కాని కనీసం మనస్సు మార్చుకొన్నవారు కారు. మనుషులనే కాదు జంతువులకు కూడా వాటికిష్టం లేకుండా వాటిచేత ఆహారాన్ని కాని నీళ్ళను గాని తాగించలేము అనే సంగతి ఈ మనువాద మతోన్మాదులు గ్రహించాలి.

***"గుర్రాన్ని నీళ్ళ వరకు నడిపించగలమేమో గాని బలవంతంగా నీళ్ళు త్రాగించగలమా?"*** పశువులకు ఎంతగడ్డి అయినా పెట్టగలము గాని వాటికి బలవంతంగా తినిపించగలమా? ఇంతెందుకు నీ ఇంట్లో నీవు పెంచుకున్న కుక్కగాని, పిల్లిగాని దాని కిష్టం లేని పని చేయమంటే ఎదురు తిరుగుతుందనే విషయం మర్చిపోతే ఎట్లా? మరియు పనే కాదు ఆహారము పెట్టినా వాటి కిష్టం లేకపోతే అవి, ముట్టవు గదా! ఇష్టంలేని పెళ్ళికోసం బలవంతంగా బొట్టుపెట్టి, బాసికం పెడితే గోడ చాటు కెళ్ళి తుడుచుకొంటాడనే సామెత తెలియదా! నేటి స్వాముల లాగే సోమరిగా బ్రతుకడానికలవాటు పడ్డవారు అంతటా ఉన్నారు కదా! కోట్లకొలది ఆశ్రమాల డబ్బెక్కడిది? విదేశాల నుండి డబ్బు పంపేవారు క్రైస్తవులకు మతం మార్చడానికి పంపడంలేదు. తనతరాలుగా అగ్రవర్ణాల దోపిడికి గురై బానిసలుగా, జంతువులకన్నా హీనంగా బ్రతుకుతున్న వారికి కనీసం ఒక్కపూట భోజనం, బట్టలు, ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వ అనుమతి చట్టాల ద్వారానే పంపుతున్న డబ్బులు అవి. మతం మత్తులో శూద్రుల రక్తాన్ని తాగుతున్న బ్రహ్మపుత్రుల బారినపడ్డవారి కడుపు నింపే డబ్బులు అవి భారతదేశ చట్ట ప్రకారం అనుమతించబడినవే సుమా!...

మరో ముఖ్యవిషయం మన భార్యనో, భర్తనో, పిల్లలనో వారికిష్టం లేకపోయినా గుడికి గాని చర్చికి గాని తీసుకొని పోగలమా? అలా తీసుకొని పోయినా వారి మనస్సును అక్కడే ఉండేటట్లు పట్టి బంధించగలమా చెప్పండి. ఉదా :- 25సం॥ల నుండి కాపురం చేస్తున్న నా భార్యనే నాదారిలోనికి పూర్తిగా మార్చలేకపోయాను ఇక ఎవ్వరినో బలవంతంగా మార్చాను, మారుస్తున్నానంటే నవ్విపోవాల్సిందే. ప్రతివారి మనస్సు చంచలమైనదని తెలిసిన దేవుడు మీ మనస్సు మీరే మార్చుకోండి అన్నాడే గాని ఆయన మార్చడంలేదు. దీనిని ముందుగా క్రైస్తవులే గ్రహించడం లేదు. అందుకే మనువాదులు కూడా క్రీస్తు మార్గాన్ని పూర్తిగా గ్రహించలేకున్నారు. ఈనాడు ఎంతోమంది పాస్టర్లే / దైవజనులని చెప్పబడినవారే తమ భార్యలను, పిల్లలనే మార్చలేక బైబిల్ పట్టుకొని బయట తిరుగుతున్నారు. వారి బాధను భరించలేకనే గదా అనేకమంది బాబా / సన్యాసులు / స్వామీజీలుగా మారి అనేకులకు బోధ చేస్తూ తమ ఆత్మలను వంచించుకుంటున్నారు. ఏ పని చేయచేతగాక పుణ్యానికి తమ పొట్టపోసుకోవడం కోసం బాబాలు, స్వామీజీలు, రాజకీయ నాయకులేమో మతం పేరుతో అధికారం పొందాలనే ఆశతో మత మార్పిడి అని, బలవంతపు మతమార్పిడులని తప్పుడు ప్రచారాలతో మనుష్యలను ఏమార్చి తమ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఈగోల చేస్తున్నారు.

ఇదంతా ముందే ఎరిగిన దేవాదిదేవుడు మనుషులందరి జీవగ్రంథమైన బైబిల్‌లో ప్రేమతో మాట్లాడిన మాటలు చదివి ఆలోచించుదాం. నిరాకారుడు, ఆత్మ, స్వయంభువుడు, ఉన్నవాడైన, అమరుడైన దేవుడు అందరికి ఒక్కడే అని మాత్రం ఎట్టి పరిస్థితులలో ఎవ్వరూ మరువకూడదు సుమా! యేసుక్రీస్తు దేవుని కుమారుడు మాత్రమే. అందరూ అనుకుంటున్నట్లు అందరికి తండ్రియైన దేవాదిదేవుడు కాదు.

“బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచూ వచ్చెను” (మార్కు 1:4,5).

“యోహాను చెరపట్టబడిన తర్వాత యేసు - కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొందుడని చెప్పుచూ దేవుని సువార్త ప్రకటించుచూ గలిలయకు వచ్చెను.” (మార్కు 1:14,15).

క్రీస్తు మరణించి సమాధిని గెల్చిన తర్వాత...

“మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష (చనిపోయిన తర్వాతనే బ్రతికున్నపుడు మాత్రం కాదు) విధింపబడును.” (మార్కు 16:15)

యేసుప్రభువు బ్రదికియుండి బోధచేస్తున్నప్పుడు కూడా ఎవ్వరిని బలవంతము చేయలేదు. కేవలం ప్రకటన మాత్రమే చేశాడు. అది ఇష్టపడి నమ్మినవారినే శిష్యులుగా చేసుకున్నాడు. సిలువలో చనిపోయి లేచిన తర్వాత సర్వాధికారం పొందినవాడైనను (మత్తయి 28:18) తన శిష్యులతో సువార్తను ప్రకటింపమన్నాడే గాని ఎవ్వరిని బలవంతపెట్టిగాని, భయపెట్టిగాని, ఆశచూపించి గాని వారి మనస్సులు (మతాన్ని) మార్చమనలేదు. వేదాల్లోను, ఇతర మత గ్రంథాలను విమర్శించో లేక వాటిలో ఉన్న తప్పులను ఎత్తిపట్టో లేదా వాటిలో క్రీస్తును గూర్చి మసక మసకగా వ్రాసిన వాటిని లేదా ఛాయగా ఉన్నవాటిని గూర్చి చెప్పమనలేదు. బైబిల్‌లో ఉన్న క్రీస్తు రాజ్య సువార్తను మాత్రమే అర్ధమయ్యేటట్టు చెప్పమన్నాడు. అంతేగాని అలా బలవంతంగా ఆనాటి నుండి ఈ నాటి వరకు ఎవ్వరూ మారడం లేదు. అలా ఆశ చూపించి బలవంతం చేసి అతడు అడుగకుండానే డబ్బులిచ్చి బాప్తిస్మమిచ్చినవాడు క్రీస్తు శిష్యుడే కాడు. అలా ఇష్టపడి నమ్మి క్రైస్తవులుగా మారి క్రీస్తు మార్గములో

నడచినవాడు హృదయపూర్వకంగా తమ చర-స్థిరాస్థులను అమ్మి ఆనాటి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టినట్లుగా బైబిల్ వ్రాయబడి ఉన్నది (అపొ.కా. 2:44-47, 4:32-35) కాని డబ్బులు తీసుకొని బలవంతంగా మనస్సు మార్చుకొన్నవారు (మనువాదుల భాషలో మతం మార్చుకొన్నవారు) ఒక్కరు కూడా లేరు. విదేశాలనుంచి వచ్చిన డబ్బులు విపరీతంగా పంచి అనేకులను మతమార్పిడి చేసినట్లు ఈ దేశంలో ఈనాటి వరకు ఒక్క కేసును (కోర్టులో రుజువై, శిక్షపడ్డవారిని) చూపగలరా? ఈ మతోన్మాదులు. క్రైస్తవ్యంలోనికి వచ్చి ఆ మార్గములో నడిచేవారు యాత్రికులు, బాటసారులు గనుక తమ ఆస్తి అంతా దేవుని ప్రజలకోసం ఖర్చు చేయాలే గాని, ఎవ్వరి నుండైనా ఒక్క రూపాయి తీసుకొన్నా నరకమే గతి అనేది తెలుసుకోండి. గ్లోబల్స్ ప్రచారం మానండి. క్రీస్తు ఆజ్ఞ ప్రకారం ఆనాడే ఆయన శిష్యులబోధను చదవండి...

“వారు ఈ మాట (పేతురు బోధవిని) విని హృదయములో నొచ్చుకొని (పొడువబడి) సహోదరులారా, మేమేమి చేయుమని పేతురును కడమ అపోస్తలులను అడుగగా - పేతురు - “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును (ఆస్తులను, అంతస్థులను, రోగాల నుండి విముక్తిని కాదు) పొందుదురు. ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును, దూరస్థులందరికిని (ప్రపంచంలో మిగతా దేశ ప్రజలందరికిని) అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో (డబ్బు మూటలతోకాదు) సాక్షమిచ్చి - మీరు మూర్ఖులగు ఈ తరము వారితో (మత మూర్ఖులగు యూదులతో) వేరై రక్షణ పొందుడని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము నంగీకరించినవారు బాప్తీస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి (మార్చబడలేదు)” (అపొ.కా. 2:37-42).

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక (లంచమిచ్చో, ఆశచూపో, బలవంతం గానో, భయపెట్టో గాక) ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి (గుడ్డిగాకాక, మంద బలమో, స్థాన బలమో గాక) తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుడి.'' (రోమా 12:1-2)

ఇలా రూపాంతరము పొంది పరలోకం కోసం ఈ మార్గములో ప్రయాణిస్తున్నామే గాని, డబ్బులకాశపడి, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే దౌర్భాగ్యులు కారు క్రైస్తవులు. ఇలా అవమానిస్తే ఈ దేశ చట్ట ప్రకారం పరువు నష్టం కేసు పెట్టవచ్చు కాని, క్రీస్తు ప్రేమ మమ్మల్ని అలా చేయనివ్వడం లేదు. ఇలా ఇష్టపడి క్రైస్తవుడిగా రూపాంతరం చెందాక ఎంత కష్టపడి క్రైస్తవుడి బ్రతికితేనే పరలోకం దొరుకుతుందో ఇదే రోమా పత్రిక 12,13అధ్యాయాలలో వివరించాడు ఆ భక్తుడు. మన దేశమే కాదు ప్రపంచంలోని ఏ దేశము వాడైనా దైవాంశ సంభూతుడే గనుక తనను ప్రేమించుకొన్నట్లు తన పొరుగువారిని ప్రేమించి తన ఒంటిని, ఇంటిని, వాడను, ఊరును, దేశాన్ని ఒక దేవాలయముగా మార్చడానికి ప్రయత్నించేవాడు. బలవంతంగా మతం మార్చుకొన్నవాడెలా అవుతాడు. సాటి మనిషిలో దేవున్ని చూడమని భోదించిన వాడు బలవంతంగా మతమార్పిడి చేసేవాడెలా అవుతాడు?

కాబట్టి ఈ దేశంలో క్రైస్తవులెవరు బలవంతంగా మతం మార్చుకొన్నవారు కారు కొంతమంది దౌర్భాగ్యులు మన దేశమంతటా అన్ని ప్రాంతాలలో, అన్ని మతాలలో ఉన్నారు. బతుకు దెరువు కోసం, విదేశీ ధనానికి, భోగలాలసకు అలవాటు పడినవారు, ఉద్యోగంలా భావించి సువార్త పని చేసేవారు ఉన్నారు.

డబ్బుకోసమే పూజారులుగా, ధర్మకర్తలుగా, స్వామీజీలుగా మారిన కొందరు హిందువులలో లేరా? మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి. అయితే కొద్దిమందిని చూపి అందరిని అనుమానించటం, అవమానించటం అన్యాయం. నిజంగా క్రైస్తవ్యం లేదా క్రీస్తు బలవంతంగా మతాన్ని మార్చండని ఆజ్ఞాపిస్తే 200 సం॥లు ఈ దేశాన్ని పరిపాలించిన ఆంగ్లేయులు (ఈస్ట్ ఇండియా కంపెనీ) దానిని అమలు చేస్తే ఈనాటికి ఈ దేశంలో 3 నుండి 5% శాతం మంది క్రైస్తవులు మాత్రమే మైనారిటీలుగా ఎలా ఉన్నారు? ఇప్పటికి అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలలో హిందూ దేవాలయాలు, గోపురాలు, మజీద్‌లు, గురుద్వారాలు ఎలా వెలిసేవి? యేసు బోధనలో ఎదుటి వాడి కంట్లో నలుసును చూసే ముందు నీ కంట్లో దూలాన్ని చూసుకోమన్నాడు. (మత్తయి 17:1).

నిజానికి ఈ దేశంలోని మూలనివాసులైన ద్రావిడ సంస్కృతిని కుటిల నీతితో విభజించి పాలించే సంస్కృతితో దక్షిణాదికి తరిమి నామరూపాలు లేకుండా చేయాలని చూసింది, ఇప్పటికీ చేస్తున్నది ఆనాటి ఆర్యులు సృష్టించిన హిందూత్వమే అనే చరిత్రను మరిచిపోతే రాబోయే చరిత్రలో నేటి మతవాదులకు కూడా చోటుండదు. ముందున్న చెవులకన్నా వెనుక వచ్చిన కొమ్ములు వాడి అనే నానుడి ప్రకారమే వలసవచ్చిన ఆర్య సంస్కృతియే ఈ దేశం మాది ఈ దేశంలో మా సంస్కృతి, మా వేదం (మాట) చెల్లాలి, మా భాషనే అధికారం చెలాయించాలనుకోవటం చూస్తే పెరుగుట విరుగుట కొరకే అనే సామెత గుర్తుకు వస్తుంది. ఎవరు ఎక్కువగా అతిచేస్తే అది వారి నాశనానికే దారి తీస్తుంది. ఎవరికి తెలియదని, ఎవరు చూడటంలేదని దైవ విరుద్ధమైన పనులు చేసినా, అవి మనుషులతో పాటు దేవుడు కూడా బయలుపరచగలడని తెలుసుకోవడం మంచిది (మార్కు 4:21-25). క్రీస్తు బోధలోని లోతులు చూడక సంగతులు పైపైననే చూసి అనాలోచితంగా మాట్లాడితే ఆ తర్వాత అన్యాయం అయ్యే పరిస్థితి దాపురిస్తుంది వేదకాలంలోనే ఇప్పుడున్నట్లుగా మన అఖండ భారతదేశం,

ఒకే దేశంగా కాక భరత ఖండంగా వారే పిలుచుకొన్నారు. కావాలంటే పూజారులు (బ్రాహ్మణులు) చదివే మంత్రాలలో భరతఖండే, జంబూ ద్వీపే, ఛప్పన్న దేశే అని చదువుతారు. ఖండాలుగా ఉన్న దేశం కాలక్రమంలో అనగా 1948లో అఖండ భారతంగా మారింది. చరిత్ర చదవాలి భక్తి పుస్తకాలతోపాటుగా అప్పటికే ఛప్పన్న దేశాలు (56దేశాలు)గా ఈ ప్రాంతం విడిపోయి ఉండేది. ఈ అనాగరికుల అధికార దాహం వలన, ఆధిపత్య పోరువల్ల ఇప్పటికే ఎన్నో మన దేశం నుండే పొరుగు దేశాలుగా అవతరించాయి. ఇంకా ఇదే అనగదొక్కే విధానం కొనసాగితే, కుటిలనీతి, ద్వంద నీతి మొదలగునవి పెచ్చరిల్లితే మళ్ళీ భారతదేశం, భరత ఖండంగా మారిపోయే ప్రమాదముందని దేశభక్తి గల ప్రతి భారతీయుడు ఆలోచించవలసిన తరుణం ఆసన్నమైనది. ప్రపంచంలోని అన్నిదేశాలలో విస్తరించి, మన్ననలు పొంది ఇంకా విస్తరిస్తున్న క్రీస్తుతత్వం ఒంటబడితే తప్ప ఈ దేశం ఐక్యంగా ఉండలేదని, ప్రజలు ఐక్యంగా ఉండాలంటే "నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుమనే" బోధనే గతి అని మరచిపోవద్దు సుమా! భక్తి ముసుగులో, దేవుని సేవ ముసుగులో, దేవాలయం, చర్చి, మసీదు పేరున నిజమైన దేహమనే దేవాలయాలను నాశనం చేసే ఏ సంస్కృతి / మతం అయినా నామరూపాలు లేకుండా పోతుంది. మానవత్వానికి విలువనిచ్చి, దేవత్వం వైపు నడిపించే క్రీస్తు మార్గమే ఎన్నటికైనా జయిస్తుంది. సర్వమానవాళి పాపవిడుదల (శరీరాశ-నేత్రాశ-జీవపు డంబముల నుండి) కోసం క్రీస్తు యేసు అనే దైవ కుమారుడు తన స్వంత రక్తమిచ్చి సంపాదించిన సంఘము లేదా దేవుని రాజ్యము లేక క్రీస్తు రాజ్యమే పరలోకం! స్వర్గం చేరుతుందనే దేవుని వాగ్ధానములో సున్నా, పొల్లు అయినా తప్పిపోదు. కాదంటే కాలమే సమాధానం చెబుతుంది.

ప్రపంచంలో అన్నింటికన్నా శ్రేష్ఠమైనది, పురాతనమైనది, శక్తిగలది మా మతం దీన్ని ఎవ్వరూ ఏమి చేయలేరని చెప్పుచున్నవారికి క్రైస్తవ్యంతో ఇంత

భయమెందుకు? మనసరుకు అసలు సిసలైన క్వాలిటీ గల బంగారమైతే ప్రతివారు నచ్చినట్లు మన దుకాణంలోనే కొంటారు, ఉంటారు. బయటకెళ్ళుచున్నాడంటే మన బంగారంలో పసలేనిదన్నట్లే గదా! కొందరు హిందూమత పెద్దలు (నిజాయితీగలవారు అనగా చిలుకూరి బాలాజీ టెంపుల్ పూజారి గారు శ్రీ సౌందర రాజన్ గారి లాంటి వారు) మాత్రమే పరనింద, ఆత్మస్తుతి మాని ఆత్మ విమర్శన చేసుకొందామంటున్నారు. అయితే తమలోని లోపాలను కప్పిపుచ్చుకోవటానికి, తమబాబాలు, స్వామీజీల బండారాలు బయటపడుతున్నపుడు, కాసులకోసం, ఆస్తుల కోసం, అధికారం కోసం వారి మధ్య కొట్లాటలు వచ్చినపుడల్లా, వాటిని కప్పిపుచ్చుకోవడానికి మాత్రం చాలామంది మతతత్వవాదులు ప్రేమగల క్రైస్తవుల వైపు మాత్రమే వేలెత్తి చూపుతూ వారిపై విరుచుకుపడి బలవంతపు మతమార్పిడి అనో, అన్యమత ప్రచారమని అరచి గోల చేయటం ఈ దేశ ప్రజలందరు గమనిస్తూనే ఉన్నారు. ఇలాంటి అసత్య గ్లోబెల్స్ ప్రచారాలు ఎల్లకాలం నిలువలేవు అని ఈ నవీన మనువాదులు ఎంత త్వరగా ఆత్మవిమర్శ చేసుకొంటే అంత మంచిది. అయితే క్రీస్తు రాజ్యపాలన పేరున క్రైస్తవులు చేస్తున్న అపార్థ, తప్పుడు ప్రచారం వల్లనే హిందూ సోదరులు కలత చెందటంలో న్యాయం ఉందనిపిస్తుంది. అందుకే క్రీస్తు రాజ్యం అంటే ఎంటో బైబిల్ ప్రకారంగా క్లుప్తంగా వ్రాస్తాను చదివి గ్రహించండి. (పూర్తి వివరాలు కావాలంటే నేను వ్రాసిన 1000 ఏండ్ల పరిపాలన అనే పుస్తకం మరియు ఆడియో/వీడియో/డివిడి కూడా ఉన్నది. వాటిని చదివి, విని అయినా అర్ధం చేసుకోవడానికి ప్రయత్నించగలరని కోరుచున్నాను. అయినా ఒక్క భారతీయులే కాదు భూదిగంత నివాసులందరూ నావైపు చూసి (మతాలవైపు గాక సర్వశక్తిమంతుడైన పైనున్న దేవునివైపు చూసి) రక్షణ పొందుమన్న (యెషయా 45:2) పిలుపును వింటేనే అందరూ రక్షణలో క్షేమంగా ఉంటారని నమ్మండి.

# క్రీస్తు రాజ్యమంటే...

దాదాపు 200 సం॥లపైనే క్రైస్తవులనబడిన ఆంగ్లేయుల పరిపాలనను చూసి అనుభవించి, వారి దోపిడీ కళ్ళారా చూసి. దానినే క్రీస్తు రాజ్యపాలన అని అపార్థం చేసుకొంటున్నారు హైందవ సోదరులు. భారత దేశాన్ని దోచుకోవడానికొచ్చినది క్రైస్తవులైన ఆంగ్లేయులు కాదు. వారు వ్యాపారం చేసుకొనే ఈస్ట్-ఇండియా కంపెనీ పేరుతో వచ్చారు. వారు కేవలం వ్యాపారస్తులు, అధికార దాహం కలిగినవారు. వారిలో ఏమాత్రం క్రీస్తు ప్రేమ, జాలి, కరుణ, శాంతి, సమాధానాలు లేవు. దీనికి కూడా క్రైస్తవుల బోధకుల (అ) విశ్వాసమే కారణం. బైబిల్‌లో ఉన్న దేవుని రాజ్యం / క్రీస్తు రాజ్యం వేయి సంవత్సరాల పాలన ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరుగుతుందో అర్థంగాక నేటి క్రైస్తవులే కొట్టుకొనిచచ్చి, నాటి ఇశ్రాయేలీయులు / యూదులు ఎదురుచూసినట్లు కూడా క్రీస్తు ఢిల్లీ సింహాసనం మీద కూర్చుండి పరిపాలిస్తాడు, మా బాధలన్నీ తీరుస్తాడని ఎదురుచూస్తున్నారీ అమాయక భారతీయ క్రైస్తవులు. దీనికి కారణం క్రీస్తును వ్యతిరేకించే దొంగ బోధకుల బోధలే. యేసు రాజ్యంమటే ఏమిటో, యేసు ఎలాంటి, ఎప్పటి నుండి రాజుగా ఉన్నాడో ఆనాటి అన్యుడైన రోమా గవర్నరు పిలాతు కర్థమై ఆయనను నిర్దోషిగా విడిచిపెట్టడానికి ప్రయత్నించాడు. చూడండి బైబిల్ తెరచి జాగ్రత్తగా చదవండి క్రైస్తవులారా. ఈ విషయంలో ముందుగా క్రైస్తవుల తప్పుడు విశ్వాసం, తప్పుడు బోధ మారితే పిలాతు కర్థమైనంత సుళువుగా మన హైందవ సోదరులకర్థమవుతుంది యేసు రాజ్యం - క్రైస్తవ్యంను గూర్చి.

పై వాక్యములోని మాటలు ఇంకా మనకర్థం కావటం లేదు గాని దాని అర్థాన్ని గ్రహించిన పిలాతు “యేసు - నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు. నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు. గాని నా రాజ్యము

ఇహ సంబంధమైనది కాదనెను. అందుకు పిలాతు సత్యమనగా ఏమిటి? అని ఆయనతో చెప్పెను అతడు ఈ మాట చెప్పి బయటనున్న యూదుల యొద్దకు తిరిగి వెళ్ళి - అతనియందు ఏ దోషము నాకు కనబడలేదు" అనెను (యోహాను 18:33-38).

యేసు రాజ్యమంటే సింహాసనము, కిరీటము, సైన్యము అధికార దాహము, దోపిడి ఇలాంటి వాటితో ఉండదని, రోమా ప్రభుత్వానికి గాని, సీజరు (కైసరు) సింహాసనానికి, నా గవర్నరు పదవికి డోకా లేదని పిలాతు త్వరగా గ్రహించి, "యూదుల నేరము (ఈనాడు హైందవ పీఠాధిపతులు, క్రైస్తవ పోప్‌లు, బిషప్‌లు అనుకొంటూ ఉన్నట్లు) నిరాధారమైనదని ఆయనను విడుదల చేయనుద్దేశించాడు. దేవుని ప్రజలమని విర్రవీగుతున్న యూదులకే సత్యమంటే ఏమిటో అర్థంగాలేదు, ఇక పిలాతుకేం అర్థమవుతుందో చెప్పండి. సత్యమంటే యేసేనని అదే యోహాను సువార్తలో యేసు చాలాసార్లు చెప్పాడు (యోహాను 14:6, 17:17,8:31-36) రాజ్యమనగా ఎల్లలుగల భూభాగము అనుకుంటున్నారు తప్ప రాజ్యం లేదా దేశమంటే ఎల్లలుగల మట్టిగాదు మనుష్యులనే సంగతి నేటికీ క్రైస్తవులు (ప్రకటన 1:4-9), క్రైస్తవేతరులు గ్రహింపలేకపోవడమే మన దేశానికి మరియు ఈ ప్రపంచానికి పట్టిన పీడ.

యేసుప్రభువు ఈ లోకానికి వచ్చినపుడే రాజుగా వచ్చాడనే సంగతి నాటి యూదులు, నేటి క్రైస్తవులు మరచిపోయారు (మీకా 5:2-4, మత్తయి 2:1-5) ఎందుకనగా వారి గ్రంథాలలో ఉన్న దానిని గ్రహించలేక వారు ఆయనను రాజుగా (లోకసంబంధమైన) చేయాలని చూసినపుడు ఆయన తప్పించుకొని వెళ్ళాడని బైబిల్‌లో వ్రాసినా (యోహాను 6:15) నాటి యూదులవలె నేటి క్రైస్తవులలో అనేకులు బుద్ధి హీనముగా ప్రవర్తిస్తున్నారు. ఆయన ఎంచుకొన్న శిష్యులలో ఒకడైన ఇస్కరియోతు యూదా కూడా లోకసంబంధమైన రాజ్యము, శరీర సంబంధమైన మేలులకోసం వెంబడించాడు. కాని ఎప్పుడైతే క్రీస్తు రాజ్యం

పరలోకానికి 'నఖలు'గా ఇక్కడే ఉందనే క్రీస్తు బోధను గ్రహించి ఆయనను డబ్బులకోసం అమ్మేశాడు. ఆయనతో పాటున్న 11మంది శిష్యులు కూడా ఆయన సమాధి నుండి సజీవుడవ్వగానే మళ్ళీ అదే అడుగుతారు. ఎందుకంటే వారు అప్పటికి ఆత్మపూర్ణులు కాలేదు, క్రీస్తు రాజ్యంను కళ్ళారా చూసి, అనుభవించలేదు గనుక.

''కాబట్టి వారు కూడివచ్చినపుడు - ప్రభువా యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును (లోక సంబంధమైనది - అప్పటి వరకు శారీరకంగా వారు అనుభవించినటువంటిది) మరలా అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా, ఆయన - కాలములను సమయమును (రాజ్యము సంగతి వదిలేసాడు. ఇక ఇశ్రాయేలీయుడైనా, క్రైస్తవులకైనా భూసంబంధమైన రాజ్యముండదని చెప్పకనే చెప్పాడు) తండ్రి (దేవుడు) తన స్వాధీనమందుం చుకొన్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పని కాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక యెరూషలేములోను యూదయ, సమరయ, దేశములయందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.'' (అపొ.కా. 1:6-8)

ఆ తర్వాత అదే పుస్తకములో 2వ అధ్యాయంలో వారిపై పరిశుద్ధాత్మ దిగటం, వారితోపాటు 3000మంది బాప్తీస్మం పొంది క్రీస్తు రాజ్యంగా లేక సంఘంగా ఏర్పడడం. అప్పటివరకు భూమిమీదనే ఉన్న లోక రాజ్యంలో ఉంటేనే ఆత్మసంబంధమైన, పరలోక సంబంధమైన రాజ్యంగా అనగా సంఘంగా దినదిన ప్రవర్ధమానమై ఖండాంతరాలకు అనగా భూదిగంతముల వరకు విస్తరించింది ఇంకా విస్తరిస్తూనే ఉన్నారు. క్రీస్తు పూర్వం దానియేలు ప్రవక్త చెప్పిన ప్రవచనం (దానియేలు 2:27-47) మొదటి శతాబ్ధంలో క్రీస్తు మొదటి రాకడలోనే అనగా అపోస్తలుల కాలంలోనే నెరవేరింది. నేటికి ఆయన రాజ్యం సర్వభూతలమంతా విస్తరిస్తూనే ఉంది కాని అది ఈ లోక రాజ్యాల వంటిది

కాదు. ఇది యెషయా ప్రవక్త ప్రవచించిన పరిశుద్ధ పర్వతం - దాంట్లోని జంతువులను పోలిన మనుషుల కలయికను సూచించినది మాత్రమే. ఈ రాజ్యములో / సంఘములో కొచ్చిన వాడు మునుపటి జీవితంలో లేదా లోకంలో పులి, సింహం, తోడేలు లాంటి కౄర మృగంలా బ్రతికినా ఈ రాజ్యంలోనికి మారుమనస్సు పొంది (మతం మార్చుకొని కాదు) పాపక్షమాపణ నిమిత్తం వస్తే గొర్రెపిల్లలాంటి స్వభావాన్ని కల్గి అందరూ కల్సి గడ్డిమేస్తే, బాలుని (చిన్న పిల్లలవంటి) మనస్తత్వం కల్గిన యాజకుడు / సేవకుడు వారిని మేపాలి. (యెషయా 2:2-4, 11:1-10, 35:1-9) అనగా వాక్యానుసారమైన బాటలో నడిపించాలి. అందులోని జంతువులు అన్ని సింబాలిక్‌గా అనగా రూపకాలంకారముతో వ్రాయబడినది. సింహం, తోడేలు, గొర్రెపిల్ల, పాము, బాలుడు అన్ని గుణలక్షణాలు కలిగిన మనుషులనే సూచించుచున్నది. ఈ భూమి బూడిదయ్యే వరకు అందులోంచి పుట్టిన ఏ జంతువు తన సహజ గుణాన్ని మార్చుకోదు. అనగా వాటికి మారుమనస్సు ఎన్నటికీ రాదు. మారుమనస్సు పొందాల్సింది మృగంలా మారిన మనిషేనని అది క్రీస్తు రాజ్యంలోనే సాధ్యం.

ఈ క్రీస్తు రాజ్యం దానిని పొంది, అందులో ఉండి దానిని రుచిచూసి ఎరిగిన వారికే అర్థం అవుతుందని క్రీ.పూ. సుమారు 700 సంవత్సరాల క్రితమే దానియేలు ప్రవక్త ప్రవచించాడని నాటి యూదులు, నేటి క్రైస్తవులు మరచిపోయారు (దానియేలు 2:44, 7:18-27) అలాంటి పరలోక రాజ్యము / దేవుని రాజ్యము ప్రారంభ శతాబ్ధములో ప్రారంభమై సర్వ భూతలమంతా వ్యాపించుచూనే ఉన్నది (క్రీ.శ. 60లో కొలస్సీ 1:13-20) అయితే అధికారం, భోగలాలస ఆస్తుల కోసం మాత్రమే మతం మార్చుకొన్న వారికి ఇది అర్థం కాదు. ఎందుకంటే క్రీస్తు రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు. ఈ లోక రాజ్యములో రకరకాల పదవులు, అధికార హోదాలు ఉంటాయి. క్రీస్తు

రాజ్యంలో అందరూ సమానమే. ఇందులో అందరూ పరిచర్య చేయువారే తప్ప పరిచారము చేయించుకొనేవారు కారు. ఈ రాజ్యము భూమిమీదనే ఉన్నా భూలోక మర్యాదను, పద్ధతులను అనుసరింపక పరలోక వాతావరణాన్ని భూమి మీదనే కల్గి ఉంటుంది (రోమా 12,13 అధ్యాయాలు). ఈ సంగతి దానిని పొందిన వారికే అనగా ఆ రాజ్యాన్ని రుచిచూసి స్వయంగా అనుభవించిన అనుభూతిని పొందిన వారే గ్రహించగలరు (దానియేలు 2:44) సంగతులను పైపైన చూసే వారు అపార్థము చేసుకునే అవకాశముంది. యేసు ప్రభువు బ్రతికి ఉన్నపుడే ఆయన ప్రియ శిష్యులు ఆయన రాజ్యంలో అధికారం చెలాయించాలని కుడివైపున ఒకరు ఎడమవైపున ఒకరు సింహాసనం కావాలని కోరారు. వారికి యేసు రాజ్యము గూర్చి అప్పటికింకా అవగాహన రాలేదు. ఈరోజు హిందువులు, క్రైస్తవులు అనుకొన్నట్లుగానే ఆనాడు అనుకొని వారు కూడా ఈ కోరిక కోరారు.

"గనుక యేసు తన యొద్దకు వారిని పిలిచి అన్యజనులలో (క్రైస్తవులు కానివారు) అధికారులు వారి మీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు. మీలో ఎవడు గొప్పవాడైయుండగోరునోవాడు మీ పరిచారకుడై ఉండవలెను. మీలో ఎవడు ముఖ్యుడై ఉండగోరునో వాడు మీ దాసుడై ఉండవలెను. ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:20-28).

దేవుని సంకల్పం ప్రకారంగాను, ప్రవక్త ప్రవచనాల ప్రకారంగానే ఆనాటి యూదులకు రాజుగా పుట్టినవాడు ఎలాంటి రాజ్యము స్థాపించడానికొచ్చినాడో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. నేటి ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలచేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రులు

ప్రధానమంత్రులు (**Prime Minister, Chief Minister, Ministers etc.**) ఎన్నికల ముందు ప్రజల మధ్యకొచ్చి తమ చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే ధారపోస్తామని వాగ్ధానం చేస్తారు. ఎన్నికైన తర్వాత మన ఊరికి రమ్మంటే పోలీసు బలగాలతో, రోడ్డుకడ్డంగా ఉన్న చిరు వ్యాపారులు రక్తాన్ని కళ్ళజూస్తూ, వారి రక్తపు బొట్టు కారిపోకుండా 'జడ్' కేటగిరిలతో వస్తున్నారు. ప్రజలచేత, ప్రజల సొమ్ముతో తమకు పరిచర్య చేయించు కొంటున్నారు. ఇలాంటివేవి క్రైస్తవ సమాజంలో / క్రీస్తు రాజ్యములో ఉండకూడదు. క్రీస్తు శిష్యుడైన వాడు లోకాధికారం కోసం ప్రాకులాడకూడదు. తన్ను రాజుగా చేయడానికి క్రీస్తు తప్పించుకొన్నట్లే (యోహాను 16:15) క్రైస్తవులు కూడా రాజ్యాధికారం కోసం అర్రులు చాపకూడదు. అంటే కనీసం కౌన్సిలరు, కార్పోరేటర్, ఎమ్.ఎల్.ఏ. మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి అధికారం చెలాయించే పదవులను ఆశింపకూడదు. అలాంటి పదవులలో ఉన్నవారి కోసం ప్రార్థన చేయాలి గాని అలాంటి వాటిని అదిష్టింపకూడదు (1తిమోతి 2:1-3).

ఇదే విషయాన్ని క్రీస్తుపూర్వం ఇశ్రాయేలీయులతో కూడా చెప్పాడు దేవుడు. అప్పటి వరకు దేవుడే వారికి యజమానిగా, రాజుగా ఉండి తన రాజ్యమైన ఇశ్రాయలీయులను పరిపాలిస్తున్నా, ఇశ్రాయేలీయులు సమూయేలు ప్రవక్త పిల్లల ప్రవర్తన, పరిపాలనను చూసి దేవుని సేవకులు అధికారంలోకొస్తే ఎలా మారుతారో చూసి దేవుని ఇష్టాన్ని గ్రహించక దేవుని పాలననే వద్దని సకల జనుల మర్యాద చొప్పున మావారిలో ఒకన్ని (ప్రజాస్వామ్యాన్ని) మాకు రాజుగా ఏర్పాటు చేయమని ప్రవక్తయైన సమూయేలును కోరుతారు. దానికి సమూయేలు బాధపడ్డా దేవుడు వారిలోని వాడే రాజైనా వారినెలా బాధపెడతాడో, దోచుకొని తింటాడో (ఇప్పుడు మనం అనుభవిస్తున్నదదే) ఎంతో వివరంగా చెబుతాడు. అయినా మళ్ళీ వాళ్ళు లోకంలో ఉన్న రాజరికం వైపుననే మొగ్గుచూపగా, దేవుడు అయిష్టంగానే కానిమ్మంటాడు. (2సమూయేలు 8:4-22) ఆ తర్వాత వారి

(ఇశ్రాయేలు - యూదా) రాజులు, వారి పరిపాలన ఆ తర్వాత అన్యరాజుల చేతిలోనికి బానిసలుగా వెళ్ళడం మొదలైన చరిత్ర అంతా రాజుల గ్రంథంలో వ్రాయబడింది. ఇదంతా ఈ రోజుల్లో ఉన్న క్రైస్తవులకైనా, అన్యులకైనా బుద్ధి కలుగుటకే వ్రాయబడింది. (రోమా 15:1-4, 2కొరింథీ 10:1-11). కాబట్టి క్రీస్తురాజ్యం అంటే అన్యులు, క్రైస్తవులలో కొందరు అనుకొంటున్నట్లు, ఆంగ్లేయులపాలన, అమెరికన్ల పాలన ఎంతమాత్రము కాదు. యేసుక్రీస్తు అమెరికా సింహాసనం మీదనో, ఢిల్లీ సింహాసనం మీదనో కూర్చునే దౌర్భాగ్యుడు అంతకన్నా కాడు. ఆయన 2000 సం॥ల క్రితమే అందరికి ప్రభువుగా (రాజుగా) నియమింపబడ్డాడు. ఇప్పుడు ఎవ్వరు నమ్మినా, నమ్మకపోయినా ఆయన అందరికి ప్రభువే (అపొ.కా. 10:32-43) ఆయనకు దేవుడు మూడు లోకాలలో సర్వాధికారమిచ్చాడు (మత్తయి 28:18). గనుకనే ప్రతివాని మోకాలు యేసు నామంలో దేవుని ముందు వంగుతాయని దేవుని వాక్యంలో వ్రాయించాడు (ఫిలిప్పీ 2:9,10).

కాబట్టి క్రీస్తు మరలా వచ్చినపుడు భూమి మీద పరిపాలన చేస్తాడనుకోవటం కొందరు క్రైస్తవుల భ్రమ. దాని నాధారం చేసుకొని క్రైస్తవ్యాన్ని అపార్థం చేసుకొని అన్యులు అన్యాయంగా క్రీస్తుకు వ్యతిరేకులవుతున్నారు. క్రీస్తు రెండవసారి భూమి మీదకు రాడు. ఆయన ఆకాశంలో ఉండగానే పంచభూతాలు కాలిపోతాయి, భూమి దానిలోనివన్నీ అన్ని మాడి మసై పోయి, క్రీస్తు రాజ్యం (క్రైస్తవులు) మాత్రమే పరలోకం వెళతారు (2పేతురు 3:1-12). ఇది సత్యం. దీనిని నమ్మినవారు మాత్రమే రక్షణపొంది, పాటించిన వారు మాత్రమే రక్షింపబడి పరలోకంలో ఉన్న దేవుని సన్నిధిని చేరుతారు. బలవంతం ఏమిలేదు మరోసారి, మరోసారి ఆలోచించి నిత్యజీవంకోసం బైబిల్‌లో ఇచ్చిన నీతి సూత్రాలు పాటించినవారే ధన్యులు (మత్తయి 5:1-12).

# క్రీస్తు మార్గమును గూర్చిన అల్లరి?!

క్రీ॥శ॥ 1వ శతాబ్ధములో కూడా క్రైస్తవులు మతానికి చెందినవారా? అంటే కారు, క్రీస్తు శిష్యులు మతాన్ని ప్రచారం చేయటం లేదు. పరలోకానికి మార్గమును ప్రకటించుచున్నామని అపోస్తలులు ఎంత చెప్పినా ఒక కొత్త మతాన్ని తీసుకొస్తున్నారనే అపోహతో ఆనాటి శిష్యులను, అపోస్తలులను నానా హింసలకు గురిచేసి, చాలా అల్లరి చేసారు నాటి యూదులు. ప్రపంచంలోని అన్యులందరికి సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించిన పౌలు మీద నేరము మోపి ఆయనను విచారణ నిమిత్తం ఫేలిక్సు నొద్దకు తీసుకొని వచ్చినపుడు పౌలు వారికి ఇస్తున్న సంజాయిషిని చూడండి.

‘‘ధర్మశాస్త్రమందును, ప్రవక్తల గ్రంథముల యందును వ్రాయబడి యున్నవన్నియు నమ్మి నీతిమంతులకు, అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని వీరు నిరీక్షించునట్లు నేనుకూడా దేవుని యందు నిరీక్షణయుంచి, **వారు మత బేధమని పేరు పెట్టు ఈ మార్గము చొప్పున** నా పితరుల దేవుని సేవించుచున్నానని తమరి యెదుట ఒప్పుకొనుచున్నాను.’’ (అపొ.కా. 24:1-15).

ఈనాటి హిందూ సోదరులు అపార్ధము చేసుకొని కలవరపడి అల్లరి చేస్తున్నట్లుగానే ఆనాటి యూదా మతాధిపతులు క్రీస్తు మార్గమును గూర్చి ఎంత అల్లరి చేశారో పౌలు మీద ఎంతటి అఘాయిత్యం చేసారో అపోస్తలులు కార్యములు అంతా చదివితే అర్ధమవుతుంది. ఆయనను చంపజూసారు, చచ్చేటట్లు కొట్టి బయటపడేసారు, పౌలు చచ్చేంత వరకు అన్నపానములు పుచ్చుకోమని ప్రతిజ్ఞ చేసారు, చివరికి నేరము మోపి అన్యాయంగా, రాజుల యొద్దకును, అధిపతుల యొద్దకును పట్టుకొని వెళ్ళి చెరసాలలో బంధించారు. అయినా వాక్యము (సత్యము) బంధింపబడలేదు. ఈరోజున మన దేశంలోను,

కొన్ని ముస్లిం దేశాలలోను, కమ్యూనిష్టు దేశాలలోను సువార్తను ప్రకటింపనియ్యక ఆటంకములు కల్గించుటకు సర్వప్రయత్నాలు జరుగుచున్నవి. అయినా ప్రంచంలోని ప్రతి చోటుకు క్రీస్తు సువార్త చేరుతుందంటే అందరూ ఆలోచించాలి. దానికి కారణం దీనిని దేవుడే వ్రాయించాడు. ఇది చదివినాకయినా క్రీస్తు మార్గమును గూర్చిన అల్లరి కొంతైనా తగ్గుతుందని ఆశతో వ్రాస్తున్నాను. తగ్గకపోయినా పర్వాలేదు అల్లరి ఎంత పెరిగితే అంతగా శిష్యుల సంఖ్య విస్తరించిన వాస్తవాలను కూడా బైబిల్‌లోంచి తీసి వ్రాయదల్చుకున్నాను గనుక జాగ్రత్తగా చదివి ఆలోచించండి.

యేసు నామమును బట్టి ప్రజలలో బోధింపకూడదని, ఇది ఇంకా వ్యాప్తి చెందవద్దని ఆనాటి మతపెద్దలు శిష్యులను బెదిరించినా (అపొ.కా. 4:17-21) వారు బహుబలంగా ఎదురించు వారికి బెదరక క్రీస్తు మార్గమును గూర్చి ఇంకా బలంగా బోధింపసాగిరి. మరోసారి మళ్ళీ వారిని చెరసాలలో బంధించినా, దేవుడు చెరసాలనుండి వారిని బయటకు తీసుకొని వచ్చినా కూడా నమ్మక వారిని చంపనుద్దేశించినపుడు వారిలో ఒకడైన ఘనత వహించిన ధర్మశాస్త్రోపదేశకుడు చెప్పిన మాటలు అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ ఉపయోగపడుతాయని ప్రపంచంలోని మతవాదులు అందరూ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

“వారు ఈ మాట విని అత్యాగ్రహము తెచ్చుకొని వీరిని (అపోస్తలులను) చంపనుద్దేశింపగా, సమస్త ప్రజల వలన ఘనత పొందిన వాడును, ధర్మశాస్త్రోపదేశకుడునునైన గమలియేలను ఒక పరిసయ్యుడు మహా సభలో లేచి ఈ మనుష్యులను కొంత సేపు వెలుపల ఉంచుడని ఆజ్ఞాపించి వారితో (మతాధిపతులతో) ఇట్లనెను. ఇశ్రాయేలీయులారా, యీ మనుష్యుల విషయమై మీరేమి చేయబోవుచున్నారో జాగ్రత్త సుమండి. ఈ దినములకు మునుపు థూదాలేచి తానొక గొప్పవాడనని చెప్పుకొనెను. ఇంచుమించు నన్నూరుమంది

మనుషులు వానితో కలుసుకొనిరి. వాడు చంపబడెను, వానికి లోబడిన వారందరు చెదిరి వ్యర్థులైరి. వాని తర్వాత జనసంఖ్య దినములలో గలిలయుడైన యూదా అను ఒకడు వచ్చి ప్రజలను తనతో కూడా తిరుగుబాటు చేయ ప్రేరేపించెను. వాడు కూడా నశించెను, వానికి లోబడిన వారందరు చెదరిపోయిరి. కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా ఈ మనుష్యులజోలికి పోక వారిని విడిచిపెట్టండి. ఈ (వీరి) ఆలోచనయైనను, ఈ కార్యమైనను మనుష్యులవలన కలిగినదాయెనా అది వ్యర్థమగును. **దేవుని వలన కలిగినదాయెనా మీరు దానిని వ్యర్థపరచలేరు.** మీరొకవేళ దేవునితో పోరాడిన వారగుదురు సుమీ. వారతని (గమలియేలు) మాటకు సమ్మతించి, అపోస్తలులును పిలిపించ, కొట్టించి యేసు నామమును బట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదల చేసిరి (అపో.కా. 5:17-32, 33-40).

బాగా మనసు పెట్టి చదివితే మళ్ళీ పైన వ్రాయబడిన దేవుని మాటలను గూర్చి మళ్ళీ మళ్ళీ వ్రాయనక్కరలేదనుకుంటా. అలా వారు ఎంత బెదిరించి, అల్లరిచేస్తే ఆ తర్వాత 6వ అధ్యాయంలో శిష్యుల సంఖ్య మరింతగా విస్తరింపనారంభించింది అని వ్రాయబడింది. ఆ తర్వాత కూడా వారు (మతోన్మాదులు) అల్లరి చేస్తూనే ఉన్నారు (అపో.కా. 16:19-23, 17:5-9, 19:23-40) అయినా క్రీస్తు మార్గం / రాజ్యం ఆ దేశమే గాక కొండలు, నదులు, సముద్రములను దాటి ప్రతి దేశంలో ప్రవేశించింది. ఇంకా ప్రవేశిస్తూనే ఉంటూ సర్వభూతలమంతా వ్యాపించి తీరుతుంది. ఎందుకంటే ఇది సర్వేశ్వరుడు, సర్వశక్తిమంతుడైన దేవుని మతి నుండి పుట్టిన మార్గము, దేవుని జ్ఞానము, శక్తి (1కొరింథీ 1:24) గనుక, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఏమనుషుడు ఆపలేడో, ఆ సూర్యున్ని సకల చరాచర ప్రకృతిని సృష్టించిన సృష్టికర్త చిత్తాన్ని (ఇష్టాన్ని), సంకల్పాన్ని ఎవరు ఆపగలరో చెప్పండి.

క్రీస్తు మార్గాన్ని వారిదొక మతమనుకొని దాన్ని ఆపాలని కమ్యూనిష్టు రష్యా ఎంతగా ప్రయత్నించిందో, ఎంతమందిని హింసించి చంపిందో మన కాలంలోని చరిత్రనే సాక్షంగా ఉన్నది. కాని మనుషుల వలన పుట్టిన మార్క్సు - మావో - లెనినిజం మట్టి కొట్టుకొనిపోయి క్రైస్తవ్యం దానిని అధిగమించింది. అదే చైనా దేశంలో కూడా మత ప్రచారం చేసినారని నేరం మోపి ఎంతో మంది దైవసేవకులను, దేవుని పిల్లలను చంపినా క్రీస్తు రాజ్యాన్ని ఆపలేకపోయింది. అలాగే అరబ్బు దేశాలలో (**UAE**) చర్చిలు వెలసి, ప్రార్థన చేసుకోవటానికి మార్గము తెరువబడింది. ఆఖరికి అన్ని మతాలకన్నా కరడుగట్టిన ఇస్లాం మతానికి కేంద్ర స్థలమైన సౌదీ అరేబియాల్లోను, ఇస్లాం దేశంగా ప్రకటించుకొన్న పాకిస్థాన్‌లోను అన్నింటిలోనూ దేవుని రాజ్యం / క్రీస్తు మార్గంనకు బాటలు తెరువబడ్డాయి. గత చరిత్ర నుండే కాక నడుస్తున్న చరిత్రను చూసైనా ఈ మనువాదులు తమ అల్లరి మానకపోతే ఆనాటి యూదా మతం అంతరించి పోయినట్లే, వీరి మతం కూడా త్వరలో అంతరించక తప్పదని, చాలా మంది మేధావులు చెబుతున్నది సత్యమై తీరుతుంది.

బలవంతపు మత మార్పిడులు కాదు గదా! బలవంతంగా మనిషి మనస్సును గూడా మార్చకూడదని దేవుడే నిర్ణయించాడు గనుక, యేసుక్రీస్తు గాని, ఆయన శిష్యులు గాని నేటికి క్రీస్తు నిజమైన శిష్యులుగాని ఎవరిని బలవంతం చేయడం లేదు. అందుకే నిజమైన విశ్వాసిగా, బైబిల్‌లోని సంగతులన్నింటిని అర్థం చేసుకొని సర్వలోకానికి క్రీస్తు మార్గాన్ని ప్రకటిస్తున్న నేను కూడా బలవంతపు మత మార్పిడిని నిషేదించాలని మనసా వాచా ఖర్మన అనగా త్రికరణశుద్ధిగా కోరుకొనుచున్నాను. యేసుక్రీస్తుకు మతమన్నా, మతాధికారులన్నా చాలా కోపం (మత్తయి 22:15) గనుక. ఎందుకంటే ఇది దేవుని చిత్తం గనుక. ఈనాడు విదేశి డబ్బు కాశపడి, సుఖ భోగాలకు అలవాటు పడి, ఆశలు చూపించి, తమ బ్రతుకు దెరువు కోసం బైబిల్‌ను పట్టిన దొంగ

బోధకులు, సువార్తికులవలననే ఈ పరిస్థితి దాపురించిందేమో. ఇప్పటికి కొన్ని సంఘాలలో వారికే సహాయం కోసం, హాస్టళ్ళు, స్కూల్‌లలో సీటు కోసం, రోగాల నయం కోసం, ఆస్తుల రక్షణ, సంపాదన కోసం క్రైస్తవులుగా మారిన వారున్నారు. సుఖాల కోసంవారు ఇష్టపడి మారినా వారి వలన క్రీస్తుకు, దేవునికి ఏమాత్రం ఉపయోగముండదు కాని నష్టమే.

ఎందుకంటే అంతకంటే శరీర సంబంధమైన మంచి మేలు దొరికితే లేదా బలవంతపెట్టి అధికారబలం, అంగబలం ప్రయోగిస్తే మళ్ళీ వారొచ్చిన మతంలోనికి (అమ్మఒడి పేరుతో) అవలీలగా తిరిగి మారిపోగలరు. ఆశ చూపినా, భయపెట్టినా, బలవంతం చేసినా అది బలవంతపు మతమార్పిడి కిందనే లెఖ్ఖ గనుక వీటిని తప్పనిసరిగా నిషేదించాలి.

ఇప్పటికే ముస్లిం మతోన్మాదులు బైబిల్‌లో తప్పులున్నాయి, వేదాల్లో తప్పులున్నాయి. మా మతం మాత్రమే కరెక్టు మా ఖురాన్ గ్రంథమే చివరి దైవ గ్రంథమని, మా మహమ్మద్ గారే ఆదరణకర్తయైన సత్య స్వరూపియైన పరిశుద్ధాత్ముడని బైబిల్‌లోని వాక్యాలనే వక్రీకరిస్తూ టి.వి.ల ద్వారా, కరపత్రాలు, పుస్తకాల ద్వారా క్రైస్తవులను, హిందువులను తమ మతంలోనికి మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ బలవంతపు మతమార్పిడిని, బోధలను ముందుగా నిషేదించాలి. అలాగే బలవంతంగా మతం మారుస్తున్నారని క్రైస్తవుల మీద నింద వేసి వారు అధికారములో ఉన్న రాష్ట్రాలలో ఈ చట్టాన్ని తేగలిగారు. అది ఓ రకంగా దేవునికి, క్రీస్తుకు మాత్రమే ఉపయోగపడుతుంది. నిజంగా మారుమనస్సు పొంది ఇష్టపడి క్రైస్తవ్యంలోనికి వచ్చే వారిని ఎవరూ ఆపడం లేదు కదా! దొంగ బోధకుల ఆటను కట్టించే క్రైస్తవ బోధకుల పనిని హైందవ సోదరులే చేయడం హర్షింపదగినదే. హిందూ దేవాలయాల పరిసరప్రాంతాలలో అన్యమత ప్రచారాన్ని నిషేదించాలనే వారి కోరిక సహితం న్యాయ సమ్మతమైనదే.

బైబిల్‌లోని క్రీస్తు వేదాలలోని తప్పులు వెదకమని గాని, వేదాలలోనో, ఖురాన్‌లో ఉన్న క్రీస్తును ప్రకటింపమని గాని ఏనాడు చెప్పలేదు. అని మరీమరీ చెప్పుచున్నాను అయినా సువార్త చెప్పడానికి ఊళ్లో ఎంతో స్వేచ్ఛ ఉండగా, హిందూ దేవాలయాలకెళ్ళి చెప్పి క్రీస్తును అవమానపర్చే వారికి తగిన శాస్తి జరుగాల్సిందే. ప్రచారాన్ని ఆపగలిగారే గాని మనసులో ప్రార్థనను ఆపగలరా? మనుషులు కట్టిన గుడిలోనికే కాదు తాను కట్టిన గుడియైన మనిషి గుండె గుడిలోనికి తన తనకుమారున్ని ఎలా ప్రతిష్ఠించాలో దేవునికి బాగా తెలుసు. క్రైస్తవులమని చెప్పుకొనెవారు .....ఓవర్ యాక్షన్ అనగా అతి తెలివి ప్రదర్శించవద్దు. వ్యతిరేకత ఉన్న దగ్గర ప్రకటించి వ్యతిరేకత తెచ్చుకోవద్దు. పాతనిబంధనలో దేవుడు తన పరిశుద్ధ పర్వతాన్ని దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులు యాజకులు, పెద్దలు మాత్రమే సమీపించాలి గాని మామూలుగా ఇశ్రాయేలీయులే సమీపంపరాదనే బైబిల్‌లో ఉన్న నియమాన్నే ఇశ్రాయేలీయుల వారసులైన ఆర్యులు, వారి వారసులైన హిందూ మత సోదరుల కోరికను తప్పక గౌరవించాలి (నిర్గమ. 24వ అధ్యాయం).

ఇతరుల విశ్వాసాన్ని విమర్శించే ముందు క్రైస్తవుల విశ్వాసం సరియైందో కాదో మిమ్మును మీరే పరీక్షించుకోమన్నాడు క్రీస్తు (1కొరింథీ 13:5). యేసే దేవుడని వీళ్ళు ప్రకటిస్తున్న అవిశ్వాసులవలనకూడా అన్యుల వలన (హిందువులు - ముస్లింలు) క్రీస్తు మార్గానికి చాలా నష్టం వాటిల్లుచున్నది. ముక్కోటి (3కోట్లు) దేవతలు దేవుళ్ళ వల్లనే సతమతమవుతున్న మాకు మరో కొత్త దేవుడు అదీ విదేశీ దేవుడు వచ్చాడని గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారు. అలాగే యేసు దేవుని కుమారుడంటే నమ్మలేని ముస్లింలు, యేసే దేవుడనే సరికి వారు కూడా క్రైస్తవుల మీదకు కాలుదువ్వుతున్నారు. బైబిల్‌లో దేవుని ఆత్మచేత వ్రాయబడిన సువార్తకు ఖురాన్, వేదాలలో వ్రాయబడిన క్రీస్తును గూర్చిన సంగతులకు చాలా తేడా ఉంది. అసలు ఆ గ్రంథాల పేర్లు గాని, వారి దేవతలు, దేవుళ్ళ పేరు గాని

క్రైస్తవులు అస్సలు ఎత్తకూడదు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఎందుకు నమ్మాలో ఎదుటి వారికి అర్థమయ్యేటట్లు వివరించి వదిలివేయాలి. బైబిల్‌లో ఏముందో పూర్తిగా తెలుసుకొని ప్రకటించాలే గాని వేదాలను విమర్శింపకూడదు. కొందరు బోధక మూర్ఖులు వేదాలను విమర్శించడానికి పూనుకుంటున్నారు గనుకనే వారి తప్పును భరించలేక, ఒప్పుకోలేక బలవంతపు మత మార్పిడని, అన్యమత ప్రచారాలని అల్లరి చేస్తున్నారు. బైబిల్‌లో తప్పులు లేకున్నా దాన్ని తప్పుగా అర్థం చేసుకొని తప్పుడు విశ్వాసంలో ఉన్నారని విమర్శిస్తే క్రైస్తవులు తమ తప్పును ఒప్పుకొనే స్థితిలో ఉన్నారా? చెప్పండి. తమ తప్పును కప్పిపుచ్చుకోవటానికి ఎదుటి వారి మీద ఎదురు దాడి చేయడమే మానవ నైజం అని ప్రతి మనిషి గ్రహించి తీరాలి ఇది దేవుని చిత్తానికి, బైబిల్‌కు వ్యతిరేకం గనుక ఎవరిని విమర్శింపకూడదు.

ఈ మధ్యనే ఓ అపరిపూర్ణానంద స్వామి గారు మనుషులందరూ తల్లి కడుపులో ఉన్నపుడే హిందువుగా మరియు కులపరంగా దేవుడే నిశ్చయిస్తాడని అవాకులు, చవాకులు పలికాడు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి మాటలను చెబుతూ బలవంతంగా తమ మతంలోనే అందరూ ఉండి తీరాలని పలికే వారినోరు మూయాలి. ఇలాంటి మాటలను నిషేదించాలి ఎందుకంటే ఇది వ్యక్తి స్వేచ్ఛను హరిస్తుంది. నియంతృత్వ పాలనలోనో, రాజరికపు పాలనలో ఇది చెల్లుతుంది గాని ప్రజాస్వామ్య దేశంలో చెల్లదు. ప్రపంచ ప్రజల పాపవిముక్తి కోసం దేవుడేర్పాటు చేసిన తన రాజ్యంలో ఎలాంటి బలవంతం లేదు. క్రైస్తవుడికి పుట్టిన వాడు క్రైస్తవుడై తీరాలనే ఆజ్ఞలు బైబిల్‌లో లేవు. క్రైస్తవ్యం వంశ పారం పర్యం కానే కాదు. నేను పాపినని ఒప్పుకొని మారుమనస్సు పొంది క్రీస్తు యేసులోనికి బాప్తిస్మం పొందినవాడే క్రైస్తవుడు. దేవుడు మనిషికి తనలాంటి స్వాతంత్ర్యము ఇచ్చాడు గనుకనే అనేకమంది క్రైస్తవుల పిల్లలు నాస్తికులుగా, నక్సలైట్లుగా మారిన సందర్భాలున్నాయి గదా!

యూదుడికి పుట్టిన వాడు యూదుడేనని వారికి 8వ దినమునే సున్నతి చేసి బలవంతంగా యూదుడుగా ఉండాలనే ఆజ్ఞను నూతన నిబంధనలో దేవుడే నిషేదించాడు. పాత నిబంధనలో కేవలము ఇశ్రాయేలుకిచ్చిన విధి రూపకముగల ధర్మశాస్త్రమును దేవుడే క్రీస్తు ద్వారా కొట్టివేసాడు (ఎఫెసి 2:11-16). ఆనాటి అజ్ఞానకాలమునకిచ్చిన ఆజ్ఞలను చూపించి నేడు చాలామంది దైవరాజ్య వ్యతిరేకులు క్రైస్తవుల దేవుడు దుర్మార్గుడు, బైబిల్‌ను నిషేదించాలనే అజ్ఞానపు మాటలు కూడా మాట్లాడుతున్నారు.

ఎప్పుడో అనాగరిక కాలంలో వ్రాసిన మనుధర్మశాస్త్రాలను, పుక్కిట పురాణాలుగా చెప్పబడిన వాటిని ఈ శాస్త్ర సాంకేతిక రంగంలో ఎదుగుతున్న సర్వ మానవాళికి ఇష్టానుగుణంగా మార్పులు చేర్పులు చేయడం లేదు గనుకనే హిందూమతం నుండి వలసలు కొనసాగుతున్నాయనే నిజాన్ని గ్రహించడం లేదు నేటి అతివాద హిందూ సోదరులు. అందరిని అన్నివేళలా బలవంతంగానో, భయపెట్టో, ఆశచూపించో ఎల్లకాలం తమ మతంలో ఉంచలేమనే పచ్చి నిజాన్ని ప్రతి మతం ఎంత త్వరగా గ్రహిస్తే ఈ దేశానికే కాదు, ప్రపంచానికే మేలు చేసిన వారమవుతారు. లేకపోతే మతం మత్తులో మారణకాండ జరుగుతూ సమాజం స్మశానంగా మారిపోతూనే ఉంటుంది. దేవుని స్వరూపంలో భూమిమీదకొచ్చిన జీవాత్మ, పరమాత్మ సన్నిధికి చేరాలంటే సర్వమానవ సౌభ్రాతృత్వమే దిక్కు. అంతం లేని ఆత్మను నిత్యనాశనానికి నడిపించక నిత్యత్వంలోనికి నడిపించుకొన్నవారే నిజమైన దేవుని స్వరూపాలు.

పాఠశాల అనే దేవాలయంలో ప్రతిరోజు భారతదేశం నా మాతృభూమి భారతీయులందరు నా సోదరులే అని ప్రతిజ్ఞచేసి, బయటకు రాగానే వీడు నా ఊరు వాడేనా, నాకులంవాడేనా, నామతం వాడేనా, నా ప్రాంతం వాడేనా, నా భాష వాడేనా అనే అన్యాయపు ఆలోచనలు మానేసి సాటి మనిషిని మనిషిగా

ప్రేమించే ప్రేమ సామ్రాజ్యంగా, నిజమైన దేవాలయంగా ఈ దేశాన్ని ప్రపంచదేశాల ముందు నిలబెడుదాం. కులం కుళ్ళులోపడి, మతంమత్తులో మునిగి ధనం చేసే ధగాను తెలుసుకొని మనిషి అనే వాడు మాయ అని గ్రహించి సర్వమానవాళికి దేవుడే దిక్కు అని నమ్మి ఆయన ఉన్న దిక్కున ప్రయాణం సాగిద్దాం. ఇంకా ఆలోచించి గ్రహించకపోతే తిరుపతి కొండపైన ఉన్న గుడిలో కళ్ళు మూసుకొని యేసుప్రభువు ద్వారా అందరికి తండ్రియైన దేవున్ని ప్రార్థించడం (మనసులో) ఎలా ఆపలేమో, చర్చిలో కూర్చుని వెంకటేశ్వరున్ని ప్రార్థించడం కూడా ఆపలేమని మతంమత్తులో ఉన్నవారు గ్రహించాలి. అలాగే మసీదులో కూర్చుని యేసు క్రీస్తు దేవుని కుమారుడని నమ్మి పరలోకపు దేవున్ని ప్రార్థించడం కూడా ఏ చట్టం, తుపాకీ ఆపలేదని అర్థం చేసుకోవాలి.

ఇంకా ఒక మనిషిని బలవంతంగానో, భయపెట్టో, ఆశచూపించో మతం మార్చడం (మనసునేలాగు మార్చలేరు) సాధ్యమని నమ్ముతున్నారా? అయితే అలాంటి అక్రమ కార్యాలను అర్జెంటుగా నిషేధించి తీరాలి. అసలు మతాన్నే నిషేదించాలి. అభం-శుభం తెలియని పిల్లలతో పాఠశాల అప్లికేషన్‌లో కూడా ఈ మత ప్రస్తావన అసలు తీసేయాలి. కులానికి రిజర్వేషన్లు ఉన్నంతకాలమే కులం అనేది అడుగాలి, ఆ తర్వాత జాతీయత (నేష్నాలిటీ) మాత్రమే అన్ని సర్టిఫికెట్‌లలో ఉండేటట్లు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మతాలు మనిషి మతి నుండి పుట్టాయి గనుక మనుషులు వాటిని నిషేదించటం చాలా సుళువు. ఆ పని ప్రభుత్వాలు పూర్తిగా చేయలేవు.

# మనిషి కాపాడుకోవాల్సింది మతాన్నా? ధర్మాన్నా?!

మానవ మనుగడ కోసమే, మానవాళిని కాపాడడానికే మతం అవసరమని ఒకనాడు నమ్మిన మనిషి మతాన్ని సృష్టిస్తే, ఇప్పుడు ఆ మతాన్నే మనిషి కాపాడాల్సిన దుస్థితి ఏర్పడింది. నాగరికత ప్రారంభమవుతున్న దశలో నల్గురు కల్సి సంఘ జీవనం చేయడానికి ఒక తెలివైన వాడి మతి నుండి పుట్టినదే మతం. నాగరికత అభివృద్ధి చెందిన నేటి కాలంలో ఆనాటి అనాగరిక మతాన్ని సంస్కరించడం మానేసి దానిని కాపాడుకోవాలనే పిలుపునిస్తున్నారు కొందరు ఊరికే తిని తిరగడానికి అలవాటు పడ్డవారు. సోషల్ పోలీసింగ్ లేదా మోరల్ పోలీసింగ్ పేరుతో అమాయకులైన అనేకులను బెదిరిస్తూ, బలప్రయోగం చేస్తూ, బలవంతంగా ఆనాటి భయంకరమైన మతానికి బానిసలుగా ఉండమని ఆదేశిస్తున్నారు. సంస్కృతి - సాంప్రదాయ రక్షణ అంటే ప్రేమికులను కొట్టి పెండ్లి చేయడమనుకుంటున్నారే గాని, కట్టే బట్టలు, తినే తిండి, ఆడే ఆటలు ఇలా ఎన్నో వస్తాయి. బొట్టు కాపాడుకోవచ్చునేమో కాని బట్టలు (జీన్స్ - టీషర్ట్స్) తమ పిల్లల చేత మాన్పించి లంగా ఓణీ వేయించి ఈ ప్రాంత సాంప్రదాయం కాపాడగలరా? మతానికి, ధర్మానికి ఉన్న తేడా తెలియకుండా మసిపూసి మారేడుకాయను చేస్తున్నారు. తెలివిగా వేదాలలో ఉన్న ఆర్యోక్తిని, దాని పరమార్థాన్ని గ్రహించక తమ స్వార్థం కోసం తప్పుగా వాడుకొంటున్నారు. అదేమంటే...

### "ధర్మో రక్షతి రక్షితః"

దీని అర్థం ఏమిటంటే ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది అన్నమాట. ఇది నాటి వేదకాలంనుండే వాడుకలో ఉన్నట్లుగా చూడగలం. అయితే దీని అర్థాన్ని ఈనాటికి రక్షించుకోవాలని కంకణం కట్టుకొన్న మతోన్మాదులు లేదా మత తీవ్రవాదులు దీనిని కేవలం హిందూ ధర్మాన్ని లేదా

హిందూ మతాన్ని మాత్రమే రక్షించాలనే అర్థం తీసుకొస్తున్నారు. ధర్మం వేరు, మతం వేరు అనగా ఇది చాలా సూక్ష్మమైన తేడాతో ఉంటుంది గాని దాని పరిణామం ఎన్నో ఘోరాలను చేయిస్తుంది. లోతుగా ఆలోచించి గ్రహించ గలిగితేనే దాని రుచిని తెలుసుకోగలము. ధర్మం ప్రతి మనిషి విధిగా నెరవేర్చవలసిన కర్తవ్యం అది మనిషిని సృష్టించిన దేవుడు నియమించినది. అది ప్రతి మనిషికి ఎవరు చెప్పకపోయినా తన అంతరాత్మ బోధన ద్వారా తెలుస్తుంది. అదే మతమైతే కొందరు మనుషులు కల్పి అందరికీ ఆమోదయోగ్యమైన కట్టడలను, నియమాలతో, ఆచారాలతో కూడినది. ఆ నాటి కాలమాన పరిస్థితులకు ఆధారం చేసుకొని నియమించుకొన్నది. ధర్మమైతే ప్రపంచ ప్రజలందరికి పనికొచ్చేదిగా ఉండాలి. ఎందుకంటే మనుషులంతా ఒక్కటే, ప్రపంచ ప్రజలందరికి దేవుడు ఒక్కడే గనుక అందరి ధర్మము ఒక్కటిగా ఉండి అన్ని కాలాలకు పనికొచ్చేదిగా ఉండి తీరాలి. అయితే ఈ సూక్తి లేదా ఆర్యోక్తిలో హిందూ ధర్మం అనిగాని హిందూ మతం అనిగాని ఎంతమాత్రం లేదు. కావాలంటే మరోసారి, మరోసారి చదివి జాగ్రత్తగా ఆలోచించండి. మనిషిని రక్షించేది అతని గుణం లేదా ధర్మం అని మాత్రమే మనందరికి తెలిసిన పచ్చినిజం.

తన కోపమే తన శత్రువు, తన శాంతమే తనకు రక్ష అనే సూక్తిని జ్ఞాపకం చేసుకుందాం. ఇది సర్వ మానవాళిని రక్షించే సూక్తి అయితే అది తప్పకుండా మానవ ధర్మాన్ని అనగా మానవత్వాన్ని రక్షించేదిగానే చెప్పారని తప్పకుండా అర్థం చేసుకొని తీరాలి. ఒకవేళ మతాన్ని మాత్రమే రక్షిస్తే అది మానవాళిని రక్షిస్తుందనే అర్థం తీసుకుంటే నేటి మానవాళిలోని అనేకులు మతం అనేది ఓ మత్తు పదార్థం అనేవారు కాదు. మతాన్ని మార్చుకొనేవాడు కాదు. నాటి నుండి నేటి వరకు జరుగుతున్న యుద్ధాలు, మారణకాండ, హత్యలు, మానభంగాలు, గృహ దహనాలు ఈ మతం పేరుననే జరుగుతున్నాయి. గనుక ఈ సూక్తి

మతాన్ని రక్షించడమనేది ఎంతమాత్రం కాదని విజ్ఞులు ఇట్టే గ్రహించగలరు. ఇది ఆర్యుల కాలంలోనిదైనా, వేదాలలో ఉన్నా అది నేటికి సజీవంగా ఉండాలనే ఆశతో, ఆశయంతో వ్రాసినదే అయితే దేశంలోను, ప్రపంచంలోను ఉన్న సర్వమానవాళికి, సర్వవేళలో, అన్ని సందర్భాలకు సరిపోయేదిగా ఉన్నదే అయితే ఇది తప్పనిసరిగా మనిషిని రక్షించే మానవధర్మానికి, మానవత్వానికి సంబంధించినదే అయి ఉండాలి.

ఎందుకంటే నేటి హైటెక్ యుగంలోని ఆధునిక శాస్త్రం మానవులను కాపాడేది మతం కాదని, మానవుడు తప్పనిసరిగా కాపాడాల్సినది ఈ ప్రకృతిని అందులోని జీవరాశులను కాపాడడమే మానవాళి ప్రథమ కర్తవ్యం లేదా ధర్మం అని రుజువులతో సహా చూపిస్తుంది. అప్పుడే ప్రకృతి ఒడిలో పది కాలాలపాటు హాయిగా ఆదమరచి నిద్రపోతామని, ప్రకృతి (పంచభూతాలు అందులోని సమస్తము) ఉన్నదే మనలను రక్షించడానికని శాస్త్రవేత్తలు గొంతెత్తి అరుస్తున్నారు అనగా దైవ గ్రంథము భాషలో ప్రవచిస్తున్నారని అర్థం. ఈ రోజు ప్రపంచ మేధావులందరూ, పర్యావరణ వేత్తలందరూ ఈ ప్రకృతిలోని సకల చరాచర జీవరాశులను కాపాడమని ఎలుగెత్తి అరుస్తున్నారు. ఎందుకంటే వాటిని బట్టే మానవ మనుగడ సాధ్యమంటున్నారు. అంటే నాటి నుండి కూడా మానవుడు కాపాడవలసినది లేదా తన ధర్మంగా నిర్వర్తించవలసినది ప్రకృతిని అందులోని జీవరాశులను కాపాడడమే మానవ ధర్మం అని నాటి ఆర్యులు కూడా ఘోషించారన్నమాట. అలా కాదంటే వారు (ఆర్యులు) జ్ఞానులు కాక అజ్ఞానులని అర్థం చేసుకోవాలి. అనగా కేవలం హిందూ ధర్మం లేదా మతాన్ని రక్షించమని, ఆ మతం సర్వమానవాళిని (ఈనాటి భారతదేశంలోని వారినే కాపాడలేకపోయిన మతం) రక్షించుతాదని చెప్పటం అభూత కల్పన మాత్రమే అవుతుంది కదా!

ఈ మధ్య ఎలక్ట్రానిక్ మీడియా మొత్తం ప్రకృతిని, అందులోంచి అంతరించిపోతున్న జీవరాశులను కాపాడమంటుంది. ప్రస్తుతం తేనెటీగలు,

పిచ్చుకలు, రాబందులు కనుమరుగైపోతున్నాయి. ఒక రాబందు కనిపిస్తే చూసి చెప్పిన వారికి రెండు (2) లక్షల రూపాయల బహుమతిని కూడా ప్రకటించారు. ఈభూమి మీద తేనెటీగలు మాయమైన 4 (నాలుగు) సం॥లకే మానవులు అంతరిస్తారని ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చాలాకాలం క్రిందటే చెప్పాడంట. సెల్ టవర్‌ల రేడియేషన్‌ల వలన పిచ్చుకలు, తేనెటీగలు చనిపోతున్నాయని, మనుషులకు వాడే 'డైక్లోఫినాక్' అనే ఇంజెక్షన్ జంతువులకు వాడడం వల్ల అవి చనిపోయాక వాటి కళేబరాలను తిన్న గద్దలు, రాబందులు చచ్చిపోతున్నాయి. ప్రకృతిలో దేవుడు సృష్టించిన ప్రతి జీవరాశి మానవునికి అవసరమని ఎప్పుడో బైబిల్‌లో ఆదికాండములోనే చెప్పాడు ఇప్పుడు మానవుని కనీస ధర్మం ప్రకృతిని కాపాడడమేనని చచ్చినట్లు ఒప్పుకొని తీరాలి. మత రక్షణకు లేదా దాన్ని కాపాడటమే మన ధర్మము అనుకొంటే ఈ దేశంలో ఎన్నో ముంబై, హైదరాబాద్ పేలుళ్ళు, సబర్మతి దహనాలు, ఒరిస్సాలోని క్రైస్తవుల దహనాలు, హైదరాబాద్ లాంటి నగరాల్లో మత కల్లోలాలు ఇంకా ఎన్నో గోద్రా దుశ్చర్యలు ఆ తర్వాత నరోడా నరహత్యలు జరిగితీరుతాయే తప్ప తగ్గవు. మత కల్లోలాలు మానవ జాతికి పట్టిన కాన్సర్ వ్యాధి లాంటిదని నరోడా నరహత్యల కేసులో తీర్పు చెప్పిన జడ్జిగారి మాటలు చాలవా? మతాన్ని కాపాడితే అది మనిషిని కాపాడటం మానేసి, కాటేసి భక్షిస్తుందని మతోన్మాదులైనవారు ఎవరైనా ఎంత త్వరగా గుర్తిస్తే అంతమేలు.

మానవుడు తన ధర్మాన్ని, కర్తవ్యాన్ని, జీవన విధానాన్ని కాపాడితేనే, కొనసాగిస్తేనే అతని ధర్మము అతనిని కలకాలం ఈ భూమి మీద క్షేమంగా ఉండనిస్తుందని అర్థం గావడం లేదా? తమ బ్రతుకుదెరువు కోసం, తమ ఉనికిని కాపాడుకోవటం కోసం, భోగలాలసను తృప్తిపరచుకోవటం కోసం కొందరు బాబాలు, సన్యాసులు, ముల్లాలు, పాస్టర్లుకూడా మత పిచ్చోళ్ళుగా మారి అనేకులను తప్పుదోవ పట్టిస్తూ మత ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. మత

బోధకులే మానవ ధర్మాన్ని సరిగా అర్ధం చేసుకోలేక పుణ్యభూమిగా పిలువబడ్డ భారతదేశాన్ని ముక్కలు చేయడానికి నాటి నుండి నేటి వరకు దేవుడిచ్చిన ప్రవచనాలకు, పెద్దలిచ్చిన ఆర్యోక్తులకు వక్రభాష్యాలు చెప్పి తమ పబ్బంగడుపుకుంటున్నారు.

ఈ తప్పుడు బాష్యాల వలన, తప్పుడు బోధలవలన మనుష్యులలో అసమానతలు సృష్టించడం వలననే వాటి నుండి నేటి వరకు హిందూ మతంలో నుండి ఎన్నో మతాలు పుట్టుకొచ్చాయి, ఇంకా పుడుతూనే ఉంటాయి. ఎంతో మంది వేరే మతాలనబడిన మార్గాలలోనికి, ధర్మాలలోనికి వలస వెళ్ళారు, వెళుతున్నారు, ఇంకా వెళుతారుగూడ. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సామాజిక శాస్త్రవేత్త శ్రీ కంచె ఐలయ్య గారు తమ పుస్తకంలో అన్నట్లు నాటి రాతి యుగాల నాటి మతం మారకపోతే అది త్వరలోనే కూకటి వేళ్ళతో సహా పెళ్ళగింపబడుతుంది. అందుకే నేను కూడా అంటున్నాను మతాన్ని కాక మానవత్వాన్ని కాపాడండి. ప్రతి మనిషి ఇతరులకు హాని కలిగించనంతకాలం అతని స్వేచ్ఛను అడ్డగించకూడదు. సాధ్యమైనంత వరకు సాటి మనిషిని ప్రేమించండి. ప్రేమ అనగానే కామ దృష్టితో కాదు సుమా. ప్రేమంటే ఇతరులను రక్షించడం సుమీ (2యోహాను 3:16) ఇదే మానవధర్మం. అదేమిమ్ములను రక్షిస్తుంది. ఇదే ధర్మోరక్షతి రక్షితః అనే శ్లోకం వెనుకాల ఉన్న అర్ధము - పరమార్ధము సుమా! ఈ విషయంలో పరిశుద్ధ గ్రంథము లేక దేవుని వాక్యము మరియు మనుషులందరి జీవగ్రంథమైన బైబిల్‌లో ఏముందో చూద్దాం.

# మనిషి ధర్మం

మానవ ధర్మాన్ని గూర్చి ప్రారంభ మానవునితోనే సర్వేశ్వరుడు, సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు, పరమాత్ముడు, సకల చరాచర ప్రకృతిని సృష్టించి దాని క్రమం తప్పకుండా నడిపిస్తున్న దేవాది దేవుడు, అందరి తండ్రియై అందరిలోను అంతటా వ్యాపించి ఉన్న ఆ మహా దేవుని దేవోక్తులను ఒకసారి పరిశీలించి చదువుకొని ఆలోచిద్దాం. అన్యమతమనో, మ్లేచ్ఛ మతమనో మానవ మతి నుండి పుట్టిన అన్ని మతాల్లాంటిదేనని అన్యదా బావించక ఒకసారి చదవమని కోరుతున్నాను. మానవున్ని తన స్వరూపంలో జీవాత్మగా, జీవుడిగా దేవుడు పుట్టించుకోక మునుపే సకల చరాచర ప్రకృతి పుట్టిందని, అందులోని సమస్త జలచరాలు, పక్షులు, పురుగులు, చెట్లు అన్ని మనిషికి అత్యవసరమని అవసరమని వెలుగునిచ్చుటకు సూర్యున్ని, రాత్రినేలుటకు చంద్రున్ని కలుగజేసిన తర్వాత చివరగా మనిషిని కన్నాడని బైబిల్‌లోని ఆదికాండములోని 1వ అధ్యాయంలో వ్రాయబడి ఉన్నది. మనిషి పుట్టిన తర్వాత అతనికి దేవుడిచ్చిన మొట్టమొదటి ఆజ్ఞను ఆలోచిస్తే అది నేటికి సజీవంగా, ఏ శాస్త్రానికైనా అతీతంగా కనబడక తప్పదు. ఇదే సర్వమానవాళి ఎన్నియుగాలకైనా ముందుగా, తప్పనిసరిగా ఆచరించవలసిన ధర్మం అని చెప్పక తప్పదు.

“దేవుడు వారిని ఆశీర్వదించెను, ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి. సముద్రపు చేపలను ఆకాశ పక్షులను, భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని వారితో చెప్పెను. దేవుడు - ఇదిగో భూమి మీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును, విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను. అవి మీ కాహారమగును..’ (ఆది. 1:26-31,6:13-22; 7:14-16).

ప్రారంభ మానవుడు మొదలుకొని అతనిలోనుండి పుట్టిన ప్రతి జాతి మనుష్యుడు (అపొ.కా. 17:26) పాఠించవలసిన అతి ప్రాముఖ్యమైన ధర్మమేదనగా భూమిమీదనున్న సమస్త జీవరాశులను బ్రతికించి వాటి మీద అధికారం (భూమి, పంచభూతముల తో సహా) చేయుమని సమస్త జీవిని ఏలమని అనగా పరిపాలించమని, కాపాడమని లేదా రక్షించమని ఆజ్ఞాపిస్తూ ఆశీర్వదించాడు. అందుకే నేటికీ మనిషి పంచభూతాలను అధిగమించగలిగాడు కాని ఆ క్రమంలో జీవరాశులను ఏలటం మరచిపోయాడు గనుకనే ఇప్పుడు తన ఉనికికే ప్రమాదమొచ్చేసరికి మళ్ళీ తన ధర్మాన్ని జ్ఞాపకం చేసుకొని అంతరించి పోతున్న జీవరాశులను రక్షించడానికి, పునరుత్పత్తి చేయించడానికి పూనుకున్నాడు. ఇది కూడా కొందరు శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు, జంతు, పక్షుల ప్రేమికులు మాత్రమే చేస్తున్నారు. అసలు దేవుడున్నాడని నమ్మి దేవుని పేరిట మతాలు సృష్టించిన భక్తులు చేయడంలేదు. దేవుడు జల ప్రజళయంలో కూడా సమస్త జీవరాశులలో ఆడ - మగ వానిని బ్రతికించి, వాటిని బ్రతికించమని (ఆదికాండం 6:19,20) బైబిల్‌లో స్పష్టంగా చెప్పాడు. కాబట్టి వాటిని నేటి శాస్త్రం చెబితే కదిలారే గాని దేవుడు చెబితే మతమనే ముద్ర వేశారు. ఏనాటికైనా మనిషికి దేవుని జ్ఞానం, మార్గమే గతి అని గుర్తుంచుకోండి. ఇక్కడ ఇంకో సంగతి కూడా చెప్పాడు మానవుడు ఎప్పటికైనా తినాల్సింది వృక్షాలను, పండ్లను, ఆయన అనగా శాఖారమే అతనికి మంచిదని బైబిల్ ద్వారా ఆనాడే హెచ్చరించాడు. ఆ తర్వాత కాలంలో జంతు రక్తానికి అలవాటుపడ్డ మనిషి మృగంగా, మారి, మతం మత్తులో క్షుద్ర శక్తుల స్వాధీనం అనే మాయలోనికి పడి మనిషి రక్తాన్ని కూడా రుచి చూడటం మొదలెట్టాడు. జంతువుల మాంసానికి అలవాటుపడి మనిషిని తన పాప విమోచన కోసం జంతువుల బలినివ్వమని దేవుడు కోరితే మతపిచ్చిలో, ధనాశతో మానవాళినే బలివ్వటానికి అలవాటుపడ్డాడు.

ఆ తర్వాత కాలంలో ఇంకా చెడిపోయిన ఇశ్రాయేలీయులను తిరిగి తన మార్గములో నడిపించడానికి వారి ధర్మాన్ని ఆచరించడానికి మోషే గారి ద్వారా 10 ఆజ్ఞలనిచ్చి వీటిని పాటించినపుడు మాత్రమే మీకు మీ దేశంలో మనుగడ అని చెప్పాడు. అయినా వారు తమ ధర్మశాస్త్రాన్ని మరచి తమ మతి నుండి పుట్టిన స్వనీతిలో (రోమా 10:1-3) అనగా మతం మత్తులో మునిగి పోయారు. వారితో పాటు సర్వమానవాళిని మతం మత్తులో మునిగి, నశించి నాశనమవుతున్న వారికి మార్గము చూపడానికి దేవుడు తన ప్రియ కుమారుడైన యేసు ద్వారా వారు నెరవేర్చవలసిన ధర్మాన్ని రెండు ఆజ్ఞలలోనికి మార్చాడు. అనగా 10 ఆజ్ఞలను కుదించి అప్పటికి ఆచరణయోగ్యమైన వాటిగా మార్చి ఇచ్చాడు. చూశారా దేవుడే మానవజాతి మార్పు చెందుతున్న కొలది, అనగా నాగరికత పెరుగుతున్న కాలాన్ని, మనుషుల మస్తత్వాన్ని బట్టి తన మతి నుండి పుట్టిన ఆజ్ఞలనే సంస్కరించాడు. అందుకే ఇశ్రాయేలీయులకిచ్చిన పాత ధర్మశాస్త్రాన్ని దేవుడే క్రీస్తు కాలంలో నిషేదించాడు. ఎందుకంటే వారి మార్గాన్ని యూదా మతంగా మార్చేశారు గనుక. యూదులకు పుట్టిన వారిని బలవంతంగా యూదామతంలోనే బంధించే బలవంతపు నిబంధన లేక ఆచారమైన సున్నతిని కూడా నిషేధించి ఇష్టమైన వారే మారుమనస్సు పొంది ఇష్టపూర్వకంగా బాప్తిస్మము తీసుకొమ్మన్నాడు. క్రీస్తు సిలువ వేయబడక ముందు మానవులకు ధర్మాన్ని బోధించిన పాత ధర్మశాస్త్రాన్ని 2(రెండు) ఆజ్ఞలకు సవరించాడు వాటిని చూద్దాం.

‘‘వారిలో ఒక ధర్మశాస్త్రోపదేశకుడు ఆయనను (క్రీస్తును) శోధించుచూ బోధకుడా ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను. అందుకాయన నీ పూర్ణ హృదయంతో, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును (అందరికి అనగా నాకు కూడా తండ్రియైన దేవున్ని అని అర్ధం) ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియూ మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే.

ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని అతనితో చెప్పెను'' (మత్తయి 22:35-40)

ఆనాటి మనుషుల ధర్మాన్ని గూర్చి చెబుతూ సర్వశక్తిమంతుడైన దేవునిని మాత్రమే ఆరాధించాలి, ప్రేమించాలి లేదా పూజించాలి అని అన్నాడు. అనగా మనిషి ప్రతిక్షణం తన గుండె గుడిలో దేవునిని గూర్చి ఆలోచిస్తూ ఆయన బ్రతకమన్న జీవన విధానంలో (ధర్మంలో) బ్రతికి దేవుడిగా మారమన్నాడనేదే దాని భావన. అపుడే సాటి మనిషిలోని దైవత్వాన్ని లేదా దేవుని స్వరూపాన్ని గుర్తించి అతనిని తనతో సమానంగా చూసుకోమన్నాడు అంటే తనను తాను ప్రేమించుకొన్నట్లు తన పొరుగు వాడిని ప్రేమించమన్నాడు. ఇందులో జాతి, మత, కుల, భాషా, ప్రాంతీయ బేధాలుండకూడదు. ఇది ఆనాడు ఇశ్రాయేలీయులలోని వారు క్రైస్తవులుగా మారడానికి కావాల్సిన ధర్మశాస్త్రపు ఆజ్ఞలు. ఇప్పటికీ ఈ మతం మందిరానికే ప్రాధాన్యతనిచ్చి దేవుని ఆలయమైన మనిషి దేహాన్ని చంపేస్తున్నారు. ఇరుకు రోడ్లలో పెరుగుతున్న వాహనాల వల్ల అడ్డమొస్తున్న మనుషులు కట్టిన మందిరాల వల్ల ఎంతో మంది చనిపోతున్నా, మతం దాన్ని పట్టించుకోని భయంకర పరిస్థితులున్న దేశం ప్రగతి పథం వైపు ఎలా వెళ్తుంది.

అయితే అలా ఆనాటి నుండి నేటి వరకు దేవునివైపు మారిన వారు ఇశ్రాయేలీయులు, క్రైస్తవులు మళ్ళీ లోక మాయలోపడి మతం మత్తు వదలక క్రైస్తవ్యాన్ని ఓ మతంలాగా లోకానికి చూపెడుతారని తెలిసిన దేవుడు ఇక సర్వలోకంలో క్రీస్తు మార్గంలోనికి ష్టపడి వచ్చిన వారు పాటించవలసిన ఏకైక ధర్మాన్ని ఇచ్చాడు. ఇది సిలువ వేయబడిన క్రీస్తు బోధ సుమా! మరియు అన్ని కాలాలలో, అన్ని దేశాలలో, అన్ని సందర్భాలలో అందరి మన్ననలను పొందే అద్భుతమైన మానవ ధర్మం లేదా మానవకోటి విధి. క్రింది వాక్యాలను చదివినాక ఆలోచిస్తే మీరే గ్రహించగలరు.

“సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒకమాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక క్రియలకు హేతువు చేసుకొనక ప్రేమ కలిగినవారై ఒకనినొకడు దాసులైయుండుడి. ధర్మశాస్త్రమంతయు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుచుము అను ఒక్కమాటలో సంపూర్ణమైయున్నది. అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి” (గలతీ. 5:3-15).

దేవుడు మనుషులందరిని పాపమనే దాస్యపు శృంఖలాల నుండి విడిపించి స్వతంత్రులను చేస్తే మళ్ళీ క్రీస్తు మార్గాన్ని కూడా ఆనాటి మతాధికారులు, పోప్‌లు, రోమా ప్రభుత్వాధికారులు అండగా ఉన్న రోమన్ కాథలిక్కులు మతంగా మార్చివేశారు. మతం ముసుగులో / మత్తుతో వారు చేసిన ఘోర కృత్యాలు, మత యుద్ధాలు (క్రూసేడ్‌లు), దైవ వ్యతిరేకపు పనులు చూసి అనేకులు హేతువాదులుగా, నాస్తికులుగా మారిపోయారు. అలాగే అక్కడనుండే అనగా మధ్య ప్రాశ్చాం నుండి కైబరుబారు కనుమలగుండా భరత ఖండంలోని సింధూనది పరివాహక ప్రాంతానికి వలస వచ్చిన ఆర్యులు సృష్టించినదే ఈనాటి హిందూమతం. అని భారతదేశ చరిత్ర చదివిన వారందరికి తెలుసు. ఆర్యులు కూడా కుటిలనీతితో దేవుని పేరున చేసిన యుద్ధాలను, మారణకాండను చూసిన అనేకులు, ఈ దేశంలో కూడా చార్వాకులుగా అనగా నాస్తిక, హేతువాదులుగా మారిపోయారు. ఈ కాలంలో కూడా వారి గర్వం, అధికారం, అణగ దొక్కే విధానం భరించలేకనే అనేకులు హిందూమతంలో ఉండటానికి ఇష్టపడడంలేదు. మతం పేరుతో మనిషి మీద మనిషి ఆధిక్యత ప్రదర్శించడంతోటే మనిషితోపాటు అనగా మానవత్వంతోపాటు - మతం కూడా నశించిపోవటం ప్రారంభమైందనే సంగతికి ఈ దేశ చరిత్రనే సాక్షం. మనిషిని మనిషిగా ప్రేమించి ఒకనినొకరు దాసులుగా జీవించగలిగిన ధర్మాన్ని (మత్తయి 20:20-28) పాటించినపుడే

మానవత్వానికి, మనిషికి ఈ భూమితోపాటు, పరలోకంలో కూడా మనుగడ ఉంది. మనిషి తన్నుతాను రక్షించుకోవాలంటే మళ్ళీ ఆదిమానవుడైన ఆదాముకిచ్చిన ధర్మాన్ని అనగా తనతో పాటు పంచభూతాలను కలుషితం చేయకుండా, భూమి, సముద్రంలోని జీవరాశులన్నింటిని కాపాడినపుడే మనిషి ఇంకొంతకాలము ఈ భూమి మీద బ్రతుకగలడనే దేవుని ఆజ్ఞను మరచిపోకండి.

ఈ ధర్మాన్ని మాత్రము దేవుడు లేడంటున్నవారు నేడు తూచ తప్పకుండా పాటిస్తున్నారు. ఈ మత మూర్ఖుల (హిందూ - ముస్లిం - క్రైస్తవుల) ప్రవర్తనలకు విసిగి వేసారిన వారే నేడు నాస్తిక - హేతువాదులు తప్ప మరొకరు కాదనే నిజాన్ని ఆస్తికులమని చెప్పుకుంటున్న వారు భ్రష్టులని తెలుసుకొని తీరాలి. కాలం చెల్లిన మత విశ్వాసాలను విడిచిపెట్టి కాలానుగుణమైన మానవ జీవన విధానాన్ని పాటించాలని గుర్తు చేస్తున్నారువారు. అయితే కాశీర్మరు నుండి కన్యాకుమారి వరకున్న మనుషుల జీవన విధానం ఒక్కటిగా లేదన్న వాస్తవాన్ని హైందవ సోదరులు గమనించాలి. బలవంతపు మతమార్పిడి అనే పసలేని వాదాన్ని మానేసి తమ మతంలో ఉన్న లొసుగులను సరిచేసుకోవాలి. అలాగే సింధూనది పరివాహక ప్రాంతంలోని వారి జీవన విధానం మనువు మను ధర్మశాస్త్రం వ్రాసిన కాలం నుండి నేటికి ఒకే రకంగా లేదని గమనించాలి. గంగానది పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం వేరు, నాగావళి, వంశధారల పరివాహక ప్రాంతం ప్రజల జీవన విధానం వేరు వేరు, గోదావరి పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం వేరు, కృష్ణ, తుంగభద్ర, కావేరి ఇలా ప్రతీనదీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం వేరని తెలుసుకొని తీరాలి. మనిషి ఇష్టా ఇష్టాలు, అభిమతాలు కాలంతో పాటు మార్పు చెందుతున్నాయి. నా చిన్నపుడున్న సంస్కృతి, సాంప్రదాయం, జీవన శైలి ఇప్పుడు లేదుగనుక మతంలో మార్పు రావాలి. అంతేగాని ఎప్పుడో సింధూనది పరివాహక ప్రాంతంలోని జీవన విధానమైన హిందూత్వాన్ని భారతీయులందరి మీద ధర్మం ముసుగులో మతాన్ని

బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తే ఘర్షణ తప్పదు. మనుషుల మధ్యన + మతాల మధ్య మారణకాండ తప్పదు. ఇప్పటికే ప్రపంచం మత మూర్ఖత్వం వల్ల బాంబుల దాడితో దద్దరిల్లిపోతుంది. ఒకే మతంలోని భిన్న శాఖల మధ్యన కూడా మారణ హోమం జరుగుతుండడం నిత్యం కళ్ళారా చూస్తున్నాము గనుక మతమే నశించకపోతే మానవ మనుగడకే ప్రమాదం.

పూర్వం భారతదేశంలో లేదా భరత ఖండంగా, జంబూద్వీపంగా చెప్పబడ్డ వేదకాలంలో కూడా ఒకే మతం అనేది లేదు. క్రీస్తు పూర్వం చరిత్రలో గాని, క్రీస్తు శకం చరిత్రలోగాని ఒకే రాజ్యం, ఒకే మతం అనేది యావత్ భారతదేశంలో ఎన్నడూ చలామనిలో లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం లేదు స్వాతంత్రమొచ్చిన 60 సం॥లలో కూడా అసలు లేదు. ఇది తెలిసిన మన రాజ్యాంగ నిర్మాతలు మన దేశ రాజ్యాంగాన్ని కులాతీత - మతాతీత దేశంగా ప్రకటించారే తప్ప హిందూ దేశంగానో, హిందూ మత రాజ్యంగానో ప్రకటించలేదు. హిందూమత రాక్షసత్వాన్ని, అమానుషత్వాన్ని స్వయంగా రుచిచూసి, అనుభవించిన మన దేశ రాజ్యాంగ నిర్మాతల్లో ముఖ్యుడైన డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఒక వేళ ఈ దేశంలో పుట్టుకతో హిందువుడవేనని బలవంతంగా పిలువబడ్డా (ఇష్టం లేకపోయినా - అన్యాయంగా) చనిపోయేటపుడు మాత్రం హిందువుగా చనిపోవద్దు అని ముఖ్యంగా దళితులనుద్దేశించి చెప్పి తాను బౌద్ధ ధర్మంలోనికి ఎందుకు మారాడో ఇప్పటికైనా ఈ మతాన్ని కాపాడటానికి కంకణం కట్టుకున్న ప్రబుద్ధులు ఆలోచించి బుద్ధితెచ్చుకోవాలి.

సర్వేశ్వరుడైన దేవుడు తన కుమారుడైన క్రీస్తు ద్వారా తన పిల్లలైన మానవులందరికి ఏర్పాటు చేసిన పరలోక మార్గంలోనికి రావటానికి ఇష్టం లేకపోతే రాకండి. కాని అన్యాయంగా దానికి మత ముద్ర వేసి దేవుని కోపానికి గురికాకండి. మీకు పరలోకం (దేవుడున్న దేవలోకం) వెళ్ళడానికి ఇష్టం లేకపోతే

క్రీస్తుకు, దేవుడికొచ్చిన నష్టం ఏమి లేదు. కాని సాటి మానవునికి ఈ భూమి మీద బ్రతికే స్వాతంత్ర్యం, హక్కు ఉన్నదని గ్రహించి వారిని ప్రేమించి వారితో పాటు అందరూ క్షేమంగా ఈ భూమి మీదనైనా ఆనందంగా బ్రతకాలంటే మనిషి కనీస ధర్మమైన ప్రకృతిని, అందులోని జీవరాశులన్నిటిని అనగా మానవులతోపాటు అందరిని కాపాడటానికి కంకణం కట్టుకుందాం. మతాన్ని కాపాడితే మనకు మిగిలేది చితిమంటలే, శ్మశానమేగతి అని గుర్తుంచుకొందాం. ఇదే నాటి ఆర్యులు సూత్రీకరించిన సూక్తి యొక్క అర్థం. అదే ధర్మోరక్షతి రక్షితః ఇంకా అర్థంగాకపోతే ఒకసారి ఓ పుస్తకంలాగానైన క్రీస్తు ఇచ్చిన ప్రేమ సందేశాన్ని, దేవుడిచ్చిన దేవోక్తులను చదవండి. ఆలోచించండి. బలవంతము ఎంత మాత్రము లేదు. బైబిల్ అర్థం గాకపోతే నన్ను సంప్రదించండి, సాత్వీకంతో అర్థం లేదా సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. ఎందుకంటే నా ఒంటితోపాటు, మనుషులందరి దేహాలను, ఇంటిని, ఊరిని, మన దేశాన్నీ దేవాలయంగా చేయాలనే దేవుడి చిత్తాన్ని లేదా ఇష్టాన్ని నెరవేర్చి నా ధర్మాన్ని నేను పాటించడానికి ప్రయత్నిస్తున్నాను. ప్రపంచ ప్రజలందరికి ఒకే దేవుడు గనుక, అందరి ధర్మం ఒక్కటిగానే ఉండాలనేదేనా తపన. భారతీయులే గాదు ప్రపంచ ప్రజలందరూ మన సోదరులే అనే నినాదంతో పనిచేద్దాం. ఇష్టంలేక వ్యతిరేకించే వారిని వదిలేద్దాం. కొంచెం హేతుబద్ధంగా ఆలోచించి మన బ్రతుకును, మానవ జన్మకు సార్థకతను చేకూర్చుకుందాం. ఇప్పుడు మరో సూక్తి వచ్చింది అదే "వృక్షో రక్షతి - రక్షితః" మనం వృక్షాలను కాపాడితే అ మనలను కాపాడుతాయనేది రుజువు చేయబడిన నిజం. ఇది మన ధర్మంలో ఓ భాగమే.

# కుటుంబ యజమానిగా మానవ ధర్మం

దేవుడు మనిషికి ప్రకృతియెడల చూపవలసిన ధర్మంతో పాటు కుటుంబ యజమానిగా, భార్య భర్తలుగా, తల్లి తండ్రులుగా పిల్లలుగా నిర్వర్తించవలసిన ధర్మాన్ని కూడా ఇచ్చాడు. ఈ ధర్మాన్ని ఒక్కొక్కరు పాటిస్తేనే అంటే రక్షిస్తేనే ఆ ధర్మం వారికి రక్షణనిస్తుంది. ఆ రక్షణనే నిత్యజీవం, దేవలోకం / పరలోకం ప్రాప్తికి కారణం అందుకే మన పూర్వీకులు, పెద్దలు చెప్పిన ఆర్యోక్తిలో కూడా బైబిల్‌లో వాడిన రక్షణ అనే పదం దాగి ఉన్నది. అదే ధర్మో రక్షతి రక్షితః.

కుటుంబ యజమానిగా భాధ్యత తీసుకొన్న మనిషి లేదా కుటుంబ పెద్ద తప్పనిసరిగా ఆ కుటుంబ పోషణ భాధ్యత లేదా సంరక్షణ బాధ్యత తీసుకొంటేనే అతన్ని రక్షిస్తానని క్రీస్తు బోధించిన ధర్మం చెబుతుంది. చూడండి బైబిల్‌ను...

‘‘ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన ఇంటి వారిని, సంరక్షింపకపోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్నా చెడ్డవాడైయుండును’’ (1తిమోతి 5:8).

తిమోతికి వ్రాసిన ఈ బోధలో నాటి నుండి నేటి వరకు మనిషి తన ధర్మాన్ని దేవుని పేరు చెప్పి ఎలా తప్పించుకో జూస్తున్నాడో గమనించవచ్చు. ఈ రోజులల్లో అనేకులు బ్రతుకుదెరువుకోసమే, ఇంట్లో బాధలు పడలేకనో, సుఖానికి అలవాటుపడి దైవసేవ పేరుతో చంకలో బ్యాగు తగిలించుకొని బయటకు వెళ్ళిపోయి దేవుని సేవకోసం బయలుదేరాను కదా నాకు పరలోకం గ్యారంటీ అనుకొంటున్నారు. నువ్వు పాస్టర్, సువార్తికుడు, రెవరెండు, బిషప్పు, యాజకుడు, పూజారి, ఇంకా ముల్లానో మరెవరైనా చివరికి ప్రాపంచిక సుఖాలనొదిలివేసి మోక్షం కోసం హిమాలయాల్లోకెళ్ళిన సన్యాసివైనా నీ ఇంటి వారిని పోషించక పోయినా అనగా సంరక్షించకపోయినా అతడి గతి అవిశ్వాసికన్నా చెడ్డదై నరకానికి వెళుతాడు అంటున్నాడు దేవుడు. చాలామంది ‘‘యెహోవా

ఈరే'' అనగా దేవుడే చూసుకొంటాడులే అనేవాక్యం చెప్పి కుటుంబాన్ని ముఖ్యంగా తల్లి, తండ్రి, భార్య, పిల్లలను గాలికొదిలేసి కష్టాలపాలు చేస్తున్నారు. ఇక్కడ మరో ప్రాముఖ్యమైన విషయం గుర్తుచేయడానికే ఈ ధర్మాన్ని గూర్చి వ్రాస్తున్నాను.

కుటుంబ సభ్యుల సంరక్షణను మాత్రమే తప్పనిసరిగా చూడమంటున్నాడు. కాని రక్షణ అనేది ఆ యజమాని బాధ్యత కాదు. రక్షణ వేరు సంరక్షణ వేరు. అనగా తాను క్రీస్తును దేవుని కుమారుడని నమ్మి బాప్తిస్మం పొంది క్రీస్తు మార్గములో నడుస్తున్నా తన ఇంటి వారిని కూడా బలవంతంగానో, భయపెట్టో, ఆశ చూపించో రక్షణ లోనికి నడిపించమనడంలేదు. ఎవరి ఇష్టం వారిది. పరలోకం వెళ్ళటం విషయంలో ప్రతి మనిషికి స్వేచ్ఛ నివ్వాలే తప్ప వారి మనస్సును కూడా బలవంతం పెట్టకూడదన్న క్రీస్తు బోధ మతమా? బలవంతపు మత మార్పిడియా? ఒక్కసారి ఆలోచించి చూడండి. ఇంతకన్నా మంచి జీవన విధానం / జీవనయానం / దేవలోక మార్గం ఇంకేదైనా ఉంటే చూపించండి.

## కుటుంబంలో భార్యా భర్తల ధర్మం

ఈజగమే ఓ వసుదైక కుటుంబముగా మారాలన్నా, సమాజంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నా, వ్యభిచారం, జారత్వం తగ్గాలన్నా భార్యా, భర్తల బంధానికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. ఈ విషయం నేను వ్రాసిన "వివాహం - బంధమా? బంధకమా?'' అనే పుస్తకంలో వివరంగా వ్రాసాను. దయచేసి సంపూర్ణ అవగాహన కోసం దానిని చదవండి. ఇక్కడ క్లుప్తంగా వ్రాస్తున్నాను. ఒక పురుషుడి విజయం వెనుకాల మరియు పతనం వెనుకాల కూడా ఓ స్త్రీ ఉంటుందనే నానుడి మనందరికి తెలుసు. దానిని ఆదాము, అబ్రహాము, ఆహబు మొదలగు వారి ద్వారా మనకు రుజువులు చూపించాడు

దేవుడు. అందుకే సర్వమానవాళిని తన కుమారుడైన క్రీస్తు ద్వారా రక్షించాలని ఆశించిన దేవుడు, మనిషికి (ఆడ - మగ) వివాహం తప్పనిసరి చేసి, అందులో భార్యా భర్తలకిచ్చిన కఠినమైన ధర్మాలు ఈ చరాచర ప్రకృతిలో ఏ జీవికి ఇవ్వలేదు.

“అయినను జారత్వములు జరుగుచున్నందున ప్రతివానికి సొంత భార్య ఉండవలెను. ప్రతి స్త్రీకి సొంత భర్త ఉండవలెను. భర్త భార్యకు, భార్య భర్తకును వారి వారి ధర్మమును నడుపవలెను.” (1కొరింథీ 7:2-17, ఎఫెసి 5:22-31, 1పేతురు 3:1-7).

ఇక్కడ భార్య గృహ పరిపాలన చేయాలి, పురుషుడు గృహాన్ని పోషించడానికి సంపాదించాలి. పిల్లల సంరక్షణతో పాటు తమ శరీర ధర్మాలను సమర్ధవంతంగా నడుపాలి. భార్య దేహం భర్తది గనుక ఆయన కోరిక తీర్చడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంచాలి, భర్త దేహం పైన భార్యకి అధికారం ఉంది భర్తకూడా తన భార్య కోరిక తీర్చడానికి తన దేహాన్ని ఎల్లప్పుడు ఆరోగ్యంగా, సిద్ధంగా ఉంచాలి. శరీరంలో ఉన్న ఈ కామ కోరిక అన్నింటికన్నా భయంకరమైనది నన్ను ప్రార్థించే ముందైనా ఆ కోరిక తీర్చుకొన్నాకనే నావద్దకు రమ్మాన్నాడంటే ఆలోచించండి. మూడ్ బాగాలేదనో, ఒకరికొకరికి మనస్పర్థలొచ్చాయనో ఈ ధర్మం నడుపకపోతే భార్య స్థానాన్ని మరొకరు పొందే అవకాశం ఎక్కువగా ఉంది. అలాగే భర్తకూడా తన స్థానాన్ని పోగొట్టుకొనే భయంకరమైన స్థితి రావచ్చు. దీనివలన పిల్లలు, కుటుంబం, సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది గనుక తన భార్య ఎట్టిదైనా (లోబడకపోయినా, రోగియైనా, వ్యభిచారియైనా) ఆమెను భర్త పోషించాలి ప్రేమించాలి. అలాగే తన భర్త ఎట్టివాడైనా / తిరుగుబోతు, త్రాగుబోతు, వ్యభిచారి) అతనికి లోబడి కాపురం చేయాలే గాని విడిపోకూడదు. క్రీస్తు మార్గంలో నడుస్తున్నవారికి (మతంలో కాదు) జీవితంలో భార్యాభర్తలు బ్రతికి ఉన్నంత వరకు విడాకులు లేవు (మత్తయి 19:3-12) భార్యా, భర్తలలో ఎవరో చనిపోయినప్పుడు మాత్రమే మళ్ళీ పెళ్ళి చేసుకొనే నిబంధన పెట్టాడు.

మరియు ప్రతివానికి స్వంత భార్య (భర్తలు కాదు) ఉండాలి. ప్రతి స్త్రీకి స్వంత భర్త (భర్తలు కాదు) ఉండాలి. ఇది దేవుని మతి నుండి పుట్టినది, మానవుడు హాయిగా బ్రతికి, ఇతరులను కూడా క్షేమంగా బ్రతికించడానికి ఇచ్చిన ధర్మం. ఇది మనిషికి నచ్చినా నచ్చకపోయినా అందరూ ఖచ్చితంగా ఆచరించవలసిన దేవుని ధర్మం లేదా మానవ భాషలో దేవుని మతం.

అయితే మనుషుల మతి నుండి పుట్టిన మతాలలోనైతే కొన్ని కారణాలు చూపించి భార్య ఉండగానే మరొకరిని చేసుకోవచ్చు, లేదా చట్ట ప్రకారంగానో, కుల, మత పెద్దల తీర్పులతో విడాకులు తీసుకొని ఇంకో భార్యను / భర్తను చేసుకోవచ్చనే ధర్మం ఉన్నది. మనిషి మరో మనిషిని తృప్తిపరచడానికి పెట్టిన లేదా చేసుకొన్న నిబంధన లేక చట్టాలు. అలాగే ఇంకో మతంలో కేవలం ఎవరి తీర్పుతో పనిలేక 'తలాక్' అని మూడుసార్లు చెప్పి విడాకులియ్యవచ్చును. పోషించే శక్తి ఉంటే నల్గురితో ఒకేసారి కాపురం చేయవచ్చనే అవకాశం కల్పించారు. ఇది చాలా భయంకరం అవునో కాదో అనుభవ పూర్వకంగానే గ్రహించవచ్చు. ఒక భార్య / భర్తనే భరించలేని స్థితిలో ఉంటే ఇక ఇద్దరు, ముగ్గురు, నలుగురు ఉన్న పరిస్థితి భూలోక నరకమే గదా! అందుకే దేవుడు తన వద్దకు రావాలంటే తను చెప్పిన మార్గములో రావాలన్నాడే గాని మీకు నచ్చిన మతము ద్వారా కాదు అని అన్నాడు.

సర్వమానవాళి సంక్షేమం భూమి మీదనే కాక, భూలోకం నుండి మాయమైన తర్వాత కూడా దేవుడు చూపిన మార్గము మతమా? ఒకసారి ఆలోచించండి. ఇంత మంచి మార్గములోనికి కూడా మీకు నచ్చితేనే మీ మనస్సు మార్చుకొనే ఇష్టపూర్వకంగానే రమ్మన్నాడు కాని ఎవ్వరిని బలవంతం చేయమనలేదు. ఈ లోకంలోని మతాల / జీవన విధానాల ప్రకారంగా శతృవును ద్వేషించి, కొట్టినవాన్ని కొట్టడానికి, తిట్టినవారిని తిట్టి శపించడానికి ఎంత ఇష్టపడుతున్నాడో, పరలోక మార్గములో లేదా అందరికి నచ్చే ధర్మం అయిన

దేవుని ఇష్టం నెరవేర్చాలంటే తిట్టిన వారిని తిట్టక దీవించాలి, కుడి చెంపమీద కొట్టిన వారికి ఎడమ చెంప చూపడానికి, శత్రువును ప్రేమించడానికి అంతకన్నా కఠినమైన ఇష్టం కావాలేగాని బలవంతం పనికిరాదు. ఈ క్రియలు మనస్ఫూర్తిగా ఇష్టపడి చేయాలి గాని బలవంతంగా చేయలేము గనుక బలవంతపు మతమార్పిడి నిషేదించాలి కాదుకాదు మొత్తం నశించాలి.

## తల్లిదండ్రుల - పిల్లల ధర్మాలు

గత కొద్ది సంవత్సరాలుగా సమాజంలోని ఏ వర్గం, కులం - మతాలకు చెందిన వారైనా ప్రతిరోజు మొత్తుకొంటున్న మాటలు ఏంటో తెలుసా? సమాజం చెడిపోయింది; కాలం మారింది, రోజులు మారాయి, పిల్లలలో భయ భక్తులు ఏ మాత్రం లేవు. ఈ దేశాన్ని దేవుడు కూడా బాగుచేయలేడు అని అంటున్నాడు. రోజు ఏ దినపత్రిక చూసినా, టి.విలో వార్తలు విన్నా పిల్లల ఆదరణ కరువైన తల్లి అనో తండ్రి అనో, తల్లిని శ్మశానంలో వదిలివేసి పారిపోయిన కుమారులనో, తల్లిదండ్రులను పంచుకొని పెంచుతున్న పిల్లలనో, ఆస్తికోసం తండ్రినో, తల్లినో చంపిన తనయుడనో ఏదో ఒక వార్తను చూస్తున్నాము. దీనికంతటికి కారణం ఎవరు? మూలం ఎక్కడుంది అని అందరూ తలలు బాదుకుంటున్నారు కాని ఎవరూ సరిగ్గా ఆలోచించడం లేదు. మతాలన్నీ మంచినే బోధిస్తే ఈ అనర్ధాలన్నింటికి కారణం ఎక్కడుందో చెప్పగలరా? తల్లిదండ్రుల మీద పిల్లలు, పిల్లలమీద తల్లిదండ్రులు అందరూ కల్సి సమాజం మీద నిందవేస్తున్నారే తప్ప తప్పెక్కడ జరుగుతుందో కనుక్కోలేకపోతున్నారు.

చిన్నప్పటి నుండే దేవుని పేరున వెలిసిన మతబోధన చేస్తున్న మదర్సాలలో దేవదూషణ మరియు మత ప్రవక్తను దూషిస్తే తల్లి దండ్రులనైనా చంపితే స్వర్గం దొరుకుతుందంటే ఇక మానవత్వానికి చోటెక్కడుందో చెప్పండి. అలాగే వేదపాఠశాలలో వేదమంత్రాలు పారాయణం చేస్తూ దేవుని సేవలో తరించాలని

చెబుతూ కులం పేరున ఎదుటి మనిషిలోనున్న దేవున్ని చూడలేక, వారిని కుక్కకన్నా, ఒక పశువుయొక్క మలమూత్రాలకన్నా హీనంగా చూడమనే మతబోధనలున్నంత కాలం సమాజంలో దేవత్వం ఎవరికి అబ్బుతుందో చెప్పండి. ఆ తర్వాత విద్యాబోధన చేసే పాఠశాలల్లో కూడా జాతి గౌరవం, వంశ గౌరవం, మట్టికోసం (మాతృభూమి కోసం) మనుషులు కట్టిన దేవుని మందిరాల కోసం కూడా మనుషులను చంపితే వీర స్వర్గం దొరుకుతుందంటే మానవ మనుగడ ఎలా కొనసాగుతుందో చెప్పండి. మనుషులు చెడిపోయి మనుషుల మధ్య నైతిక విలువలు పెంపొందించే పోటీతో కాక మార్కుల పోటీతో చెప్పే చదువులు చదివితే ఇక సంస్కారం ఎక్కడుంటుందో చెప్పడానికి, రాయడానికి మాటలు రావటం లేదు. ప్రతి ఒక్కడి మధ్యన బంధం ఈనాడు డబ్బుతో, డాలర్‌తో ముడిపడడానికి నేరం చేస్తున్నదెవరు? మనుషులనడిగితే నానారకాలు చెబుతున్నారు గనుక దేవుడిచ్చిన ధర్మాన్ని గూర్చి ఆలోచించుదాము.

“పిల్లలారా, ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులై ఉండుడి. ఇది ధర్మమే నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని, తల్లిని సన్మానింపుము, అప్పుడు భూమి మీద దీర్ఘాయుష్మంతుడవగుదువు. ఇది వాగ్దానములతో కూడిన ఆజ్ఞలలో మొదటిది! తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను, బోధలోనూ వారిని పెంచండి” (ఎఫెసి 6:1-4).

ఈ మాటలు క్రీస్తు పూర్వమున్న ఇశ్రాయేలీయులతో చెప్పాడు. కాని వారు అందులోని నీతినెరుగక తమ స్వనీతితో (రోమా 10:3) లోకములో ఉన్న మతాల మత్తులో చెడిపోయారు. ఇప్పుడు నూతన నిబంధనలో కూడా మళ్ళీ చెప్పినా ఈ క్రైస్తవులలో అనేకులు కూడా అదే మత్తులు జోగుతున్నారు. పైన మాటల్లో ఇద్దరి ధర్మాలను ఖచ్చితంగా చెప్పాడు. ముందు తల్లితండ్రులు తమ పిల్లలను దేవుని బోధలో, శిక్షలో పెంచితేనే వారు తమ తల్లిని తండ్రిని

సన్మానిస్తారని, సన్మానించి తీరాలి అని చెప్పాడు. ఇది ప్రపంచంలోని అందరికీ నచ్చే ధర్మమా! కాదా? ఆలోచించండి. కాని ఈ రోజుల్లో మన దేశంలో, మన రాష్ట్రంలో కూడా మన పిల్లలను దేవుని బోధలోను, లోక బోధలోను పెంచుతున్నామా? అని మిమ్ముూను మీరే పరీక్షించుకోండి. కొందరు కేవలం దేవుని బోధలో పెంచితే వారు మత మూర్ఖులుగా మారిపోతున్నారు. కొందర్ని లోక జ్ఞానముతో పెంచితే వారు దేవునికి కుటుంబానికి, భవ బంధాలకు దూరమైపోతున్నారు. అందుకని దేవుడు మన పిల్లలను తన బోధలోనూ, శిక్షలోను, ఈ లోక జ్ఞానంలోనూ పెంచమన్నాడు. అప్పుడే మన పిల్లలు మహనీయులు కాగలరు.

ఈ రోజు అనేకమంది వృద్ధాప్యంలో వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలలో ఎందుకు చేరుతున్నారో తెలుసా? ఒకప్పుడు (1960/1970లలో) హైదరాబాదులో ఒక వృద్ధాశ్రమం ఉండేది. ఇప్పుడు హైదరాబాదే కాదు ప్రతి జిల్లాలోను వందలాది వృద్ధాశ్రమాలు మరియు అనాధాశ్రమాలు వెలిసాయి. ఇంకా వెలుస్తున్నాయి. దీనికి కారణం నేను కనుగొన్నాను ఇది అంతా కాకపోయిన కొంతవరకు మాత్రం ఖచ్చితంగా కరెక్టు అని మాత్రం మీరు కూడా ఒప్పుకొని తీరుతారు. అదేంటంటే ఒకప్పుడు తాలూకాకొకటి గవర్నమెంట్ హైస్కూల్ కాని ఎయిడెడ్ స్కూల్ కాని ఉండేది అలాగే గవర్నమెంటుదో, క్రైస్తవ మిషనరీలదో హాస్టల్ ఉండేది. ఆ రోజుల్లో ఎంతో కష్టపడి నడిచి వెళ్ళి చదివే వాళ్లం. పండుగలకు, సెలవులకు ప్రతిసారి ఇంటికొచ్చి, ఊర్లో అందరితో కల్సి తిరిగి భవబంధాలు, మానవ సంబంధాలు ఏర్పరచుకొనే వారం.

కాని ఈ రోజుల్లో మన ఊర్లోనే సందుకొకటి డే - మరియు రెడసిడెన్షియల్ కార్పోరేషన్ స్కూల్స్, కాలేజీలు వచ్చాయి. మన పిల్లలు మన ఊర్లో ఉన్నా మనతో గాని, మన బంధువులతో గాని కలిసే వీలు లేదు. మార్కుల పోటీలో పిల్లలను ఉదయం నుండి రాత్రి వరకు చదువు పేరుతో చంపుతున్నారు.

ఎప్పుడన్నా ఇంటికొస్తే మనం కూడా మార్కులెన్ని వచ్చాయంటున్నామే గాని మానవత్వం ఉందా అని అడుగటంలేదు. అలా చదివి డాలర్ల వేటలో విదేశాలకెళ్ళి అక్కడే స్థిరపడి ఇక్కడికి రావాలని ఉన్నా రాలేక తమ తల్లి దండ్రులను వృద్ధాశ్రమాలలో చేరుస్తున్నారు. మనం లక్షలు పెట్టి వారికి కేవలం లోక జ్ఞానం నేర్పితే వారుకూడా మనలను లక్షలు పెట్టి వృద్ధాశ్రమంలో చేర్పించి చేతులు దులుపుకుంటున్నారు. కార్పోరేట్ కాలేజీలో చదివి కలెక్టరైనా, విదేశాలకెళ్ళినా తల్లితండ్రులను, సమాజాన్ని గౌరవించాలనే బోధలో కూడా పెంచాలి. డబ్బు, ఉద్యోగాల వేటలో పెంచుతున్నాం గనుకనే ఆస్తికోసం అమ్మా, నాన్నలను హత్య చేస్తున్నాడొకడు, ఆస్తులలాగే అమ్మనాన్నలను పంచుకొంటున్నాడు మరొకడు. నిర్ధాక్షిణ్యంగా నీవు మిలటరీ డిసిప్లేన్‌లో పెంచావు గనుకనే నీ చివరి దశలో నీకిష్టం ఉన్నా లేకున్నా అనాధ ఆశ్రమంలోనో, వృద్ధాశ్రమంలోనో చివరకు శ్మశానంలోనో, నడిరోడ్డు మీదనో వరదిలేస్తున్నాడు మరొకడు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనమేముంది.

మన కులం, మతం, బలం, బలగం ఎన్నాళ్ళుంటుందో చెప్పండి అలాగే వంశం, గౌరవం, ఆస్తి - అంతస్తులు ఎంత కాలం ఉంటాయి. కాబట్టి ప్రతి వ్యక్తిని దేవుని బోధలోనూ, శిక్షణలోను పెంచమనే దేవుని ధర్మానికి మనం లోబడితే అనగా దానిని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని కాటికెళ్ళే ముందే కాదు, కాటికెళ్ళిన తర్వాత కూడా కాపాడుతుంది. అందుకనే బైబిల్ బోధలో పెరిగినవాడు మతం మత్తులో ఉండడు, మానవత్వంలో నుండి దైవత్వంలోనికి మార్పు చెంది, దేవుని మార్గములో ప్రయాణించి దేవుని సన్నిధికి చేరుతాడు. దీనికి మానసిక బలం, సంకల్పసిద్ధి కావాలేగాని, మత మార్పిడి, వేషభాషలు మార్పిడి, సామాజిక స్థితిగతులు కాదు మనం మార్చుకోవాల్సింది.

మనం అందరం ప్రయాణికులం, బాటసారులమైతే కులం-మతం, ప్రాంతం, వేష-భాషలు ఆస్తి అంతస్థులతో పనిలేదు. ఎవరి గమ్యం చేరగానే

వారు బండి దిగిపోవాలి గనుక ప్రతివారితో కల్సి మెలసి, స్వేచ్ఛగా ఆనందంగా ప్రయాణించాలి గాని బలవంతపు ప్రయాణం కుదరదు. గనుక మతమార్పిడి కాదు, మనస్సు మారాలి. ఇదే దేవుని అభిమతం (ఎఫెసి 1:3-12).


**ప్రియమైన దేవుని పిల్లలారా!**

దేవుడు ఈ చరాచర జగత్తుకు పునాది వేయకముందే భూమిని, పంచభూతాలను సృష్టించి అందులో తన స్వరూపంలో మనల్ని కని మనమంతా చెడిపోతే తన ప్రియ కుమారుడైన క్రీస్తు ద్వారా తిరిగి తన యొద్దకు రావాలని ఈ మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఇది దేవుని సంకల్పం, చిత్తం, అభీష్టం, అభిమతం లేదా లోక భాషలో మతం (ఎఫెసీ 1:3-12) కాబట్టి మనుషుల మతి నుండి పుట్టిన కుల-మత-భాషా-ప్రాంతీయ విభేదాలతో కొట్టుకొని రాక్షసులుగా / సాతాను / దెయ్యం పిల్లలుగా మారి నరకానికి పోకూడదు. సాటి మనిషిని పశువుకన్నా, కుక్కకన్నా, పిల్లికన్నా దూరం పెట్టకుండా అతడు కూడా మనలాంటి దైవ స్వరూపుడేనని, మనకున్న స్వేచ్ఛా స్వాంతత్ర్యమును వాళ్లకు కూడా దేవుడే ఇచ్చాడని మరచిపోకూడదు. ఈ లోక ఆశలను, మర్యాదను ఎదిరించడానికే మనస్సు మారి రూపాంతరం చెందమన్నాడు అంతేగాని మతం మారమని గాని ఇతరులను బలవంతంగా మార్చమని గాని దేవుడు ఎప్పుడూ చెప్పలేదు. ప్రపంచ ప్రజలందరూ ఈనాడు ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయారు. ఇక విదేశీ-స్వదేశీ తేడాలు లేవు. స్వాతంత్ర్యం రాకముందుకన్నా స్వాతంత్ర్యం వచ్చాకనే విదేశీ దోపిడి ఎక్కువైంది. తెల్లోడి పాలనలో కన్నా నల్లోడి పాలనే నరకంగా మారిందనే అనేక మంది స్వాతంత్ర సమరయోధులు నెత్తినోరు బాదుకుంటున్నారు. ప్రత్యక్ష దోపిడి పాటు పరోక్ష దోపిడి ప్రారంభమైనది.

విదేశాలనుండి డబ్బుకోసం, విదేశాలలో చదువు, ఉద్యోగం, ఆరోగ్యంకోసం, టెక్నాలజీ కోసం ప్రతిరోజూ ఆధారపడుతున్నాము కనుక కులం అనేది ఈ దేశ హిందు మతంలోనే ఉంది మరియు మతం అన్ని దేశాల సమస్యగా మారింది గనుకనే అర్జంటుగా బలవంతపు మతమార్పిడులు నిషేదించడం కాదు ప్రపంచమంతా కాన్సర్ వ్యాధిలా ముదిరిపోతున్న మతాన్ని నిషేదించాలి. అప్పుడు మానవత్వం దేవత్వంలోనికి మార్పు చెంది మనదేశమే కాదు ప్రపంచమంతా దేవాలయంగా మారితీరుతుంది. ఈ ధర్మాన్ని అందరూ రక్షించినపుడే మనందరం రక్షింపబడుతాం. సాటి మనిషిని మనిషిగానైనా చూసి సమానత్వం ఇచ్చి ప్రేమ చూపించగలగాలి. ప్రతి మనిషి దేవుని స్వరూపములో దేవుని వలన పుట్టిన కారణజన్ములని తెలుసుకోవాలి. ప్రతి మనిషిలోని దేవత్వాన్ని లేపి, అందరూ దేవుళ్ళుగా మారి సమాజాన్ని నిజమైన దేవాలయంగా మార్చండి.

# క్రైస్తవ్యం

# కులమా? మతమా?




## మానవత్వాన్ని మంటగలుపుతున్న మతోన్మాదం?!

దేవుడు సర్వమానవాళిని తన స్వరూపంలో కారణజన్ములుగా, సర్వస్వతంత్రులుగా, సర్వసమానులుగా పుట్టించిన వారినందరిని ఒకటిగానే చూస్తున్నాడు. దేవుడు ఒక్కడేనని చెబుతున్న మానవుడు మాత్రం ఆయనను ఒక్కటిగా చూడక వివిధ రూపాలలో, వివిధ పేర్లతో పిలిచి నానా రకాలుగా ఆరాధిస్తూ తన మతి నుండి పుట్టిన ఊహను బట్టి ఆయనను మనిషికో రీతిగా సృష్టించుకొన్నారు. మనుషులు చేసిన దేవుళ్ళ పేరు మీద ఎన్నో మతాలు, వాటిలో మరెన్నో ఉపమతాలు లేదా శాఖోపశాఖలు పుట్టుకొచ్చాయి, ఇప్పటికి పుట్టుకొస్తున్నాయి, ఇంకా ఎన్ని

మతాలు పుట్టుకొస్తాయో చెప్పలేము కూడా. భూలోకంలో ఉన్న ఒక ఊరికి లేదా ప్రదేశానికి ఏదిక్కులో నుండి, ఎన్నిమార్గాలలో వెళ్ళినా చేరుకొంటాం గదా అనే ఆలోచనతోనే, భూమికి పైనున్న లోకమైన పరలోకం లేదా దేవలోకానికి కూడా ఏ మార్గములోనైనా చేరవచ్చు గదా అని మోసపోతున్నారే తప్ప పైకి వెళ్ళాలంటే ఒకే ఒక దిక్కు మరియు ఒకే ఒక దారి మాత్రమే ఉంది అనే వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. అపురూపమైనదిగా, ఎంతో అందమైనదిగా చెప్పబడిన మనిషి జీవితాన్ని పుట్టుక – పెళ్ళి – చావు అనే విషయాలలో కూడా కులానికి, ప్రాంతానికి, మతానికి, బాషకో విధంగా విభజించి మనిషి మనుగడనే అల్లకల్లోలం చేస్తున్నదీ మత మౌఢ్యం.

నేటి నవనాగరిక ప్రపంచ చరిత్రలో మత సామరస్యం గల అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన భారతదేశం ప్రముఖ స్థానంలో ఉంది. అయితే గత 60–70 సం॥ల నుండి అనగా స్వతంత్ర మరియు గణతంత్ర దేశంగా అవతరించిన నాటి నుండి నేటి వరకు ప్రజల చేత, ప్రజలకొరకు ఎన్నికైన ప్రతి ప్రజాస్వామ్య ప్రభుత్వం కుల, మత, ప్రాంతీయ పునాదుల మీదనే మనగలుగుతున్నాయని, ఈ దేశంలోని ప్రతి పౌరుడు కాదనలేని పచ్చి నిజం. కుల–మత–వర్ణ–వర్గ–ప్రాంతీయ విభేదాలతో ఏర్పడిన ఏ దేశ చరిత్ర చూసినా నరజాతి సమస్తం పరపీడన పరాయనత్వం అన్న కవుల మాటలు అక్షర సత్యాలైతే, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, విప్లవకారులు, అభ్యుదయ వాదులు, పరిణామ వాదులు సామ్యవాదవాదులు, మానవత్వవాదులు, హేతువాదులు మతబోధనవాదులు ఇంకా ఏలాంటి వాదులైనా సృష్టికర్త వాదం ముందు తోక ముడవక తప్పదు. మట్టికరువక తప్పదు సుమా!

## మతం అంటే!

మతం దాని అర్థం మరియు దాని పుట్టుపూర్వోత్తరాలు, దాని పరిణామాలు ఏమాత్రం తెలియని ప్రతి మనిషి ఈ రోజు మతోన్మాదం, మతతత్వం, మత

మార్పిడులను గూర్చి గొంతెత్తి అరచి గోల చేస్తున్నాడు. మతం అనగా మనిషి మతి నుండి పుట్టినది లేదా ప్రతి మనిషి అభిమతం లేక అభీష్టం అని భాషాకోవిధులు అన్నారు. తరతరాలలో మరియు యుగయుగాలుగా చెప్పబడుతున్న కాలపరిణామంలో మనిషి అనాగరికం నుండి నాగరికతవైపు అడుగులేయడానికి ఆనాటి మనిషి ఇష్టం లేదా అభీష్టం లేదా అభిమతమే కాలక్రమేణా మతంగా మార్పు చెందినది. అయితే మనిషి బ్రతుకు మరియు జీవన విధానం, ఇష్టా ఇష్టాలు, అభిరుచులు అభిమతం రోజు రోజుకు మార్పు చెందుతున్నా కాలం చెల్లాల్సిన ఈ మతం మాత్రం మార్పు చెందక మానవత్వపు మనుగడకే పెనుముప్పుగా దాపురించి దేవుడే లేడన్న దశకు కారణభూతమై కూర్చుందీ మత ఛాందసవాదం. ఎంతో మంది మత సంస్కర్తలను అగ్ని కీలలకు ఆహుతి చేసి, సిలువనెక్కించినదనేది జగమెరిగిన సత్యం. అందుకే ప్రపంచ ప్రజల మధ్య వికటాట్టహాసం చేస్తున్న మతం పునాదులను కూకటివేళ్ళతో సహా పెకళించి, మత మార్పిడులను మంటగలుపుదాం! మనిషిని దానవత్వం నుండి మానవత్వాన్ని / దేవత్వం వైపు నడిపిద్దాం.

ప్రపంచ మానవ చరిత్రలో వెలసిన ఈ మతాలకు కొన్ని వందలు, వేలు, మరికొన్నింటికి లక్షల సంవత్సరాల వయస్సు గలదని చెప్పబడింది. పవిత్రమైనదిగా, కర్మభూమిగా చెప్పబడిన ఈ భారత దేశంతో పాటు అన్ని దేశాలలో కూడా ఉన్న మతాలన్నిటికి కొందరు మనుషులు లేక ఒకానొక మనిషి సృష్టికర్త అయ్యాడు గదా! ఉదా: యూదా మతం, జొరాష్ట్రియన్, హిందూ, బౌద్ధం, సిక్కు, ఇస్లాం మొదలుగునవి. బౌద్ధ మతం అంటే ఒప్పుకోలేక బౌద్ధ ధర్మం అంటున్నారు బౌద్ధులైనవారు ఎందుకంటే బుద్ధుడు తాను చూపిన ధర్మాన్ని పాటించమన్నాడు. ఆలాగుననే క్రైస్తవ్యం మతం కాదు మార్గం అంటున్నారు క్రైస్తవులు. ఎందుకంటే అది క్రీస్తు చూపించిన, నడిచి, నడువమన్న మార్గం. కొందరు క్రైస్తవులు తప్ప మిగతా వాళ్ళెందరో మతమనే మాటకు కట్టుబడ్డా, ఈ మధ్యనే ఇతర మతాలవారు

కూడా పైకి మాత్రమే తమది మతం కాదు “జీవన విధానం లేదా మానవ ధర్మం అంటున్నారు. కాని వారి మాటల్లో, చేతల్లో కూడా మతం అనే విధానంలోనే ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే తమది మతం కానపుడు మత మార్పిడి అనే పదం ఎందుకు ఉపయోగిస్తున్నట్లు అని ఆలోచించండి. తమ మతం అంతరిస్తుందన్న భయంతో మతమార్పిడిని ఆపాలంటూ నానా అల్లరి చేస్తూ మతమార్పిడి నిరోధించే చట్టం కోసం విక్రమార్క ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగా వారి మతంలో సత్యము ఉన్నట్లు అయితే భయమెందుకు.

## యూదా మత మౌఢ్యము

మతం సృష్టించిన అమానుషాన్ని, అసమానతలని చూసి భరించలేని కొందరు మనుషులు ఆనాడే మత సంస్కర్తలుగా మారారు. దానిలోని చాలా మూఢాచారాలను రూపు మాపారు. మనిషి సృష్టించిన మతాన్ని మనుషులే మార్చాలి గాని దేవుడు మార్చడు. అయితే ఈ ప్రపంచ ప్రజలందరూ పిలుస్తున్న రీతిగా క్రైస్తవ్యం మాత్రం మతం కాదని, స్పష్టమైన ఆధారాలు వారు పాటిస్తున్న ప్రామాణిక గ్రంథం, పరిశుద్ధ గ్రంథం అయిన బైబిల్ చెబుతుంది. దివి నుండి భువికి దిగి వచ్చిన దేవుని కుమారుడైన క్రీస్తు కూడా తాను ఈ లోకంలో జీవించినంతకాలం నరుడే – సామాన్య మానవుడే. అప్పటికే ఆయన పితరులైన ఇశ్రాయేలీయులకు తన తండ్రియైన దేవుడు చూపిన, అనుసరించమన్న మార్గాన్ని (ద్వితీ. 11:22, 28, 30:14,16) తన కాలానికి ఓ మతంగా మార్చారు. ఆ మతం మత్తులో ఆనాటి మతాధికారులు చేస్తున్న మోసాలను, మాయలను ఎదిరించి (మార్కు 11:15–17) దానిని సంస్కరించి, మళ్ళీ మార్గంగా చేయడానికే నేనొచ్చానని చెప్పాడు. క్రీస్తు ఆయనచేసిన మరియు సంస్కరణలను, లేదా ఆయన ఇస్తున్న స్వాతంత్ర్యమును వారి ధర్మశాస్త్రాన్ని మార్చడం భరించలేకనే ఆనాటి యూదులు ఆయనను సిలువ వేశారు. ఆ తర్వాత కూడా ఆయన శిష్యులను చిత్రహింసల పాలు చేసి చంపారు.

## క్రైస్తవ్యం క్రీస్తు స్థాపించిన మతమా?

క్రీస్తుతత్వమును పూర్తిగా ఎరుగక యేసును ఒక కొత్త మత స్థాపకుడిగా, విదేశీ దేవుడిగా తమ మతాన్ని చెడగొడుతున్న వాడిగా అరచి గగ్గోలు పెడుతున్నారు నేటికీ దేశ మత వాదులు. నిజానికి క్రీస్తుకు ఆయన వారి యూదా మతమంటే ఎంత మంటో వారి మతాధికారులను ఎలా పోల్చాడో ఈ వాక్యాన్ని చదవండి. "అయ్యో వేషధారులైన శాస్త్రులారా; పరిసయ్యులారా, ఒకని **మీ మతములో** కలుపుకొనుటకు మీరు సముద్రమును, భూమిని చుట్టి వచ్చెదరు. అతడు కలిసినపుడు మీకంటే రెండింతలు నరకపాత్రునిగా చేయుదురు" (మత్తయి 23:15)

బైబిల్‌లోని మత్తయి సువార్త 23వ అధ్యాయం అంతా ఆనాటి యూదా మతాన్ని, మతాధికారులను తిట్టినట్లుగా కనబడుతుంది. ఇప్పటికీ ఏమతమయినా ఒకడు ఆ మతములోనికి లేదా వారిలోనికి కలిసినపుడు మాత్రమే వాడికి అసలు సంగతి తెలుస్తుంది అనేది బహిరంగ రహస్యం. ఇప్పుడు మన ముందున్న సమస్య ఈ దేశంలో విదేశీ మతంగా పిలువబడుతున్న ఈ క్రైస్తవ్యం లేక క్రీస్తు మార్గం గురించే...

యేసుక్రీస్తు అనబడే నరుడి మతి నుండి పుట్టినదైతే దానిని మతమనే పిలువక తప్పదు. అందుకే నేటి ప్రపంచం అంటున్న "క్రైస్తవ మతం" ఎవరి మతి నుండి పుట్టిందో బైబిల్ ప్రకారంగా చూద్దాం జాగ్రత్తగా ముందు, వెనుక ఆలోచించి గ్రహించుదాం.

"నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని" (యోహాను 6:38-40, హెబ్రీ 10:5-10)

"నన్ను పంపినవాడు సత్యవంతుడు. నేను ఆయన యొద్ద వినిన - చూచిన సంగతులే లోకమునకు బోధించుచున్నాను" (యోహాను 8:26,38)

పై మాటలను బట్టి చూస్తే యేసు చేసిన బోధ, ఆయన బ్రతికిన విధానం ఆయన శిష్యులకు చూపిన జీవనయానం అంతా తండ్రియైన దేవుని చిత్తము లేక ఇష్టం లేక అభీష్టం లేకా అభిమతంగా మాత్రమే కనిపిస్తుంది. ఇకపోతే క్రీస్తు పూర్వం ప్రవక్తలు చూపిన మార్గము లేదా ఆనాటి బోధకులు, క్రీస్తు తర్వాత ఆయన శిష్యులైన అపోస్తలులు చేసిన బోధనలు కూడా వారి ఇష్టప్రకారమో, ఊహప్రకారమో చెప్పిన మాటలు కావు. అనగా బైబిల్‌లో చెప్పిన మాటలన్నీ మనుష్యుల మతి నుండి పుట్టినవి ఎంతమాత్రము కావు. అందుకే బైబిల్‌లోని ఏ పుస్తకం (66) క్రింద గాని ఆ పుస్తకాలకు ముందు వెనుకాల గాని ఎవ్వరి సంతకం లేదా పేరు ఉండదు. మనకు అర్ధం కావడానికే ఫలానా వారు వ్రాసిన సువార్త లేక గ్రంథం అని పైన వ్రాసి ఉంటుంది. ఇంకా అర్ధం కాకపోతే ఈ వాక్యము చదివి మీరే గ్రహించండి. “ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు కాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగా పలికిరి.” (1పేతురు 1:20,21)

ప్రవచనము అనగా ప్రభువైన దేవుని తరుపున వచించినది అనగా మాట్లాడినది. ఆ మాటలను లిఖించినపుడు అనగా వ్రాసినపుడు వాటిని లేఖనములు అని పిలుస్తాము. బైబిల్‌గా పిలువబడుతున్న దేవుని వాక్యములో 66 పుస్తకాలలోని ప్రతి వాక్యము ప్రవచింపబడిన లేఖనము. దీనిని సుమారు 40మంది భక్తులు సుమారు 1600 సంవత్సరముల కాలంలో (1500 – క్రీ.పూ.100) పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడి దేవుని తరుపున అనగా దేవుని మాటలుగా మాట్లాడారు. వాటిని పలికిన, వ్రాసినవారు మనుషులైతే వ్రాయమని లేదా పలుకమని ప్రేరేపించినవారు పరిశుద్ధాత్మ, పలికించిన వాడు దేవుడు. పలుకబడి, వ్రాయబడినది దేవుని మాట అనగా క్రీస్తుని గూర్చిన మాట లేదా క్రీస్తు ద్వారా దేవుడు చూపిన మార్గము.

బైబిల్‌ను వ్రాసిన మనుషులు దేవుని చేతిలో ఓ పెన్ను లేక పెన్సిల్ లాంటి వారు మాత్రమే.

## మతమార్పిడా? మనసు మార్చుకోవడమా?!

ఈ లోకంలో జీవించే ప్రతి మనిషి బాటసారి అనియు, యాత్రికుడని అనేక కథలు, కవితలు, గ్రంథాలు సెలవిస్తున్నాయి గదా! యాత్రికుడు చేయాల్సింది ప్రయాణమా? అయితే అది ఓ మార్గంలో ప్రయాణించాలా? లేదా మతంలోనా? వెళ్ళాల్సిన ప్రదేశాన్ని ముందే ఎరిగి అన్ని విధాలుగా సంసిద్ధులై మానసికోల్లాసంతో చేసేదే అసలు సిసలైన ప్రయాణం. ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు ఏమైనా అవాంతరాలొస్తే మనసు మార్చుకొని ప్రయాణం ముగించుకోవచ్చు. దేవునిలో నుండి ఆయన స్వరూపంలో సృజింపబడి దివి నుండి భువికొచ్చిన నరుడు తిరిగి భువి నుండి దివికెగిసి వెళ్ళడం జీవనయానం అయితే దానికి మార్గమేది అని అందరూ ఆలోచించాలి. మనిషిని సృష్టించిన సృష్టికర్త చూపిన మార్గములోనే మనమంతా వెళ్ళాలి కాని మనిషి సృష్టించిన మతం ద్వారా వెళ్ళలేము. ఇలా మనిషి తన అవసరం కోసం లేదా తన ఇష్టానుసారంగా ఏర్పరచుకొన్న ధర్మం లేదా విధివిధానాల ద్వారా దైవాన్ని చేరలేము. గనుకనే దేవుడు ఈ మనిషి యొక్క మనస్సును మాత్రమే మార్చుకొని, ఆయన చూపిన మార్గములో ప్రయాణించి తిరిగి క్రీస్తు ద్వారానే తన యొద్దకు రమ్మనడం కోసం చేసిన బోధనలే బైబిల్‌లో ఉన్నాయి (యోహాను 14:6) అందుకే క్రీస్తు చూపిన మార్గము క్రైస్తవ్యంగా లేక క్రీస్తుమార్గంగా పిలువబడాలే తప్ప. క్రీస్తు మతం, క్రైస్తవ మతంగా కాదు.

కావున బైబిల్‌లో మనుషులందరిని క్రీస్తు ద్వారా దేవుడు మారుమనస్సు పొందమన్నాడే గాని (మత్తయి 4:17, అపొ.కా. 2:38, 17:30, రోమా 12:1,2) మతం మార్చుకోమనలేదు. మరియు పేరు, కట్టు, బొట్టు, పై అలంకరణ ఇవేవి మార్చుకోమనలేదు. క్రీస్తు యేసులోనికి అనగా క్రీస్తు లాగా మారిన వారికి ఎలాంటి శిక్షావిధి లేదు (రోమా 8:1) అనగా ఆచార వ్యవహార విధి విధానాలు లేవు.

దేవుని లాంటి తత్వము గల సర్వస్వతంత్రులే క్రైస్తవులు (గలతీ. 5:13–15, యోహాను 8:31–36) ఈ మార్గములో ప్రయాణించే వారిలో ఏ బేధము ఉండకూడదు గదా!. ప్రయాణము క్షణకాలమే గనుక అందరూ సమానంగా, సంతోషంగా ఉండి తమతమ గమ్యస్థానం రాగానే త్వరగా దిగిపోతాము గదా! అలాగే జాతి, మత, వర్ణ, వర్గ, కుల, ప్రాంతీయ, దేశాభిమానం లేదా విబేధాలు లేవు (గలతీ. 3:26–28). అయితే ప్రపంచంలో అనేక దేశాలలో ఈ అమానుషమైన కులతత్వం లేదు. మన భారతీయ సాంప్రదాయం ఎన్ని దేశాలలో విరాజిల్లుతుందో.. అక్కడే ఉన్నది ఈ కులతత్వం? కొన్ని వేల సంవత్సరాల నుండి మనిషి నరనరాన పాతుకు పోయింది గనుకనే భారతదేశంలోని క్రైస్తవులలో కులతత్వం పూర్తిగా సమసి పోవడం లేదు. అలాగని కులవెర్రిని, మతపిచ్చిని పాటించమనడంలేదు. వాటి నిర్మూలనకై ప్రతి వారు ప్రయాస పడాలి. అనేది మాత్రమే నా ఈ ప్రయత్నం వెనుకాల ఉన్న సత్యం (యోహాను17:17–29).

## రోమన్ క్యాతలిక్ మతము

క్రీస్తు, ఆయన శిష్యులు చూపిన మార్గం క్రీ॥శ॥ 325 సం॥ వరకు నిజమైన దేవుని మార్గముగానే ఆసియాతో పాటు యూరప్ అంతట విస్తరించింది ఆ తర్వాతనే కాన్స్టంటైన్ నోపుల్ అనే చక్రవర్తి ద్వారా, రోమా మతాధికారం వల్ల అనగా పోప్‌ల ఆధిపత్యం కోసం క్రీస్తు మార్గం మతతత్వాన్ని అంటగట్టుకొని రోమన్ కాథలిక్ మతం (ఆర్.సి.యం.) గా పేరు, ప్రఖ్యాతులు గాంచింది. ఆనాటి పోప్‌లను ఎదిరించిన అనేకమంది అభ్యుదయవాదులు, మత సంస్కర్తలు, శాస్త్రవేత్తలు చిత్రహింసలకు గురికాబడి పాశవికంగా అగ్నికి ఆహుతి చేయబడ్డారు. కళ్ళు పీకేయబడినారు. మతం పేరుతో ఎన్నో క్రూసేడ్‌లు జరిపి మారణహోమం జరిపిన మాట నగ్నసత్యము. అయితే దేవుని కృపను బట్టి వాక్యానుసారంగా, ఆయన ఆత్మానుసారంగా బ్రతికిన వారు అక్కడక్కడా ఉండి రక్షింపబడ్డారు. 16వ శతాబ్ధంలో పుట్టిన **“మార్టిన్ లూథర్”** అనే సామాన్య మానవుడే ఈ మనుషులు మతంగా

మార్చిన క్రీస్తు మార్గాన్ని ఆనాటి రోమన్ కాథలిక్ గురువుల గుత్తాధిపత్యం నుండి విడిపించి, వారి అకృత్యాలను ప్రొటెస్ట్ చేసి మళ్ళీ క్రైస్తవ్యాన్ని మార్గముగా అందరికి అందుబాటులోనికి తీసుకొచ్చాడు. అలా 16వ శతాబ్ధంలో (ప్రింటింగ్ ప్రెస్) ముద్రణ యంత్రం కనుగొని బైబిల్‌ను ముద్రించాక అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రపంచంలోని అన్ని భాషలలోనికి ఈ దేవుని మాటలు అనువదించబడి క్రీస్తు మార్గము, (క్రీస్తు రాజ్యము – దేవుని రాజ్యము) ప్రవక్తయైన దానియేలు ప్రవచించిన విధంగా సర్వభూతలమంతా వ్యాపించింది. (దానియేలు 2:27–45) ఇంకా వ్యాపిస్తూనే ఉంటుంది.

## బలవంతపు మతమార్పిడి సాధ్యమా?

దేవుని కుమారుడైన క్రీస్తు ద్వారా దేవుడు ఏనాడూ మనిషి మనస్సును బలవంతంగా మార్చలేదు. ఎక్కడా ఎవ్వరిని బలవంతం చేయమని చెప్పలేదు. ఎందుకంటే మనిషి మనస్సును మార్చడం తనకే అసాధ్యమని ఎరిగిన దేవుడు మనల్నే మారుమనస్సు పొందుడి అని అన్నాడే గాని మీకు మారుమనస్సు కలుగుగాక అని ఎక్కడా చెప్పలేదు. మనిషి తన ఇష్టాన్ని, అభీష్టాన్ని, అభిమతాన్ని తన అవసరాన్ని బట్టో, ఆధిపత్యం కోసమో ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎన్నిసార్లు అయినా మార్చుకుంటాడు. అందుకే మనిషి మనస్సు చంచలమైనది అన్నాడు దేవుడు. మనిషికి వారి మనస్సే ఓ శిక్ష దేవుడిలా తీర్చుకొన్నాడు కక్ష అని ఓ కవి అన్నాడు. మనిషి మనస్సు కాదుగదా ఒక్క జంతువునైనా (గుర్రాన్ని) కూడా నీళ్ళవద్దకు నడిపించగలరేమో గాని నీళ్ళు బలవంతంగా త్రాగించగలమా? అనే సామెత గుర్తుకు తెచ్చుకొంటే మాట్లాడడానికి మరేం మిగలదు. ఇంతెందుకు నేటి క్రైస్తవ బోధకులు / పాస్టర్లు చాలామంది తమ భార్య,పిల్లలనే మార్చడం లేదు (1కొరింథీ 7:12–17) ఇంకా బయటివారినెలా బలవంతంగా మార్చగలరో కొంచెం ఆలోచించినా బలవంతం మతమార్పిడి అనే పదం నిరర్ధకము, నిరుపయోగమైనదే. ఎంతోమంది భారతీయులు దర్గాలకెళ్ళి ప్రార్ధిస్తారు, క్రైస్తవులను ప్రార్థన చేయమని డబ్బులిస్తారు.

అలాగే క్రైస్తవులు, ముస్లింలు కూడా గుళ్ళు గోపురాలకెళతారు. వాళ్ళు మతం మారారా? వారి మనసు మారిందా?

ఈ మధ్య క్రీస్తు మార్గం – క్రైస్తవ్యం యొక్క విస్తరణను చూసి కన్ను కుట్టుచున్న కొన్ని మతాల తత్వవేత్తలు, మతతత్వ మనువాదులు చాలా అల్లరి చేస్తున్నారు. అనేకులు మాది మతం కాదు ఇదొక జీవన విధానం లేదా ధర్మం అంటున్నపుడు అందులోనుండి బయటకొచ్చిన వారిని మతమార్పిడి చేస్తున్నారంటూ ఎందుకంటున్నారో ఎంత ఆలోచించినా అర్థం కావడంలేదు. ఆనాటి రాతియుగం మానవుడు ఆలోచించి అభ్యుదయం వైపు అడుగులేసాడు గనుకనే రాకెట్ యుగంలో ప్రవేశించాడు. అయినా భారత దేశంలో పుట్టిన ప్రతివాడు మెజారిటీగల ఒకే మతానికి చెందాలి అనేరూలు ఎక్కడుందో చెప్పండి. ఎవ్వడో, ఎప్పుడో అనాగరిక యుగంలో నిర్వచించిన వృత్తులను బట్టి కులం అనే పేరు పెట్టి, కొన్ని కులాల వారినే అంటరానివారు అంటూ ఆ కులం పునాదుల మీద నిర్మింపబడ్డ మతంలో బలవంతంగా భారతీయులు అందరెందుకుండాలి? దళితులందరూ లేక మనువాదం సృష్టించిన శూద్రులందరూ ఒకే మతానికి చెందినవారెట్లా అవుతారో శాస్త్రీయంగా చెప్పగలరా? ఏనాడైనా ఎవరైనా రుజువు చేయగలరా? మాకిష్టంలేని మతంలో మమ్మల్ని బలవంతంగా ఉండమని బలవంతం చేయడానికి ఈ మనువాదులెవరు? అని ఆలోచించండి.

వారిది మతమే కానపుడు, భారతదేశంలో పుట్టిన ప్రతివాడు ఒకే మతానికి చెందాలని రూలు లేనప్పుడు, ప్రతి భారతీయుడు తనకు నచ్చిన మార్గంలో ప్రయాణించే హక్కు రాజ్యాంగం ప్రసాదించినపుడు **“మతమార్పిడి”** అనే పదం, ఆ చట్టం కూడా ఏమాత్రం చెల్లదు. కులం అనేది పుట్టుకతో వస్తుందేమో గాని మతం అనేది జన్మతహ రాదు. ఉపనయనమో, జంధ్యమో వేసుకొంటే బ్రాహ్మణుడు (హిందువు), బాప్తిస్మం తీసుకొంటే క్రైస్తవుడు, సున్నతి చేయించుకొంటే ముస్లిం, ధర్మదీక్ష తీసుకొంటే బౌద్ధుడు, ఇలా తన ఇష్టానుసారమైన మార్గాన్నో మతాన్నో

ఎంచుకొన్నపుడు మాత్రమే అతడు ఆకోవకు చెందుతాడు కాని పుట్టుకతో మనం భారతీయులం మాత్రమే. భారతీయుడైన వాడు ముందుగా హిందువై, ఆ తర్వాత క్రైస్తవుడై ఆ తర్వాత భౌద్ధుడై, అదీ నచ్చక ముస్లింగా మారి అదీ నచ్చక నాస్తిక, హేతువాదియైన నక్సలైట్ గా కూడా మారే అవకాశం ఉంది గదా! ఉదా॥కు పుట్టిన బిడ్డ పెరిగి పెద్దవాడై వాడి మనసు, ఆసక్తికి తగినట్లుగా డాక్టరో, ఇంజనీరో, కార్మికుడో, ఇంకా ఏదో అవుతాడు. అంతేకాని వాడ్ని బలవంతంగా డాక్టర్‌ను చేయలేం, బలవంతంగా ఇంజనీర్‌ను చేయలేం మరేదీ చేయలేం. ఇక్కడ ఏ స్టేజిలో ఎవ్వరిని బలవంతంగా ఆపలేము, ఆవిధంగానే ఏ ఒక్కరి మతాన్ని బలవంతంగా మార్చలేమని మత మూఢత్వంలో కొట్టుమిట్టాడుతూ, ఆ మత్తులో జోగుతున్న మతతత్వ మనువాదులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది. దేవుడే లేడంటున్న నాస్తిక హేతువులదే కులం – ఏమతమో చెప్పి వారు అంతా ఏమతంలోనికి మార్పిడి అయ్యారో, వారి అభిమతాన్ని అనగా వారు మనస్సు మార్చుకోకుండా ఏ చట్టాన్ని తెస్తారో ఒకవేళ ముస్లింలు వారి మతం నుండి హిందూ మతంలోనికి మారినా, విదేశీయులు హిందూ మతంలోకి మారితే వారినే కులంలో కలుపుతారో కూడా ఈ మత ఛాందసవాదులే చెప్పాలి సుమా!

మనుషులందరూ ఒకే రక్తాన్ని పంచుకొని ఒకేరూపంలో ఒకేవిధంగా పుట్టినా, పుట్టుకతోనే అంటరానివాడని, నీచుడు, నికృష్టుడు, చంఢాలుడుగా సమాజం నుండి (ఊరి నుండి) వెలివేయబడిన వాడుగా బ్రతుకుతూ కుళ్ళి కంపుకొట్టే ఈ కులంలో, కులమత తత్వాలను ఆధారం చేసుకొని మనుషుల మధ్య అగాధమును, అసమానతను సృష్టించి అగ్రవర్ణం అనే మత్తులో జోగుతూ ఆధ్మాత్మిక నిరంకుశంతో విర్రవీగుతూ మా మతంలో ఉండి తీరాలని భయపెట్టి, కండబలం, జనబలంతో, మెజారిటీ పేరుతో భౌతికదాడులతో, సజీవ దహనాలతో, మానభంగాలతో బలవంతపెడుతున్న అనేక మత చాంధస వాదులే అసలైన బలవంతపు మతమార్పిడి చేస్తున్నారు. అన్ని రంగాలలో అగ్రకులాలతో పోటీపడుతున్నా ఆధ్యాత్మిక నియంతృత్వంగల

మతంలో ఇంకా అధముడిగా ఎందుకుండాలని ఎదిరిస్తే కుల, మత, సంఘ బహిష్కరణ చేసే సంస్కృతిలో ఎంతకాలం అణిగిమణిగి ఉండాలి. మనిషిని మనిషిగా చూసి దైవాంశ, సంభూతుడిగా మానవత్వంతో సాగుతున్న జనజీవనపు స్రవంతిలోనికి అనగా ఆధ్యాత్మిక ప్రజాస్వామ్యం గల క్రీస్తు మార్గములో వెళ్ళి స్వతంత్రుడిగా, స్వేచ్ఛగా బ్రతకాలనుకొని మనస్సు మార్చుకొన్నవాడు మతం మార్చుకొన్నవాడెలా అవుతాడో ఒకసారి ఆలోచించండి.

## దళిత క్రైస్తవులు - రిజర్వేషన్

నేటి ఆధునిక భారతంలో కుల-మత-వర్ణ-వర్గ వివక్షలో ఇమడలేక లోకాశలన్నిటిలో నుండి విడుదల పొంది సర్వేశ్వరుడైన దేవుని మార్గములో క్రీస్తు బోధల ప్రకారంగా నడుస్తున్న క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని ఇంత అని వర్ణించలేము. శాంతి-సహనంతో సన్మార్గంలో అందరి క్షేమం కోసం ప్రార్థన చేస్తున్న వారి మీద రాజకీయ - ఆర్థిక ఆంక్షలను విధిస్తున్నారు. క్రీస్తు జీవించిన ప్రాంతాలలో కులం లేకున్నా, భారత దేశంలోని కులాలు నరనరాన జీర్ణించుకొన్నాయి గనుక క్రైస్తవులుగా మారినా, ఆర్థిక - సామాజిక సమానత కోసమే రాజ్యాంగపరంగా సంక్రమించిన రిజర్వేషన్‌ను ఉపయోగించుకోకుండా ఈ మతోన్మాద మనువాదులు అడ్డుకొంటున్నారు. కులం మార్చుకొనే వీలు లేని దేశంలో మతం లేదా మనస్సు మార్చుకొని వేరే మార్గంలో ప్రయాణించే హక్కు ఉన్నా దానిని దేవుని పేరుమీదనే కాలరాస్తున్నారు. క్రైస్తవ్యం కులం - మతం గాకపోయినా దానిని బి.సి. కులంగా మార్చి, దళితుల మనస్సు మారితే అదే క్రీస్తు మార్గంలోనికి ప్రయాణిస్తే బి.సి.సి. కోటా వాడుకోవాలనే ఓ ప్రత్యేక (1950 ప్రసిడెన్షియల్ యాక్ట్) చట్టం చేశారు. ఇది కూడా కేంద్ర ప్రభుత్వ విద్యా-ఉద్యోగాలలో అమలులో లేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ విద్యా-ఉద్యోగాలలో మాత్రమే అమలు చేయడం అన్యాయం - అక్రమం కాదా?

అగ్రకులాలు వారు క్రైస్తవులైనా అగ్ర (O.C.) కులంలోనే ఉంటారట. అనగా క్రైస్తవ్యాన్ని ఈ దేశంలో F.C. మరియు వెనుకబడిన కులం బి.సి.సి.గా మార్చారు. బైబిల్‌లో క్రైస్తవ్యం కులం కాదని మరీ ప్రత్యేకంగా మతం ఎంత మాత్రం కాదని గట్టిగా చెప్పినా, ఇది తెలియని మత మూర్ఖులైన కొందరు క్రైస్తవులు క్రైస్తవ్యాన్ని ఓ కులం - మతంగా ఒప్పుకొని (ఆజ్ఞాతిక్రమించి) బి.సి.సి.ని వాడుకొని దేవుని కోపాగ్నికి గురవుతున్నారు. దేశ రాజ్యాంగ చట్టాలిచ్చిన (బైబిల్‌కు ఆమోద యోగ్యమైన) హక్కులను వాడుకోవాలనే దేవుడిచ్చిన స్వాతంత్ర్యాన్ని (అపో.కా. 22:24-29, 1కొరింథీ 11:1) తెలియని అమాయక క్రైస్తవులు దొంగలుగా గుడిలో ఒక పేరు, బడిలో ఒక పేరుతో భయపడుతూ బ్రతుకుతున్నారు. పౌలు గారు క్రైస్తవుడయ్యాక కూడా రోమా దేశ చట్టాన్ని ఉపయోగించుకొన్నట్లు మన దేశ చట్ట ప్రకారంగా యస్.సి. రిజర్వేషన్‌లను ధైర్యంగా వాడుకోవాలి. అందరిలా తలెత్తుకొని తిరగాలి. అవసరమైతే దీనికోసం న్యాయపోరాటం చేయాలి గాని రాజకీయ నాయకులను, ప్రభుత్వాధికారులను ఆశ్రయించకూడదు. ధర్నాలు, నిరాహార దీక్షలు చేయకూడదు ఎందుకంటే అత్యున్నత న్యాయస్థానం మాత్రమే నేడు క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమ దాడులను నివారించగలదు. బి.సి.సి. రిజర్వేషన్ వాడుకొనే ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా పాపం చేసిన వాడై (మత్తయి 12:31-37) నరకానికి పోతాడని బైబిల్‌ను బట్టి చెప్పగలను.

క్రైస్తవ్యం అనేది పుట్టుకతో రాదు గనుక క్రైస్తవులు తమ పిల్లలను బడిలో చేర్చేటప్పుడే మతము (రిలిజియన్) అనేచోట క్రైస్తవ్యం (క్రిష్టియన్) అని వ్రాయకూడదు. ఎందుకనగా బైబిల్ ప్రకారం క్రైస్తవ్యం మతం కాదు. పరలోకానికి ఏకైక మార్గము (యోహాను 14:6). భారత దేశంలో కులాలు ఉన్నాయి గనుక క్రైస్తవులయినాక కూడా ఈ కులగజ్జి ఇంకా కొంతకాలము వారిని వెంటాడుతూనే ఉంటుంది. ఈ ప్రభుత్వాలు ఈ దేశ ప్రజలకు కులాన్ని మార్చుకునే అధికారం ఇచ్చేంత వరకు లేదా కుల వ్యవస్థను నిర్మూలించే వరకు క్రైస్తవులైన దళితులు

పరిపూర్ణులైతే అనగా సిలువ వేయబడిన క్రీస్తు బోధను గ్రహిస్తే క్రైస్తవ్యంలోని ఈ కులం అంతరిస్తుంది. ఒకసారి ఆర్థికంగా, సామాజికంగా ఎదిగితే ఈ రిజర్వేషన్ అనవసరం. రాజ్యాంగ పరమైన హక్కులు వినియోగించుకొనే అధికారం, హక్కు దేవుడు కూడా కల్పించాడు. మన ప్రజాస్వామ్య దేశంలో దళితులు సిక్కులైనా, బౌద్ధులైనా ఉండే హక్కు క్రైస్తవులు కాగానే వారి కులం బి.సి.సి.గా మార్చే అధికారం ఈ ప్రభుత్వాలకు ఎవరిచ్చారు? అని మానవ హక్కుల కోసం ప్రతీ కోర్టుల్లో నిలదీయండి. లేదా కులాన్ని మార్చుకునే హక్కుగాని, చట్టాన్ని గాని తీసుకు రమ్మని న్యాయపోరాటం చేస్తూనే దేవునికి ప్రార్థన చేయండి. తమ కులం తక్కువ ఇతర కులం ఎక్కువ అనే భావంలో నుండి ముందు శూద్రులంతా బయటకు రండి.

ప్రపంచంలోని ప్రతి చోట క్రీ॥శ॥ మొదటి శతాబ్దము నుండే క్రీస్తు మార్గమును గూర్చి చాలా అల్లరి జరుగుతుంది (అపొ.కా. 28:1). ఇది దేవుని మతి నుండి పుట్టి దేవునియొద్దకు మనలను తిరిగి చేర్చే మార్గము గనుక ఏ మనుష్యుడు ఆపినా ఆగదు. ఈ యుగాంతం వరకు నిరాటంకంగా విస్తరించి సర్వభూతలమంతా అయి తీరుతుంది. అప్పుడు ఈ లోకానికి అంతము వస్తుంది. మనిషి మట్టి బుర్రలోంచి పుట్టిన ఏమతమైనా, ఏనాటికైనా తిరిగి మట్టిపాలు కాక తప్పదనే దేవుని వాక్యానికి లోబడియుండాలి (అపొ.కా. 5:33–42) కనుక ప్రియ క్రైస్తవులారా అపవాదికి అవకాశమియ్యక ధైర్యంగా కేవలము సువార్తను (1కొరింథీ 15:1–5) ప్రకటించి మారుమనస్సును మాత్రమే పొందమని కోరండి. క్రైస్తవులు కాగానే పేరు మార్చకండి, కట్టు – బొట్టు లాంటి పై అలంకరణ మార్చుకోమనక, వారివారి మతాలను దేవుళ్ళను, దేవతలను విమర్శింపక క్రీస్తు యేసు దేవుని కుమారుడు మాత్రమేనని, ఆయనను దేవుడు అందరికి ప్రభువుగా నియమించాడని మాత్రమే ప్రకటించండి. మన సోదరులు చేస్తున్న పూజలు, బలులు, అర్చనారాధనలు, ధూప, దీప నైవేద్యాలు అన్నీ పాత నిబంధన బైబిల్‌లోనివేనని, క్రీ॥పూ॥ ఇశ్రాయేలీయులు చేసినవేనని అక్కడ నుండి వలసవచ్చిన ఆర్యులు ప్రవేశపెట్టినవే

గనుక వాటిజోలికి వెళ్ళకుండుట మంచిది. నమ్మి బాప్తిస్మం పొందినవారే రక్షింపబడుతారు, నమ్మని వారి సంగతి దేవుడే చూసుకుంటాడు (మార్కు 16:16, మత్తయి 28:18-20) మీరుమాత్రం ఓవర్ యాక్షన్ చేయక అనగా ఏడ్చి, గోజాడి, ఆశలు చూపి బలవంతం చేయకండి, మాయ చేయకండి, జరుగని స్వస్థతలు జరుగుతాయని ఆశచూపకండి. అపవాదికి చోటియ్యకండి. దేవుని కృపా సమాధానాలు మనందరికి తోడైఉండును గాక. ఆమెన్

పూర్తి వివరాలకై **"క్రైస్తవ్యం కులమా? మతమా?"** అనే పుస్తకం చదవండి మరియు ఎల్లవేళల ఈ క్రింది చిరునామాలను సంప్రదించి ఆత్మీయ పోరాటంలో మాతో కలిసి ఉద్యమించండి. ఆత్మ రక్షణకే వాక్యంలో ఐక్యంకండి.

ఇక మతమార్పిడి అనే సమస్య ఉండదు. సర్వేశ్వరుడు, సర్వశక్తి మంతుడు పైనున్నవాడు, అందరిని కని అనుక్షణం మనకోసం ఎదురుచూస్తున్న దేవుని ప్రేమ, సర్వమానవాళి పాపపరిహారం కోసం తన ప్రాణాన్ని బలిగా ఇచ్చిన క్రీస్తు కృప, మన ఆత్మను ఎల్లప్పుడు పరిశుద్ధపరిచే పరిశుద్ధాత్మ సహవాసము ఎల్లవేళలా మనందరికి తోడై ఉండును గాక...ఆమేన్.

క్రీస్తు రాజ్యంలో మీ సహోదరుడు

డా॥ బి. జాన్

**ADMISSION NOTICE**

# కరస్పాండెన్స్ మరియు కాంటక్ట్ కోర్సు

## (అడ్మిషన్లు సంవత్సరమంతా జరుగును)

**మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము.** (1కొరింథి 1:23).

మానవులందరు సర్వేశ్వరుడైన దేవుని యొద్దకు తిరిగి చేరడానికి ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు చూపిన సర్వోన్నతమైన మార్గముపై నేటి మన అఖండ భారతావని ప్రశ్నలకు - అనుమానాలకు, శాస్త్ర సాంకేతికపరంగా, చరిత్ర - న్యాయ - ఆధ్యాత్మికంగా సకల విధములైన అనుభవ జ్ఞానంతో, ప్రేమ - సాత్వీకంతో సమాధానం చెప్పి అవసరమైనచోట తర్కించి - వాదించి - ఒప్పించి దేశరాజ్యాంగ చట్టాలకనుగుణంగానే ధైర్యముగా మాట్లాడే వారిగా, అనేకుల ఆత్మ రక్షణ కొరకు దేవుడే ఈ జీవుడి ద్వారా వ్రాయించిన జీవగ్రంథమైన బైబిల్‌లో తర్ఫీదునిచ్చి, మనిషిలోని రాక్షసత్వాన్ని రూపుమాపి, తనలోని దైవత్వాన్ని పైకి తీసి దేశంలోని, మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను మాన్పించి ఈ ప్రపంచాన్ని అందులోని ప్రతి మనిషి దేహాన్ని ఒక దేవాలయంగా చేయాలన్నదే మా ఆశ-ఆశయము.

ప్రపంచంలోని ఎన్నో బైబిల్ కళాశాలల్లో బోధించని సృష్టి రహస్యములను, అనేక దేశ చరిత్రలోనూ, రాజ్యాంగ న్యాయ చట్టాలలోను అణువణువునా కనిపించేవి, ఆధునిక శాస్త్రాలను సైతం అధిగమించినవి, మానవ మనుగడకు అత్యవసరమైన వాటిని పరిశోధించి ఉచితముగా బోధించుచున్నాము, ప్రస్తుతము బోధనా భాష తెలుగు.

**మావద్ద కోర్సులు :**

1. **D.B.Th. (Diploma in Bible Theology) - 1stYear**
2. **B.B.Th. (Bachelor of Bible Theology) - 2ndYear**
3. **M.B.Th. (Master of Bible Theology) - 3rd Year**
4. **Ph.D (Degree of Doctroate in Bible Philosophy)**

**కనీస విద్యార్హత :** ఎ) 10వ తరగతి (ఎస్.ఎస్.సి.) పాస్ అయి ఉండాలి

బి) ఇంగ్లీషు, సైన్సు, చరిత్రలపై అవగాహనుండాలి.

2. ప్రతి సోమవారం సాయంత్రం 7:30 నుండి 9 గం॥ల వరకు నెలకు నాలుగు పాఠాలు బోధించబడును. ప్రతి నెల ఆఖరి ఆదివారం గాని సెలవురోజున గాని పరీక్ష నిర్వహించబడును. సర్టిఫికేట్ అవసరం లేనివారు కూడా వచ్చి విని వెళ్ళవచ్చు.
3. ప్రతి ఆదివారం ఉదయం 11:00 నుండి 2:00 వరకు.
4. సిలబస్‌లో ఇచ్చిన బోధనాంశముల క్రమసంఖ్యను అవసరాలన్నిబట్టి లేదా సమయానుకూలతను బట్టి మార్పులు చేసి బోధించబడును. ఏ విషయం ఒక వారం ముందుగా తెలియజేయబడును. బైబిల్‌పై మీకున్న అనుమానాలన్నిటికి పూర్తి వివరణ ఇవ్వబడును.
5. అవసరాన్నిబట్టి వారానికి రెండు క్లాసులు జరిపి ఇంకా ఎక్కువ సంగతులు బోధింపబడును. ప్రతిరోజు క్లాసు తర్వాత ఆ రోజు పాఠ్యభాగంపై సమగ్రమైన పరిశోధన (చర్చ), ప్రశ్నలకు సమాధానములు ఉంటాయి.
6. ప్రతి విద్యార్థి స్వంత నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, బైబిల్ తెచ్చుకొనవలెను. ఆసక్తి కలిగినవారందరు వయోబేధం - స్త్రీ-పురుష బేధం లేకుండా అప్లికేషన్ కొరకు పై ఆఫీస్ అడ్రస్‌కు వ్రాయండి. దరఖాస్తుతోపాటు 4 పాస్‌పోర్టుసైజు ఫోటోలు తప్పక జతచేయండి.
7. పండుగ మరియు సెలవు దినములలో ఆత్మరోగులకు ఉచితవైద్య శిబిరములుగా ప్రత్యేకమైన సెమినార్లు సంవత్సరానికి 6లేక 5 జరుగును.

   సర్టిఫికేట్ కావల్సినవారు తప్పనిసరిగా ఈ సెమినార్లకు హాజరు కావలెను. ప్రతి సం॥ జనవరిలో జరిగే ఎగ్జామ్‌కు హాజరు కావలెను.

– కరస్పాండెంట్

**డా॥ బి. జాన్ గారి గళం నుండి వెలువడిన ఆడియో మరియు వీడియో సి.డి.ల కోసం, కలం నుండి వ్రాయబడిన పుస్తకాల కోసం మరియు ఉచిత కరపత్రాలు, ఉచిత బైబిల్ ట్రైనింగ్ కోసం సంప్రదించవలసిన చిరునామా :**

**Bro. J. RAVI, Admn. Officer - IBT,**
**H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16**
**Cell : 9440792192, 9676744233**

## మతం ముసుగులో ఉన్నవారికి పిలుపు!
## మానవత్వాన్ని మంటగలుపుతున్న వారికి మేలుకొలుపు!!

క్రైస్తవ్యం కులమా? మతమా?
మత స్వాతంత్ర్యం ఉన్న
ప్రజాస్వామ్య దేశంలో
బలవంతపు మతమార్పిడి సాధ్యమా?
బలవంతం చేసేవారి పునాదులు
పెల్లగించే మహోన్నతమైన
దేవుని చిత్తమే.....
మనిషి మతి నుండి పుట్టిన
మతాలన్నిటినీ రూపుమాపాలి.

INSTITUTE OF BIBLE TECHNOLOGY, HYD.
WORD OF GOD
C.G.S.T. HYDERABAD - INDIA.
ESTD : 1992

కులం కుళ్ళు
మతం మత్తు
ధనం ధగా
మనిషి మాయ
దేవుడే దిక్కు

